SRIMATHI C AMMANNA RAJA —అధ్యక్షా, శ్రీ కళా వెంకటరావుగారు మంత్రిపదవి స్వీకరించినప్పటినుండి, Planning మంత్రిగా ఉంటూ ఈ Planning విషయములో చాల శ్రద్ధతీసుకొని ఈ కొద్దికాలములో సమగ్రంగా ఒక పథకము తయారు చేశారు వారు ఈ విషయములో ఎంత శ్రద్ధ తీసుకొంటున్నది నాకు తెలుసు. వారు మినిస్టరు అయినప్పటినుంచిగూడ District officers ను M L As ను మీ ఉద్దేశాలు, సలహాలు ఇవ్వమని ఉత్తరాలు వ్రాసి అప్పుడప్పుడు conferences పెడుతూ చాల కష్టపడి ఈ విధమైనటువంటి ఒక సమగ్రమైన ప్లాను తయారుచేయ గలిగారు నాకు మామూలుగా పొగడే అలవాటులేదు అయినప్పటికిని ఈ సందర్భమున మీరు ఏవిధముగా కృషి చేశారో చెప్పవలసిన అవసరమున్నదని చెప్పుతున్నాను మనము శాసనసభ్యులము కూడ వారు తయారుచేసిన పథకాన్ని సరిగా అర్థముచేసుకొని మిగతా విషయములో కూడ సలహాలు ఇవ్వవలసిన బాధ్యత మన మీద ఉన్నది మొత్తము మన రాష్ట్రానికంతటికి సంబంధించినటువంటి ఒక సమగ్రమైన పథకాన్ని గురించి ఆలోచించేటప్పుడు ఎవరికివారు వారి వారి జిల్లాలను గురించి వారి వారి constituencies ని గురించి, మా శ్రీకాకుళము, మా పాతపట్నము, మా రాయలసీమ అనుకుంటూ ఎవరంతటవారు వారి వారి ప్రాంతాలను గురించే మాట్లాడడం అంత బాధ్యతగా లేదేమో అనుకుంటాను ఈ విషయములో సమగ్రముగా ఆలోచించవలసిన బాధ్యతకూడా మన కు ఉన్నది చాలా మట్టుకు అన్ని విషయాలనుగురించి అన్ని departmenents కూడ చాలా ఆలోచించి ఈ పథకాన్ని తయారుచేశారు అంతకంటె ఎక్కువగా చేయడానికి వీలులేదు డబ్బు ఉంటె ఇంకేమైనా చేయవచ్చు వారి యిబ్బందులు బాధలన్నీ కూడ ఈ సందర్భములో చెప్పారు కనుక ఇంతమట్టుకైనా సాధించగలిగితే చాల ఎక్కువైన విషయమేనని మనము అనుకోవలసియుంటుంది చాలా మట్టుకు అన్ని విషయాలనుగురించి మంత్రిగారు దీంట్లో information బాగానే ఇచ్చినారు కాని రోడ్లు గురించి పెద్ద పెద్ద ప్రాజెక్టులుగురించి irrigation గురించి జిల్లావారిగా వివరాలు ఇవ్వలేదు అయినప్పటికి ఏజిల్లాకు ఎంత అవసరమో అనేది బహుశ ఆలోచించుకొనే వేసిఉంటారని అనుకొంటాను కాని మాకు ఒక idea లేకుండా ఉన్నది ఉదాహరణకు Highways ఇన్ని వందల మైళ్ళని ఉన్నది ఇది ఎక్కడెక్కడ ఎంత తీసుకొంటూ రనేది చెప్పినట్లయితే దేనికి priority ఇచ్చినారని తెలిసి ఉండేది

ప్రస్తుతం నేను మాట్లాడేందుకు వెంటనే chance ఇప్పించినందుకు నేను రెడ్డిగారికి కృతజ్ఞత తెలుపుతున్నాను వారు ఇతరుముందు మాట్లాడుతూ woman welfare officers ఏమి చేస్తున్నారో నాకు తెలియదు అని "They are more deco-

rative than useful" అనేదో అన్నారు వారేమి చేస్తున్నది తెలియదు అన్న వ్యాఖ్య ఆ విధంగా చెప్పడం న్యాయముకాదు వారు decorative గా కన్పడు తున్నారంటే అది వారి జన్మహక్కు అది వారి తప్పుకాదు మీరుకూడ రంగుల రంగుల గుడ్డలు కట్టుకొని చాలా ప్రయత్నాలు చేస్తూ ఉంటారు అయినప్పటికిని మీరా విధంగా కన్పడకపోతే అది మీ దురదృష్టము అనేక సదుపాయాలు మీకు ఉన్నాయి మాకు తక్కువ ఉన్నాయి Decorativeగా కన్పడినందువల్ల అది తప్పు అని అనుకో కూడదు. వారు పనులేవో గుర్తించి వారు duties చేస్తున్నారా లేదా ఉపయోగకరంగా ఉన్నారా లేదా, ఈ office అనేది ఉండాలా లేదా అని ఆలోచించవలసి యుంటుంది. "They are move decorative than useful" అని అనడం చాలా తప్పు అనుకొంటాను. స్త్రీల విషయం వచ్చేటప్పటికి ఒక విధంగా light hearted గా మాట్లాడడ మనేది ప్రతి విషయములోను చూస్తూ ఉంటాను అది సమంజసం కాదు.

Mr SPEAKER —Let not the remark be so sweeping

SRIMATHI C AMMANNA PAJA — అది ఎవరికి అన్వయించితే వాళ్లే తీసుకోమ్మని కోరుతున్నాను Central Social Welfare Board తరఫున state లో ఆ పని జరుగుతున్నది వారు చేసేటటువంటి పనులయొక్క వివరాలు తెలుపునటువంటి ఒక చిన్న pamphlet దొరికింది అదే విధముగా ఈ woman's welfare department తరఫునకూడ ఇక్కడ ఎంతవరకు పనులు జరుగుతున్నాయనేం దుకు ఒక account ఉంటే బాగుంటుందను కొంటాను

The Hon Sri K VENKATA RAO —మనది కూడ ఉన్నది

SRIMATHI C AMMANNA RAJA —ఉన్నది నాకు తెలుసు ఇటు వంటి remarks వస్తాయని కూడ నాకు తెలుసు కనుక మన సభ్యులకు కూడ అటువంటి pamphletఒకటి ఇస్తే బాగుంటుంది వారు కూడ తెలుసు కొంటారు ఈ Women's Welfare Department లో ఏమి జరగడం లేదని general గా ఒక వ్యతిరేక భావమున్నది అది పోవాలి నిజంగా వాళ్ళు పాపము ఎంతో కష్టపడి పనిచేస్తున్నారు రెండు జిల్లాలకొక officer చొప్పున ఉంటూ transport facilities కూడ సరిగ లేకుండా అవస్థపడుతున్నారు వారికి Jeeps ఇస్తున్నారని మీరంటున్నారు వారికి అటు వంటిదేమి లేదు ఎంతో కష్టపడి గ్రామాలలో తిరుగుతూ ఉంటారు వారికేమి పెద్దజీతాలు లేవు చిన్న చిన్న జీతాలు తీసుకొని నిజమైన సేవ చేయాలనే అభిప్రాయముతో బిడ్డలకు, స్త్రీలకు వెనకబడిన అజ్ఞానములో ఉన్నవాళ్ళకు సేవచేయాలనే ఉద్దేశముతో చేస్తున్నారు దీనికొన్ని centres పెట్టుకొంటున్నారు వారికివృత్తులుకల్పిస్తున్నారు Department ఏమి చేస్తున్నది తెలుసుకో దలచినవారు మంత్రిగారిని అడిగిగాని లేక library లో దీన్ని గురించిన loterature ను చదువుకొని గాని తెలిసికొని ఉండవచ్చును అంతే కాకుండా, అది వారికి చాలునని అనుకుంటాను ఈరోజున ముఖ్యంగా స్త్రీలకు, బిడ్డలకు సంబంధించినంతవరకే మాట్లాడవలెనని అనుకున్నాను కొన్ని Certified Schools కూడా పెట్టబోతున్నారు బళ్ళారిలోవున్న తెలుగువారిని అప్రభుత్వమువారు సవతిబిడ్డలుగా treat చేస్తున్నారని తెలిసింది నిజానికి వారుకూడా మన ఆంధ్రులే

గనుక వారిని కాపాడవలసిన బాధ్యత మన మీద వున్నదని అనుకుంటాను ఈ సంవత్సరములో ? ఒక్క విషయము ఆలోచించాలి మన పిల్లలు యితర రాష్ట్రములో వున్నట్లైతే న భావన అక్కడ prominence అనేది వుండనేవుండదు అందుచేత యిప్పుడు మనకు five year plan రాబోతున్నది గనుక యిందులో స్త్రీలకు, వారి బిడ్డలకోసం first priority యివ్వమని అంటున్నారు ఈ priority అనేది తొందరలో చేయాల్సివున్నది ఈ స్థానములో కొంతవరకు యితర ఖర్చులు తగ్గించి, యీ స్త్రీలను, neglect చేస్తున్నారు గనుక వారిని కాపాడటానికి first priority యీ five year plan లో యివ్వమని అంటున్నాను నిజానికి స్త్రీలు నోరులేనివారుగనుకనే వారు neglect చేయబడుతున్నారని అనుకుంటున్నాను స్త్రీలు అంటే చాలా చులకనగా చూడబడుతున్నారని అందరు ఒప్పుకుంటారని నేను అనుకుంటున్నాను వారికి ఎక్కడనూ స్థానములేకుండా వుంటున్నారు ఈ అసెంబ్లీలో నేను ఒక్కదానిని అయినను నాకు గూడా అంత ప్రాధాన్యత యిస్తున్నట్లు కనబడడములేదు అంటే స్త్రీలకందరికి ప్రాధాన్యము యివ్వమనికాదు కాని వారి యొక్క interests కాపాడాలని అంటున్నాను అంటే న్యాయముగా వారికి యివ్వవలసిన ప్రాధాన్యము అనగా వారు కూడ యీ స్థానము వున్నది అని తలంచేమాదిరిగా యివ్వమని కోరుతున్నాను

తరువాత Central Social Welfare Board అని ఒకటి ఏర్పాటుచేశారు దానికి మన State కూడా చాలా సహాయ్యము చేస్తున్నది ఈవిషయము సభ్యులందరు ప్రశ్నల మూలంగా తెలుసుకొనిలిగినారని అనుకుంటున్నాను ఈ బోర్డులో చాలా చక్కనిపని జరుగుచున్నది అందులో వారికి మంచి విజ్ఞానము, స్త్రీలు కొన్ని కొన్ని centres లో పనిచేయుడం, వృత్తులు నేర్చుకోవడం, గలంగుకలిసి మాట్లాడడం చదువుకోవడం, మీటింగులకు వెళ్ళడం, అందులో పాల్గొనడం యీ విధముగా మంచి విజ్ఞానమును నేర్పుతున్నారు దాని మూలాన, వారు జ్ఞానము సంపాదించుకోటానికి మంచి అవకాశాలు ఏర్పడుతున్నవి

తరువాత Vigilance work చేయవలసివున్నదని చెప్పారు అందుకు Vigilance Homes, Rescue Homes యింతవరకూ మన రాష్ట్రములో లేనే లేవు అవి మన రాష్ట్రములో చాలా అవసరమైయున్నవి అవసరములేని పరిస్థితులుంటే నేను చాలా సంతోషించేదానిని కాని ఆ పరిస్థితులు ప్రస్తుతము లేవు పతితులైన స్త్రీల కోసము మనము కొన్ని ఏర్పాట్లు చేయవలసివుంటుంది సంఘములోని కొన్ని కారణాల వల్ల, ఏదోవిధంగా స్త్రీలు అనేకమంది, తప్పులుచేస్తే, వారంతటవారు సొసైటీలోనుంచి బైటకువచ్చి, యిటువంటివి అనేక కారణములచేత సొసైటీనుంచి బహిష్కరింపబడ్డ స్త్రీలకు Reserve Homes వుండాలి ప్రమాదిస్త్రీలు వుంటే, వారికి లక్షణం కావలసిన సహాయము యిచ్చి వారిని rescue చేయాల్సి వున్నది ఇప్పటికాలములో చాలామంది సుఖములేకుండా బాధపడుతున్నారు ఇటువంటివారికి ఆ Welfare Board లో ఏర్పాటుచేసియున్నారు అదేమాదిరి మన రాష్ట్రములోకూడా చాలా అవసరముగా, వెంటనే పెట్టమని అంటున్నాను ఇటువంటిదానిలో పనిచేయుటానికి training అయిన కొంతమంది women వుండాలి అటువంటి Training centre మద్రాసులో School or College of Social Services or Social Welfare అని ఒకశాఖాలు పెట్టబడివున్నది అటువంటిది ఒక Tartas లో వున్నది ఇంకా ఒకటి 'Baroda లో

వున్నదనుకుంటాను ఇంకా ఎక్కడెక్కడ వున్నదో కూడా నాకు బాగా తెలియదు కాబట్టి మన రాష్ట్రములో కూడా ఒక శాఖాశాల తక్షణం స్థాపించుకోవలసియున్నది ప్రస్తుతము అది ఏర్పాటు అయ్యేవరకున్ను, మద్రాసులో వున్నది కాబట్టి ఒక ఆరడజనుమంది స్త్రీలను మద్రాసుకుపంపి training యిప్పించి, మనము యీ Welfare Board Reserve Homes, యివన్నీ స్థాపించుకొనేటప్పటికి, వారికి training యిప్పించుకొని ready గా పెట్టుకోవాల్సిన అవసరమున్నది

ఈమధ్య నేను ఢిల్లీ వెళ్ళి వచ్చాను అక్కడ Balasahayog అని ఒక institution చూచాను అందులో తలిదండ్రులు లేని బిడ్డలుగాని, యింకా వీధులలో దొంగతనాలు చేసే చిన్నచిన్న పిల్లలు, యిటువంటివాళ్ళను సుమారు ఒక నూరు నూట యాభైమంది దాకా పోగుచేసి, ఆ institution లో వాళ్ళకు అన్నిపనులు నేర్పుతున్నారు అది చాలా పెద్దభవనము అందులో Rattan work నేర్పుకునేవాళ్ళు carpentary అని, blacksmith works అని, యిటువంటి different professions కు పనికివచ్చేటట్టుగా నేర్పుతున్నారు ముఖ్యంగా దొంగతనాలుచేసి బజార్లవెంబడి తిరిగేవాళ్ళను చాలా మంచిదైనవిషయము వారు idle గా తిరుగకుండా మంచిదారిలో పెట్టడానికే కృషి జరుగుచున్నది. ఇటువంటి institution ఒకటి చాలా అవసరమని, దాన్ని త్వరలో స్థాపించవలసిందిగా కోరుతున్నాను

తరువాత మద్రాసులో Asok Vihar అనేది ఒక institution వున్నది ఇందులో కూడా చిన్నపిల్లలకు విద్యాబోధన వర్గాలు జరుగుతున్నవి పెద్దవాళ్ళు పనికి వెళ్ళేటప్పుడు యీ పిల్లలను యిక్కడ విడిచిపెట్టి వెళ్తారు వాళ్ళకు ఆటలు పాటలు, చదువులు నేర్పించడకు జరుగుచున్నది ఆ చిన్నబిడ్డలకు బట్టలు విడిపించి స్నానాలు చేయించి, పాలుయిచ్చి చదువులు నేర్పుతున్నారు ఆ విధంగా మనకు ఒక institution వుంటే బాగుంటుంది ఆ తలిదండ్రులకు యిది ఒక Community Centre గా పనిచేస్తూంది. ఇటువంటిదికూడా ఒకటి మనకు యీ రాష్ట్రములో చాలా అవసరము తరువాత Orphanage ఒకటి అవసరము వున్నది తలిదండ్రులు లేనివాళ్ళ నందరిని యిందులో పెంచి ముందుకు తీసుకొనిరావాలి వాళ్ళు పెద్దవాళ్ళు అయి, భావిపౌరులు కాబోతారు ఇందులో destitute children ను కూడా చేర్చుకోవటానికి అవకాశములు వుంటాయి ఇందాక నేను తల్లిదండ్రులు లేని పిల్లలు అంటే శ్రీ వెంకట్రావుగారు, తండ్రులు లేకుండ పిల్లలు ఎట్లా వుంటారండీ అని అన్నారు నేను పిల్లలకు తండ్రులు లేరంటే తండ్రి లేకుండా, ఆర్థికస్తోమతు లేకుండా, నిస్సహాయులుగా వుండే పిల్లలు సంగతి నేను చెబుతున్నాను అటువంటివాళ్ళను కాపాడి మనము పైకి తీసుకునిరావాల్సి వున్నది

తరువాత కొన్ని Work Centres అనేవి పెట్టినట్టైతే వాటిద్వారా మనము కొంత పని చేయగలుగుతాము తరువాత nurses కు quarters లేవని నేను యిదివరకు చెప్పాను హాస్పిటల్సులో చాలా కష్టపడి పనిచేసున్నారు

Mr SPEAKER — ఆ details of the plan అన్నీ తరువాత ఆసంగతి వచ్చినప్పుడు మాట్లాడండి ఇప్పుడు ఏమైనా మాట్లాడదలిస్తే broad principles మీద మాట్లాడండి

[4th August 1955

Srimathi C AMMANNA RAJA – తరువాత handicapped children విషయము కొంత provision చూపించారు దానికి నేను చాలా సంతోషిస్తున్నాను వాళ్ళను train చేయడానికి schools ఎక్కడెక్కడ వుంటాయో అవి అన్నీ ఆలోచించి, అక్కడకు కొంతమందిని పంపి, train చేయించి పెట్టుకోవలసిన అవసరము వున్నది

తరువాత juvenile offenders విషయము వున్నది వీరు మామూలుగా offences commit చేసి యిక్కడ జైళ్ళలోకి వచ్చారు వీరందరిని సరియైనపద్ధతిలో తీసుకొనిరావడములేదు ఏదో rigorous prisoners గా పెట్టి వృత్తులలో పెట్టుతున్నారు అనిధంగా కాకుండా వాళ్ళకు regular గా reformatory గా ముందుకు వచ్చేటట్లు moral instructions యిటువంటివి యిస్తూ వాళ్ళకు మంచి జ్ఞానము వచ్చేటట్లుగా చేయాలి వాళ్ళను మంచి పౌరులుగా తయారయ్యేటట్లు ఒక పథకమును ఏర్పాటుచేయాలి దీనివల్ల వారు reform అయ్యేటట్లు చేయాలిగాని rigorous prisioners కు యిచ్చే వృత్తులు నేర్పిస్తే ప్రయోజనములేదు

ముఖ్యంగా స్త్రీలకు, బిడ్డలకు ప్రభుత్వము ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను

Sri K SUBBA RAO —అధ్యక్షా! సంపూర్ణ స్వాతంత్ర్య సమరాంగణంలో యోధుడుగానున్న శ్రీ కళా వెంకటరావుగారు ఈ ఆంధ్ర దేశానికి ప్రప్రథమంగా సర్వతోముఖాభివృద్ధికి చేసినటువంటి పథకాన్ని నిర్మించ గలిగినందుకు నేను వారిని అభినందిస్తున్నాను వారు సభ్యులకు సమర్పించిన ఈ పత్రాన్ని చదువుతూ, చదువుతూ రాగా ఎంతచక్కగా ఈ ఆంధ్రావని సంతతిని కూడా సర్వాంగ సుందరంగా చేయడానికి ఎన్ని విధాలుగా వారు ప్రయత్నాలు (అధికారులతో సహా) చేసినారో చూస్తే చాలా సంతోషము అవుతున్నది కాని దీనిని తెలుగులో అచ్చొత్తించి సభ్యులకు ఇప్పుడు కాకపోయినా ప్రభుత్వము అంగీకరించిన తరువాత విరివిగా పంచి పెడితే ప్రజలు అత్యుత్సాహంతో ఈ పథకానికి ముందంజవేసి ప్రోత్సాహ్యముచేసి దేశాన్ని అభివృద్ధి చేసుకునే దానికి అవకాశము కలుగుతుందని చెప్పి వారికి తెలియజేస్తున్నాను ముఖ్యముగా ఇది ఆంధ్రావనికి ప్రథమ పథకము ఈ పథకము యొక్క ఉద్దేశ్యము సర్వ జనులకు అసన, వసన, నివాససౌకర్యాలు ఏర్పాటుచేసి ప్రజల్లో నిరక్షరాస్యతను నిరుద్యోగమును నిర్మూలనచేసి, వారిని బుద్ధిమంతులుగా, బలవంతులుగా, భాగ్యవంతులుగా చేయడానికి సమకూర్చే ఇది ప్రథమ ప్రయత్నము ఇందులో మొదటి పంచవర్ష ప్రణాళిక ఆహార కొరతను తీర్చడానికి కొంత ప్రయత్నము చక్కగా జరిగినది ఆంధ్రదేశ అదృష్టమా అని అన్నమో రామచంద్రా అని అడుగవలసిన అవసరము ఇంక లేదు ప్రజలకు కావలసినటువంటి ధాన్యము పండి కావలసినటువంటి వ్యవసాయాభివృద్ధి కావడానికి అవకాశము ఉన్నది దానికి దోహదముచేసి దినదిన ప్రవర్ధమానంచేసి దానిని చక్కగా ఒక్కచో పదింతలు పండేటటువంటి అభివృద్ధికి కావలసిన పథకము ఇందులో కొంత సూచించారు అది చాలా చక్కనిది

రెండవ పథకము పరిశ్రమలను గురించి చెబుతున్నారు ఆంధ్ర దేశానికి పరిశ్రమలు ముఖ్యముగా అవసరము ఈ పరిశ్రమలు ఏవేవి ఎక్కడెక్కడ, ఏ ప్రాంతాల్లో

నిర్మించవలసిన విషయము కూడా ఇంతవరకు చర్చించినారు కాని పరిశ్రమలకు అవసరము అయిన మూలధనము వచ్చే విషయములో మాత్రము దేశములోని ఈ శక్తి సంపన్నులు కుంటుపడినది ఈ మూలధనము సేకరించడానికి తగిన ప్రయత్నాలు చాలా చక్కగా చేయవలసినది అని వారిని ప్రార్థిస్తున్నాను మూలధనము ఉన్నది కాని ప్రభుత్వమువారు ప్రజలలో ఒక ఉత్సాహం కల్పించి మూడు రూపాయిలకు తక్కువ లేకుండా వారికి డిబెంచరు సిస్టములో ల్యాండు మార్టుగేజి బ్యాంకులు వడ్డీకి ఇచ్చేట్లు పెట్టుబడి చేసేవారికి కూడా తగిన వసతి ప్రభుత్వము కల్పిస్తే దానిపైన మొదటి ప్రయత్నములో కొంత కష్టము అయినా, వడ్డీ కొంచము అయినప్పటికి ప్రభుత్వానికి ఇస్తామని దాచిపెట్టిన ధనము బయటకు వచ్చి పరిశ్రమల అభివృద్ధికి ఎంతయినా సహాయము చేసేటటువంటి ప్రయత్నము జరుగుతుంది అందులో ముఖ్యంగా ఈనాడు సమాజ సమానము చేయాలనే సంకల్పం చేసుకొని సాధ్యమైనంతవరకు అన్ని పరిశ్రమలలోను నూటికి 51కి తక్కువ లేకుండా షేర్లు ప్రభుత్వమువారు కొనడానికి సంకల్పించినారు అందులో కూడా ఈ సమాన ప్రతిపత్తికి ఎక్కువగా భాగదారులు కావాలి పరిశ్రమల్లో ఉండే లోటువల్ల ఇంతవరకు ప్రత్యేకంగా కొంతమంది పెద్దలు సూచించిన వాటిలో పనులు బాగా జరుగలేవని ముందుకు వచ్చి డబ్బు వేసే వాళ్లు చాలా భయపడ్డారు వీరందరికి ప్రోత్సాహము కల్పనచేసి ప్రభుత్వమేసాధ్యమైనంతవరకు ఈ పరిశ్రమల పరిపాలనా బాధ్యత వహించి పనిచేస్తామని హామీ ఇచ్చినట్లయితే తప్పకుండా డబ్బు వస్తుందని వారికి తెలియజేస్తున్నాను ఇంతవరకు ఏ ప్రాంతానికి ఏ పరిశ్రమలు చేసినారో ఆ పరిశ్రమల అభివృద్ధికిగాను ఆ పరిశ్రమలను ప్రోత్సహించడానికి తగిన ప్రచారము చేయవలసిందని మరొక సలహా చేస్తున్నాను అంతకంటే ఎక్కువగా ఈ దేశములో 16 వేల గ్రామాలు ఉన్నాయి ఈ 16 వేల గ్రామాలలోను నిజముగా జపాను పద్ధతో, ఇంకే పద్ధతో అంటున్నారు కదా, జపాను రాజ్య పరిపాలన పద్ధతి ప్రకారము 16 వేల గ్రామాలను వెయ్యి భాగాలుగా చేసి ఒక్కొక్క భాగానికి ప్రభుత్వము చేయదలుచుకున్న సర్వతో ముఖాభివృద్ధికి కావలసిన సూచనలు ఆచరణప్రాయకంగా చూపించేటటువంటి అవకాశము కలుగజేయాలి ఈదినముపల్లెపట్టులలో ప్రజలువిద్యలేక నిరక్షరాస్యులుగా ఉండి పోలీలుగా పోకిరీలుగా తిరుగుతుండేవారు, లెక్కలనుపట్టి చూచినట్లయితే, చాలామంది కనిపిస్తారు వారినందరిని అదుపులో పెట్టడానికి ప్రభుత్వము ఇంతవరకు ఏమీ చేయలేదు వారిని మంచి మార్గములో పెట్టడానికి తగిన ప్రయత్నము చేయాలి వారికి ఇంతవరకు వున్న విద్యావిధానములో సరియైన తర్ఫీదుఇచ్చే టటువంటి పాఠశాలలు ఎక్కడాలేవు జపాను పద్ధతి అనుకోండి, లేకపోతే డెన్మార్కు స్కూలు పద్ధతి అనుకోండి ప్రజా సముదాయానికి, పల్లెపట్టుల్లో ప్రతి ఫిర్కాకును కనీసం విద్యాగమనములో ఒక స్కూలు పెట్టి పోకిరీలుగా, పోలీలుగా తిరుగుతూండే పిల్లలనందరిని ఒకచోటచేర్చి వ్యవసాయములోనూ, పరిశ్రమలలోనూ వాళ్ళకు ఉత్సాహము కలుగజేసేటటువంటి మార్గంలో వాళ్ళను తీసుకుపోయే టటువంటి పథకము ఇందులో ఎక్కడాలేదు వాళ్ళనుచూచి వాళ్ళు అనుభవిస్తున్న కష్టాలన్ని కూడా నివారణచేయాలి చాలామంది పల్లెపట్టులలోని ప్రజలు పెద్ద పెద్ద రైతులు పిల్లలను చదువు నిమిత్తమై పట్టణాలకు పంపించెదరు ఆ పిల్లలు తండ్రులు పంపిన డబ్బును సిగరెట్టుకు, సినిమాలకు ఖర్చుపెట్టుకొని పరీక్షలలో ఉత్తీర్ణులుకాకుండా

ఇండకుపోతే, వారిని చూచి తల్లిదండ్రులు కంటతడి పెడుతున్నారు నేను ఒక తాలూకాలో లెక్క పెడితే 500 మంది నాల్గవఫారము, అయిదవ ఫారము ఉత్తీర్ణులు కాకుండా పోలీలుగా, పోకిరీలుగా తిరుగుతూండేవారు ఉన్నారు వారిందరిని ఒక కేంద్రములోకి చేర్చవలసిన శాశ్వత ప్రభుత్వముపై ఎంతైనా ఉన్నది వాళ్ళది తప్పు కాదు వాళ్ళకు నేర్పిన విద్య వారికి సరియైనటువంటి వున్నత మార్గమును చూపించలేదు వాళ్ళవిద్య యావత్తూ ఉద్యోగమునకు గాను ఇంతవరకు ఉన్నది విద్యయే పరమార్థము అని చెప్పేటటువంటి విద్యకు తగిన స్థయిర్యము ఇచ్చి పిల్లలందరిని విద్యావంతులుగా తయారు చేసినట్లయితే మీరు 5 ఏండ్ల పథకమును రెండు సంవత్సరముల కాలములో చేసేవిధముగా 2 వేల మందికి 20 వేలమంది యువకులు మీ యొక్క ప్రచారానికి తగినటువంటి వారుగా తయారయి పూర్తిగా చక్కని పని చెసేటటువంటి ప్రయత్నాలు జరగడానికి అవకాశాలు వుంటుంది కేంద్రములలో విద్యామందిరము, విజ్ఞానమందిరము, ఆరోగ్యమందిరము అనేవి ఏర్పాటు చేయాలి ఆ విధముగా చేసినప్పుడే దేశం బాగుపడడానికి అవకాశము వున్నది ఇంకొ గ్రామ ప్రజలు ఉన్నారు గ్రామ ప్రజలలో ఉత్సాహానికి లోటులేదు ఈ రాజకీయ వ్యవహారాలలో జోక్యము కలుగ జేసుకొని, పైపెచ్చు వ్యవహారము చేస్తున్నటువంటి ప్రజలలో ఈ నిరుత్సాహ శక్తి ఉన్నది కాని, పల్లెలకు పోయి ప్రజలు ఈ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధికి తీసుకొని వచ్చేదానికి ప్రభుత్వము తగిన చర్య తీసుకుంటే, వారికి సహాయము కావాలంటే తప్పకుండా వస్తుందని నా అనుభవమువల్ల చెబుతున్నాను 40 గ్రామాలలో నేను అడిగితే లేదనకుండా డబ్బు ఇచ్చే ప్రజలు ఉన్నారు అంటే శ్రమదానపూర్వకంగా కొందరు ఇవ్వవచ్చును కొందరు ధన దాన పూర్వకంగా ఇవ్వ వచ్చును ఆ ప్రచారానికి తగినటువంటి పనిఇప్పుడు నేషనలు ఎక్స్టెన్షన్ స్కీముద్వారా కమ్యూనిటీ ప్రాజెక్టుద్వారా జరుగుతున్నది కాని ఇందులో అధికారులకంటే అనధికారులకు ప్రాబల్యం తక్కువగా ఉన్నది వారి బరువును అంతా అనధికారులపైన వేసి, వాళ్ళను ఒక్కొక్క ఫిర్కాకు ఈపంచవర్ష ప్రణాళిక అభ్యుదయకమిటీలుగా ఏర్పాటుచేయాలి ఏపక్షమువారు అయినా సరే దేశము వాది అని చెప్పుకునేవారు ఎందరో ప్రయత్నము చేస్తున్నారు ఏ రాజకీయపక్షానికిచెందినా సరే వారందరినీ అక్కడ చేర్చి ఈ అభ్యుదయానికి తగినటువంటి ప్రయత్నము చేసేటటువంటి ఒక స్థావరమైన, శాశ్వతమైనటువంటి సంఘాలను నిర్మాణము చేయాలి ప్రతి ఫిర్కాకు అయినా సరే వాళ్ళు ఈ ప్రచారముచేస్తే ప్రజలనుంచి తప్పకుండా డబ్బు రావడానికి వీలవుతుంది ఇంకా దేశంలో ఖర్చుపెట్టడానికి ఎన్నో కోట్ల రూపాయలు కావలసివున్నది ఢిల్లీ ప్రభుత్వము వారు ఈ పథకాన్ని సంపూర్ణంగా అంగీకరించే ప్రయత్నము యావత్తూ ఈ పథకము వేసినటువంటి మంత్రిగారు చేస్తారని నేను వారిని ప్రార్థిస్తున్నాను కావలసిన డబ్బు తప్పకుండా వస్తుంది కాని డబ్బు ఎక్కడనుంచివస్తుంది అని చెప్పేటటువంటి శాసనసభ్యులు యావన్మంది పన్నులు వేయకూడదు అంటారు పన్నులు వేయకుండా డబ్బు వచ్చేది ఎట్లా? పరోక్షపు పన్నులు వేస్తే వేయండి అంటున్నారు ప్రత్యక్షమో పరోక్షమో మనకు కావలసింది డబ్బు ఏ విధముగా డబ్బు రావడానికి అవకాశము ఉంటుందో చూచి అవిధంగా చేయవలసి యుంటుంది. దేశంలో డబ్బు ఉన్నది

4th August 1955] (Sri L. Subba Rao)

ఉన్నచోట తీసుకోండి వీరివల దగ్గర తీసుకోమని చెప్పడము లేదు భాగ్యవంతుల దగ్గర కూడ తగినటువంటి ప్రయత్నము చేయాలి విద్యావిషయములో తగిన మార్పు చేసి, వినయముతో కూడిన విద్య, వివేకంతో కూడిన విజ్ఞానము దేశంలో ఎంతవరకు కావాలో అంతవరకు ప్రభుత్వమువారు చేస్తే ఇది స్వాతంత్ర్య సమరాంగంలో ఒక భాగమైనటువంటి ఒక సమరము అవుతుంది ఏ దినము అయితే దేశాన్ని దరిద్రాన్నుంచి తప్పించి దుఃఖమును, దాస్యమునుంచి దారిద్ర్యాన్ని నివారముచేసి, దుఃఖమును లేకుండా సుఖసౌభాగ్యాలతో దేశము సరియైన విజ్ఞానములో పెట్టడానికి కాంగ్రెసు ఆ దినము నిర్ణయము చేసుకున్నది దాస్యము విరమించినంత మాత్రాన దారిద్ర్యము పోలేదు ఆ దారిద్ర్యాన్ని నివారణకు చేసినటువంటి పథకము ఇది ఆ పథకము సర్వప్రజల్లో చక్కగా ప్రచారము చేసేందుకు ప్రచార సౌకర్యాలు ఏర్పాటుచేసి సర్వప్రజలకు తగినటువంటి వసతులు కలుగజేసి అందరిని భాగదారులుగా చేసుకోవలసిఉంది శ్రీమతి అమ్మన్నరాజాగారు చెప్పినట్లు ఈ దేశంలో నాటికి 52 మంది అనుభవముగల స్త్రీలు ఉన్నారు మీరు ఎంతోమంది పురుషులు బహుపరాక్రమములు విక్రమార్కులు అని చెప్పినా, మీరు దేశాన్ని ఎంతో ముందుకు తీసుకుపోగలము అని చెప్పినప్పటికిని స్త్రీలు ప్రతి ఇంట, ప్రతి ఊర అడ్డు పడుతూండేవారు వున్నంతవరకుకూడా ఏ పురుషుడైనా కూడా ముందంజవేసి పనిచేయ డానికి వీలుకాదు

ఈ ప్రాంతములో రెండు సోషలు వెల్ ఫేరు సెంటరులు వున్నాయి ఇద్దరు ఆడపిల్లలు చక్కని వయస్సులో వున్నటువంటివారు ఆ ప్రాంతములోకివచ్చి చక్కగా పని చేస్తుంటే వూరిలో అందరి స్త్రీలకు వుత్సాహము కలిగింది కనుక ఈ సోషలు వెల్ ఫేరు సెంటర్లలో కావలసినంతమంది స్త్రీలకు ట్రైనింగు చేయవలసిన అవసరమున్నది దానికి ప్రయత్నముచేస్తే స్త్రీలు ప్రచారముచేయవలసి వస్తుంది మొన్ననే బెంగుళూరులో మైసూరు ప్రభుత్వమువారు ఒక ప్రచారము చేశారు స్త్రీలనుంచి స్మాల్ సేవింగ్సు వసూలు చేయవలసిందని ఆడవారందరిని కలసి ఒక ప్రయత్నముచేస్తే స్త్రీలు ప్రతి ఇంటికిపోయి మూడు దినములలో 5 లక్షల రూపాయిలు వసూలు చేసినారు అల్లాగే ఇక్కడ కూడా ఈ స్మాల్ సేవింగ్సు ఆ సేటటువంటిదానికి తగుమైనటువంటి ప్రయత్నము చేసి ఇంటింట, వూరూర, పల్లెపట్టులలోనే కాకుండా, పెద్దపెద్ద పట్టణములలో స్త్రీల దగ్గర దాచిపెట్టినటువంటి ధనాన్నికూడా దేశంలో ఈ వ్యవహారానికి తీసుకొనివచ్చే దానికి తగినటువంటి ప్రయత్నముచేయాలి ఆ ప్రయత్నము చేసినప్పుడు దేశం సర్వతో ముఖాభివృద్ధిచెంది! సర్వకళలతో, సర్వాంగసుందరంగా శ్రీ వెంకట్రావుగారి కాలము లోనే దేశం వర్ధిల్లుతుందని చెప్పి నేను ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

Sri P SATYANARAYANA —అధ్యక్షా! ఈద్వితీయపంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వసెక్టరు అనుపేరుతో 3500/- కోట్లు అందుకు ప్రత్యేకించి ఇనుము, ఉక్కు మొదలైన heavy industries లో పెట్టుటకు ఉంచామని శ్రీ వెంకట్రావుగారు చెప్పారు ఈ విషయములోనే భారతదేశము మొత్తముమీద ధనికవర్గమువారు తమ చేతులలో ఉన్న దినపత్రికలద్వారా రెండవ పంచవర్షప్రణాళికలోని ఈ భాగమును చాలా ఘాటుగ ఎదుర్కొంటున్నారు కేంద్రప్రభుత్వములోకూడా agentsగా ఉండి ఘటుగా పనిచేసేవాళ్ళు ఉన్నారు మొత్తముగాద దీనిని మనమంతా కలసి ఘాటుగా ఎదుర్కొని ముందుకుపోగలమని నమ్మకముగా అమలుజరుపుతామని అనుకోవడ

మన వల్లకాదు మొత్తము plan లో 7 వేలకోట్ల రూపాయలు మించిన ఈ planలో 3400/- కోట్లకు సంబంధించిన ఈ భాగమునకు మణిపూస అని చెప్పవచ్చు అయితే ఇలాంటి heavy industry లో ఒక పనివానికి పని కల్పించాలంటే 11 వేల రూపాయలవరకు కావాలని నిరూపించారు ఈ పద్ధతిలో చూస్తే ఉద్యోగము లను అభివృద్ధిచేయడానికి ఎంతమాత్రము ఉపయోగపడదు కేవలము జాతీయ ఆర్థిక విధానము ఇతరదేశములమీద ఆధారపడకుండా ఒకరకమైన పూర్ణస్వాతంత్ర్యమును సంపాదించుకొన్నటువంటి ఒక మహదుద్దేశము నెరవేరుతుంది దానికి సందేహము లేదు అయితే ఈ నిరుద్యోగము అనేది చాలా పెద్దసమస్య ఎలాంటిసమస్య అంటే 1939 నుండి 45 వరకు యుద్ధము ఒకసమస్యఅయితే 1950 నుంచి 55 వరకు నిరుద్యోగము అంత పెద్దసమస్య అనే ధోరణిలో కేంద్రమంత్రులుకూడా రేడియో talks దగ్గరనుంచి గట్టిగా చెప్పారని ఒప్పుకుంటున్నారు ఏదైనా ఒక పెద్దసమస్యను మనము పరిష్కరించ డానికి పూనుకొనవలయునంటే ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఇది కూడా ఒక పెద్ద సమస్య దానిని పరిష్కరించడానికి సాధారణముగా రెండుమార్గములున్నవి Factories అభివృద్ధిచేయుట, చేతివృత్తులను అభివృద్ధిచేయుట, factories కు పెట్టుబడి చాలదని నిరుద్యోగసమస్య తీర్చలేమని అందువల్ల చేతిపరిశ్రమలకు రమ్మన్నారు ఇప్పుడు ఉన్నటు వంటి factories విషయములో వాటిని full capacity కి work చేయించే పథకములను తీసుకుండా మనము వేసుకోవలసియున్నది నిన్న మన చేతిలోపెట్టిన ఆ చిన్న కరపత్రంలోమాత్రము ఎంతచదివినా నాకు పూర్తిగా ఆ విషయములో సందేహాలు తీరలేదు ఉదాహరణకు మన ఆంధ్రరాష్ట్రములో 7 spinning మిల్లులలో 25 వేల కదుర్లు లేకపోతే economic unit కాదు అని experts నిర్ణయించారు అరకంగా upgrade చేయడానికి ఏదైనా plan ఇందులో ఏమైన ఉన్నదా అని చూస్తే అటు వంటిది ఏమీ కన్పించలేదు ఒకటి private sector అన్నప్పటికి మన బాధ్యత తీరిపోదు అందుచేత మొత్తముమీద factory system ను విస్తృతము చేసేటటువంటి నూతన ఏమీ ద్వితీయపంచవర్షప్రణాళికలో మన factories full capacity గా work చేసే పథకము లేకుండా ఉండాలని, నిజముగా నిరుద్యోగసమస్యను పరిష్క రించాలంటే ఈ దశలో చేతివృత్తులు తప్ప మరొక శరణ్యములేదు అనేది అందరూ అంగీకరించిన ఆ కాటు చేతివృత్తులవిషయములో చేనేతపరిశ్రమకు ఒక విశిష్టమైనస్థానము ఉన్నది కేవలం వ్యవసాయమువిరువాత అత్యధికముగా ఉపాధికల్పించిన వృత్తి చేనేతతప్ప మరొకటి లేదు ఆంధ్రరాష్ట్రమునకు ఇంకా విశిష్టత ఉన్నది 26 రాష్ట్రముల భారత దేశములో దక్షిణభారతములో ఆంధ్రరాష్ట్రములాంటి కొన్ని రాష్ట్రములలోమాత్రమే కేంద్రీకరింపబడి ఉన్నది మన రాష్ట్రములో మూడులక్షల మగ్గములున్నవి ఎందుచేతనో 5 లక్షలమందే జీవిస్తున్నారు అంటున్నారు కాని 15 లక్షలమంది ఉంటారు మూడులక్షల మగ్గములయినా ఎంతవరకు వాటిని full capacity కి work చేస్తున్నారో తెలియదు అసలుwork చేయుటంలేదని ఈనాడు ఆరోజులనుండి ప్రశ్నలకు సమాధానం చెప్పుమామంత్రి గారే అంగీకరించారు దానికిఉన్నటువంటి capacity కి work చేస్తే రోజుకి 7 గజాల చొప్పున సంవత్సరమునకు 65 రోజులు తీసివేసి 300 రోజులే పనిచేస్తారు అనుకుంటే, 60 కోట్లగజాలబట్ట మన రాష్ట్రములో ఉత్పత్తిచేసే సావకాశము ఉన్నది ఈ 60 కోట్ల

7 గజాలబట్టకు కావలసిన నూలు లెక్కవేసి నట్లయితే, ఒకపౌను నూలుకు 7 గజాల బట్ట దామాషా ప్రకారం కనుక 9 కోట్ల పౌనుల నూలు కావాలి ఇంతవరకు Hand-book of Andhra statistics అనేదానిలో గాని, మంత్రిగారు యిచ్చిన కరపత్రములోగాని ఎంత ఉత్పత్తి ఈ పరిశ్రమలలో జరుగుచున్నది కన్పించలేదు కాని నాకు తెలిసినంతవరకు ఇక్కడ 66 వేల కదుళ్ళుమాత్రమే ఉన్నవి 7 మిల్లులలోను కలిపి చూస్తేనే 66 వేల కదుళ్ళు ఉన్నవి అయితే ఒక్కొక్క కదురు 8 గంటలకు ఒక్కొక్క shift చొప్పున, shift కు 4 కౌన్సు నూలు చొప్పున పనిచేస్తే రోజుకు 12 పౌనుల చొప్పున అవుతుంది 300 రోజులు పనిచేస్తారని అనుకొంటే ఇంకా 3 లక్షల 5 వేల వరకుకూడా మనకు కావాలని ఉంటవి

ఆంధ్ర దేశంలో వున్నటువంటి మగ్గాలకు చాలినంత నూలు, యిక్కడ దూది ఏలాగూ వున్నది కనుక, యిక్కడే తయారు చేయించుకొందామని అనుకుంటే యింకో 8 లక్షల పైన కదుళ్ళు పెట్టేటటువంటి నూలు మిలుల పరిశ్రమ యిక్కడ పెట్టడానికి సావకాశం వున్నది దీనిని గురించి ప్రభుత్వం గట్టిగా ఆలోచించ వలెనని నేను కోరుతున్నాను ఇప్పుడు ఆంధ్ర దేశానికి కావలసినటువంటి నూలుకు ఖాదీ బోర్డుకే అనేక economic units కు 8 మిల్లులకు సరిపడే దూది ఆంధ్ర దేశములో వున్నది, ఇది దక్షిణాదికి, అహమ్మదాబాదుకి, విదేశాలకు పోతుందని గుంటూర్లనుంచి వచ్చినటువంటి రిపోర్టును బట్టి తెలుస్తున్నది అందుచేత full employment అనేటటువంటి ఒక target మనం పెట్టుకున్నట్టయితే కనీసం యీ రంగములో నైనా మనం ప్రత్యేకంగా కృషి చేసినట్టయితే వచ్చినటువంటి యీ పెట్టుబడి ప్రభుత్వం యిస్తుంది, లేక ప్రజలు తెస్తారు, లేక యితర రాష్ట్రాలనుంచి వస్తుంది వివరాలు తరువాత work out చేసుకోవచ్చు మొత్తంమీద అట్లాఅయితే అదనంగా 8 లక్షల కదుళ్ళకు కొత్తగా ఆంధ్ర రాష్ట్రంలో సావకాశం వున్నది అనేటటువంటి విషయం మనం గమనించి ఆ విధంగా పనిచేయవలె రాను రాను agricultural diversification schemes ప్రకారం ఈ దూది ఉత్పత్తి ఇంకా పెరుగుతుంది ఇప్పుడున్నటువంటి దూది 8 వంతులలో ఒక వంతు మాత్రమే ఉపయోగించి మిగతాది పైవాట్లకు పంపిస్తున్నాము ఇంకా ఉత్పత్తి పెరుగుతుంది అందుచేత మనం ప్రత్యేకంగా నూలు మిల్లులను నిర్మించే ధోరణిలో కృషిచేయ వలసినదిగా కోరుతున్నాను ఇంక ఈ రెండో పంచవర్ష ప్రణాళికలో కుటీర పరిశ్రమల విషయంలో పెద్దది చేనేత పరిశ్రమ అనుకుంటున్నాం చేనేతవారికి యిది ఏమి యిస్తున్నది? ఇంకా 5 ఏండ్లుపోయిన తరువాత ఈ ప్రశ్న వేసికొని మొత్తం అంతా తిరగవేసిచూచి నప్పటికీ కూడా basic aid యేమీ యిందులో కనిపించడంలేదు ఇప్పుడు ఒక నెలలో పని వుంటే మరొక నెలలో పని వుండడం లేదు పండగలుంటే కాస్తపని వుంటుంది మందం వస్తే పని వుండదు నూలుధర చూస్తే విపరీతముగా పెరిగి వున్నది పుట్టి (14 మణుగుల పుట్టి) 1954 వ సంవత్సరములో గుంటకల్లులో 500 రూపాయలున్నది ఇవేళ గుంటకల్లులో 200 రూపాయలు దూది రేటుంటే యివ్వేళ కూడా అంతే రేటున్నది ఇంచుమించు 10 pound ల నూలు కట్టకి మహాతగ్గితే 1-0-0, 1 8-0 లోపున తగ్గిందేకాని అంతకన్నా ఎక్కువ తగ్గలేదు

అయినగున కలిసినటువంటి కుటుంబములో పిల్లవాళ్ళు, పెద్దవాళ్ళు ఖచ్చితంగా కష్టపడి రోజుకు 12 గంటలు పనిచేస్తే నెల ఒక్కింటికి 25 రూపాయలు గిడుతుంది అనీ చేనేత పారిశ్రామికుడు 5 సంవత్సరాల ప్రథమ పంచవర్ష ప్రణాళిక వచ్చిన తరువాత యీ ఒడ్డుకు చేరుకున్నారు 10 సంవత్సరములైన తరువాత రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తయిన తరువాత ఏ ఒడ్డుకు చేరుతాడో చూదామంటే ఇంకా, ఆదేమీ కనిపించడంలేదు స్పష్టంగా దీనిగురించి మనం ఆలోచించి నప్పుడు Market సంగతి విచారించకుండా వుండలేము బట్టనర నూలుధర యీ సమస్య విచారించకుండా వుండలేము మంజూర్ ఆనేసమస్య విచారించకుండా వుండలేము సాధారణంగా పెట్టుబడిలేక కృశించి విదేశపోటీకిగురై బాధ పడేటటువంటి చిన్నపరిశ్రమల విషయంలో సోషలిస్టు ప్లానింగు కలిగిఉంటున్నప్పుడు దీనిని ముఖ్యంగా గమనించవలసి యుంటుంది ప్రపంచంలో సోషలిస్టు ప్లానింగుకల దేశాలు చాలా వున్నాయి కదా! ఇప్పుడు ప్రపంచంలో సగం దేశాలలో సోషలిస్టు ప్లానింగు వున్నది ఆ దేశములో వాళ్ళు అనుసరించే మార్గము యేమిటంటే ప్రభుత్వము యిచ్చేటటువంటి కూలిగాని, factory లో యిచ్చేటటువంటి కూలిగాని, ఉద్యోగులకు యిచ్చేటటువంటి జీతముగాని కొంత భాగము వస్తురూపంగా యిస్తుంది. అగి ఒక policy ఆ వస్తు రూపంగా యివ్వడంలో ఆనేక లక్షలకు మనకు కావలసినటువంటి వస్తువులను కొనడానికి ఒక customer గా market లో ప్రవేశిస్తుంది ఒక buyer గా మార్కెట్టులో ప్రవేశిస్తుంది అందుచేత యిలాంటి పరిశ్రమలలో biggest customer ఎవరూ అంటే Government ఇది ధరలలో fluctuations రాకుండా ఎగుడుదిగుడులు రాకుండా కాపాడ్డానికి పనికివస్తుంది తరువాత continuity of work పనివాళ్ళకు యివ్వడానికి పనికివస్తుంది ఈ system ను అర్ధ ప్రపంచం అనుసరిస్తున్నది పైన ఏధరకు పరిశ్రమను కొనాలి అన్నప్పుడు ఏ ధర యిస్తే పనివాళ్ళకు living wage వస్తుందో అంటే వాళ్ళు motor car లలో తిరుగవలెనని కాని లేక ఒక పూట తిని రెండోపూట లేకుండా వుండవలెనని గాని ఈ రెండూ extremes విడిచిపెట్టి, మధ్యమార్గంలో ఒక living wage నిర్ణయించి, ఎవరూ కొనలేనంత ధరకు ప్రభుత్వం కొంటుంది ఒక biggest customer గా market లో ప్రవేశించి కొంటుంది ఆదే అక్కడున్న practice దీని ననుసరించినట్లయితే కనీసం phased programme, stages ప్రకారముయినా అనుసరించేట్లయితే మంచిరోజులు రాబోతున్నాయి అనే ఆశ అయినా కొద్దిగా వుండును. చేనేత పారిశ్రామికులకు అది కూడా యేమీ కన్పించడంలేదు ఇంకొకటి, మీ చేతులలో co operative societies వున్నాయి. అవి యించుమించుగా semi governmental institutions. ఇప్పుడు నేను చెప్పినటువంటి 25 రూపాయల మజూరీ co operative societies నేయిస్తుంటే 10 రూపాయలు గిడుతుంది. సొసయిటీలకు మొత్తం వచ్చిన wage bill ను working looms చేత భాగిస్తే నెల ఒక్కింటికి 10 రూపాయలకంటె ఎక్కువ రాదు Co operative Society ఆసరాన్ని నమ్ముకుని ప్రవేశించిన తరువాత భ్రమలు కోల్పోయి ఎదుటకు పోతున్నారు కాని యిప్పుడు—

The Hon Sri K VENKATA RAO — అక్కడ అన్యాయం తీర్చకుండా పోతున్నారు

Sri P SATYANARAYANA — కరువురోజులలో అప్పు వస్తే ఏమి చేస్తారు? అప్పటినుంచి కరువు అలాగే వుండిపోయింది. Co-operative societies విషయంలో కనీసం మీరు ఒక పని చేయవచ్చు. పొడుగునా 360 రోజులు పని చెప్పగలమని ఖచ్చితంగా ఒక living wage — యింతకు మించి యివ్వలేము, యీ మాత్రం తప్పకుండా యిస్తాం అని — ఒక రకమైన assurance యిచ్చి కనీసం యిప్పుడున్న, చేనేత జనాభాలో 3 వ వంతు మాత్రమే society లలో organize అయివున్నది, వాళ్ళకు మాత్రమే పని చెబితే చాలు. మిగిలిన రెండవ వంతులకు పని చెప్పనక్కరలేదు. వారికైనా ఒక గ్యారంటీ వున్నప్పటికీ కూడా కొంతవరకు మేలే అనిపించుకుంటుంది. కనీసం ఆ కొంత వంతు వారికైనా యీ పంచవర్ష ప్రణాళికలో లాభం కలిగిస్తే ధైర్యంతో కాళ్ళు వుండడానికి వీలవుతుంది. అందుచేత కుటీర పరిశ్రమలని గట్టిగా బల్లగుద్ది చెబుతున్నారు. అసలు వాస్తవంగా జరగవలసినటువంటి రంగములో ఏమీ జరగలేదు. ఎంతమాత్రమూ జరగడంలేదు. చీరలు, ధోవతులు కేటాయించాలనేది ఒక అరణ్యరోదనంగా 30 ఏళ్ళనుంచి జరుగుతూవున్నది. దానికి దిక్కులేదు. నూలు మిల్లులకైనా యివ్వమని 30 ఏళ్ళనుంచి, అరణ్యరోదన జరుగుచున్నది. కాని దానికి కూడా దిక్కులేదు. మేము రోజుకి 15 గంటలు పనిచేస్తాం, 50 రూపాయలైనా ఆదాయం వచ్చేటట్లు చూడండి అంటే దానికి సంబంధించిన assurance లేదు.

సంవత్సరములో మూడు వందలు రోజులు మాకు పని చూపండి. దేశములో అందరికీ కాదు, కనీసము మూడవవంతు మందికో లేక సగముమందికో మీరు పనిచూపండి అంటే ఈవిషయములో ఎక్కడా assurance లేదు. ఇందులో వ్రాసిన విషయాలన్నీ కూడా యీరకముగా వున్నవి. మా ఆశయమని చెప్పడమే కాని దానికి తగినటువంటి బందోబస్తుతో పెట్టుకొన్నటువంటి plan అందులో ముఖ్యముగా కుటీరపరిశ్రమలు చిన్నవారికి సంబంధించి నటువంటి plan కట్టుదిట్టముగా ఏమీలేదని చెప్పి నా అభిప్రాయము.

Sri AYYAPA REDDI — అధ్యక్షా మహాశయా, యీ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను మంత్రిగారు యీ సభకు సమర్పించే ముందే ఆంధ్రదేశములోని వివిధ సంపదలను గురించి ఖనిజ సంపదలను గురించి జంతుజల సంపదలను గురించి జనసంపదను గురించి ఏదైన ఒక నివేదిక సమీక్షచేసి సభ్యులకు అందజేసి వుంటే యీ ప్రణాళికను అర్థము చేసుకొనే దానికి విమర్శ చేసేదానికి అవకాశముండేది. జన సంపద, జల సంపద, వస్తు సంపదను గురించి ఏమాత్రము ఆ Hand Book of Statistics లో లేదు. ఈ ప్రణాళికను రెండు విధాలుగా భావించవచ్చును. ఒకటి వ్యవసాయిక రంగములో రావలసిన అభివృద్ధి. రెండవది పారిశ్రామిక రంగములో రావలసినటువంటి అభివృద్ధి. ఇది ఆంధ్ర రాష్ట్రము యొక్క మొదటి ప్రణాళికగా మంత్రిగారు సెలవిచ్చినట్లు వ్యవసాయిక రంగానికి ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చినారు. వ్యవసాయిక రంగములో దానికి అనుబంధమైనటువంటి పశు సంపద అభివృద్ధికి దానికి అనుగుణ్యమైన పరిశ్రమల అభివృద్ధికి దోహదము, తగినంత ప్రత్యేకత యివ్వలేదని నా అభిప్రాయము. వాస్తవానికి ఆంధ్రదేశములో ముఖ్యంగా యీ Animal Husbandry పశు సంపదను గురించి, పశు సంపదవల్ల ఉత్పత్తి అయ్యే వస్తువులను

(Sri Ayyapa Reddi) [4th August 1956

గురించి, ఎగుమతి దిగుమతుల విషయములో కాని, ఆహార విషయాలలో కాని జరుగవలసిన ఉత్పత్తి చేసినయెడల ఈ దేశానికి, ఈ ఆంధ్రరాష్ట్రానికి ఎంతైనా వీలువుంది Diary Farming, Cattle Farming వీటిపైనే 100 కి 30 వంతులు Denmark, Belgium దేశాలు వారియొక్క ఆర్థికవ్యవస్థ ఆధారపడివున్న విషయాన్ని మనము ఆలోచనచేసి ఆ విధంగా చేసినట్లయితే ఆంధ్రదేశాన్నికూడా అదేవిధంగా పురోభివృద్ధికి తీసుకొనిపోవడాని అవకాశముంటుందని నా అభిప్రాయము ఇప్పుడు సమర్పించిన నివేదికలో Animal Husbandry గురించి, "It is proposed to distribute 2300 breading bulls 6,000 cows 9 000 murray she buffaloes, 1 500 male goats, 9000 female goats, 3600 ramus, 32000 cocks 32 000 hens and two lakhs of eggs" అని వున్నది కాని వాస్తవానికి దానివలన జరుగబోయే ఫలితాలను గురించి మాత్రము అర్థము కాకుండా వుంది మంత్రిగారు యీ ప్రణాళిక పూర్తి అయ్యేలోగానే యీ నాడు ప్రతి ఒక్కరికి పావలాకు కనీసము ఒక శేరు మంచి నెయ్యి, పావలాకు పడి మంచిపాలు, పావలాకు మంచిరకపు బియ్యము ఒకపడి, బొట్టకు ఒక కోడిగ్రుడ్డను తయారుచేసి యివ్వాలను అని ప్రతి వ్యక్తికి సగటున 75 రూపాయలు కనీస ఆదాయము వస్తుందని ప్రణాళికయొక్క స్వరూపాన్ని ఫలితాన్ని చెప్పివుంటే ప్రజలు ఎంతో ఉత్సాహపడేదానికి అవకాశ ముండేది ముఖ్యంగా నేను సూచించిన విధముగా యీ పావలాకు చిక్కనటువంటి పాలు, నెయ్యి బియ్యము కోడిగ్రుడ్లు యీ పద్ధతిలో ఆహార ధాన్యాన్ని ఉత్పత్తి చేయగలిగితే Hospitals కు డాక్టర్లకు అంతగా వ్యయము చేసుకోవలసినటువంటి పరిస్థితి ఏర్పడదు కాని యీ నివేదికలో 70 వ పేజీలో Diary Farm Technicians కు 64 మంది చాలనిమాత్రము వుంది నాయొక్క అభిప్రాయము వాస్తవానికి ఆంధ్రదేశములో ఇప్పుడువున్న పశుసంపదనుగూర్చి 64 ప్రక్కన ఇంకా రెండుసున్నలు పెట్టినా మన కొరత తీరదని నేను అనుకుంటాను 64 ప్రక్కన రెండుసున్నలు పెట్టి నేను చెప్పిన ఫలితాన్నికనుక సాధించినట్లయితే యీపైన 70 వ పేజీలో చెప్పిన Medical and Public Health క్రింద కావలసినటువంటి నంబరును తగ్గించుకునేదానికి చాల అవకాశముంటుంది ఇక పారిశ్రామికరణాన్ని గురించి చెప్పవలసివస్తే ద్వితీయ పంచవర్షప్రణాళిక ముఖ్యంగా పారిశ్రామికముగ దేశాన్ని స్వాతంత్ర్యాన్ని సాధించడానికిమాత్రమే ప్రయత్నము చేస్తుంది Planning Commission కు కూడా పారిశ్రామికరంగానికి అత్యధిక ప్రాధాన్యత యివ్వవలసివున్నదనే దానిని మనము గుర్తించవలసివుంటుంది అదేవిధంగా యీ planningయొక్క ఆశయాన్ని మొదటి పేజీలోనే rapid industrialisation with the particular emphasis on the development of basic industries అనేది ఒక ఆశయముని అందులో వ్రాసియున్నారు వాస్తవానికి ఆంధ్రదేశముయొక్క ప్రణాళిక పారిశ్రామిక అభివృద్ధికి ఎంతమాత్రము దోహదము యివ్వలేదని నేను చెప్పకతప్పదు ఇప్పుడు పారిశ్రామిక అభివృద్ధికి మనము 11 కోట్ల రూపాయలుమాత్రము ఖర్చుపెడుతున్నాము మనము ఖర్చుపెట్టబోయే పూర్తి మొత్తములో ఇది 4 91 శతాంశముక్రింద మాత్రమే వస్తుందని దానిలో నిర్వచించివున్నారు పారిశ్రామికఅభివృద్ధికి ఆంధ్రదేశము అనుకూలముగా లేదని యీ plan తయారుచేసినటువంటివారియొక్క అభిప్రాయమా, లేక పారిశ్రామిక అభివృద్ధికి ఇప్పుడు తగిన వసతిలేదనా లేక ఆర్థికస్తోమతు లేదనియా వారి అభిప్రాయము పారిశ్రామికఅభివృద్ధిలేనిదే ఏదేశమైనాకూడా ఎంత వ్యవసాయదేశము

ఐనప్పటికీకూడా ఇతరదేశాలపైన ఆధారపడవలసివుంటుంది ఇతరరాష్ట్రాలపైన ఆధారపడవలసివుంటుందనే విషయాన్ని మనము గుర్తించవలసి వుంటుంది ఉదాహరణకు 40 కోట్ల రూపాయలు వెచ్చించే Electricity తీసుకొచ్చేదానికి ప్రయత్నము చేస్తున్నారు Electricity కి కావలసినటువంటి చిన్నచిన్న వస్తువులు transformers, wires మున్నగునవి తయారుచేసేదానికి ఏమాత్రము ప్రయత్నము చేసినట్లులేదు ఆ electrical goods అంతాకూడా కేంద్రప్రభుత్వము సప్లయి చేసేదానికి పూనుకుంటుందని ఒక విధంగా సూచించారు కాని ఆంధ్రదేశాన్ని ఆంధ్రదేశములోవున్న resources ను గురించి Dr C మహాదేవన్‌గారు వ్రాస్తూ నెల్లూరు జిల్లాలో వున్నటువంటి వస్తుసామగ్రిని సరిగా పరిశీలిస్తే కావలసినటువంటి electrical goods ను తయారు చేసుకోనేదానికి ఎంతైనా అవకాశముందని వారు చెప్పారు ఇది ఈ ప్రణాళిక తయారుచేసేవారియొక్క గుర్తుకు రాలేదేమో అనుకుంటాను అదేవిధముగా రాయలసీమలోవుండే వెనుకబడినటువంటి ప్రాంతాలలోకూడా కావలసినటువంటి పరిశ్రమలు స్థాపించుకోనేదానికి వీలువుంది రాయలసీమలో ముఖ్యంగా Paints Industry Asbestos Industry తయారు చేసుకోనేదానికి చాల అవకాశాలున్నాయని యింతకు పూర్వము నిపుణులు వారియొక్క reports లో వ్రాసియున్నారు కాని Industry ని start చేసేదానికి ఏమాత్రము ప్రయత్నము యింతవరకూ రాష్ట్రప్రభుత్వము తలపెట్టలేదంటే ఆశ్చర్యకరముగావుంది దానికి తగినటువంటి పెట్టుబడి ఎక్కడనుంచి వస్తుందని మంత్రిగారు సెలవివ్వవచ్చును అసలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికను తయారు చేసుకోనేదానికి ముందు Experts Committee వ్రాసినటువంటి Report లోనే ఈ విధంగా చెప్పారు "In formulating the Second Five Year Plan emphasis must be placed on the extension of public ownership or control over the strategic means of production a greater equality of opportunities and bringing down the gap between the haves and have nots and the protection and enhancement of the well being of the weak"

అని ఈ విధంగా socialistic pattern of society మన ఆశయమని చెప్పితే public ownership కు అవకాశంకూడా ఉంది ఇతరత్రా పెట్టుబడికావాలని మన కోరడం సమంజసంగా ఉండదు అంతేకాకుండా రాయలసీమలోనైతేనేమి, వెనుకబడి ప్రాంతాలలోనైతేనేమి, పెట్టుబడిదార్లు ఎవరూ లేరనేవిషయం అమాత్యులకు తెలియని విషయం కాదు ఈ పెట్టుబడిక్రింద ఆరువేల మూడునూర్లకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఈ ద్వితీయ పంచవర్షప్రణాళికలో వెచ్చించేదానికి పూనుకుని ఉంది 6 వేల 8 నూర్లకోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వము స్వంతంగానూ, రెండువేలకోట్లరూపాయలు ఇతరత్రానూ వినియోగపరుస్తూయున్నారు ఆ ఎనిమిదివేల మూడునూర్లకోట్ల రూపాయలలో మనం వెచ్చించబోయే రెండువేల నాలుగునూర్లకోట్ల రూపాయలు నాలుగింట భాగం మాత్రమే అవుతుంది కాని అంతకుమించి ఏమాత్రమూ కాదు కనుక కేంద్రప్రభుత్వంనుంచి మనం కనీసం ఒక 20, 30 కోట్ల రూపాయలైనా తీసుకు రావలసియుంటుంది దానికి అమాత్యులు ఎంతైనాప్రయత్నం చేయవలసియుంటుంది ఇంతకుముందూ, నిన్నా మొన్నా మాట్లాడిన సభ్యులుకూడా ప్లానింగు మంత్రిగారిని అభినందిస్తూ చెప్పారు నేనుకూడా ఆదేవిధంగా వారిని అభినందిస్తున్నాను ఏమంటే వారు ప్రతిభాధురంధరులు, ఇప్పుడు రాజకీయ వ్యవహారాలలో

(Sri E Ayyapa Reddi) [4th August 1955

యుగంధరులు ఢిల్లీకిపోతే, ఢిల్లీసు గ్యాస్‌ను పట్టుకురాలేకపోయినా అక్కడఉండే ఖుజా వాళ్ళ కొంతభాగమైనా ఆంధ్రదేశానికి పట్టుకురావాలని ఆంధ్రదేశం నిరీక్షిస్తోంది దానికి వారికి తగిన అవకాశం దొరకడంకూడా లభిస్తుందని ఆశిస్తున్నాను

Mr DEPUTY SPEAKER —సభ తిరిగి 2 30 కి సమావేశం అవుతుంది

(After Lunch 2-30 P M)

Mr SPEAKER — There are still many hon Members desiring to take part in the debate To give opportunity to all, I fix the time limit of five minutes for each member

Sri N C SESHADRI — అధ్యక్షా! Planning మంత్రిగారు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక draft ను మనకు అందజేశారు దీనికి ముందేమో 230 కోట్ల రూపాయలు కేటాయించడిందని, ఆ తరువాత 241 కోట్లు అని అన్నారు తరువాత నిన్న రాత్రి special communication ఏదో వచ్చింది అందులో ఈ Plan కు కేటాయించిన డబ్బు తగ్గడానికి అవకాశాలున్నాయని కూడ చెప్పారు మన అవసరాలేమో జాస్తి ఉన్నాయి, కాని, ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు కేటాయించిన డబ్బేమో రోజుకు రోజుకు తగ్గిపోతున్నది ప్రథమ పంచవర్ష ప్రణాళికను ప్రారంభించిన సమయంలో మనం మద్రాసురాష్ట్రంలో ఉండినందున దానివలన మన ఆంధ్రప్రాంతము యొక్క అవసరాలు సరిగా తీర్చసాగలేదని, అందుచేత నిజానికిమాస్తే ఇదే మన ప్రథమ పంచవర్ష ప్రణాళికగా పరిగణించ వలసిందని మంత్రిగారు సెలవిచ్చారు ఈ జాతీయ ప్రణాళికయొక్క ముఖ్యోద్దేశములు పేర్కొంటూ నాలుగు సూత్రాలను మనకు తెలియజేశారు దేశములో జీవన ప్రమాణాన్ని హెచ్చించుట, వృత్తి పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తూ దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేయుట, నిరుద్యోగ సమస్యను నివారించుట, సాంఘిక న్యాయాన్ని చేకూర్చుట, ఈ నాలుగింటికి ప్రాధాన్యత ఇచ్చారు అందులో ముఖ్యంగా భారీ పరిశ్రమలకు, వ్యవసాయానికి ఎక్కువగా డబ్బు కేటాయించారు వ్యవసాయానికి 13 కోట్లు చిల్లర రూపాయలు ఈ అయిదేళ్ళ plan period కు గాను కేటాయించారు ఈ 18 కోట్లు రూపాయలు ప్రజలయొక్క అవసరాలకును, improved methods of agriculture కును, tractors, electric motors మొదలైనవి సప్లయిచేసేందుకును ఇటువంటివాటికి గాను ఖర్చు పెట్టబడుతుందని అందులో వారు సూచించారు ఈసంపర్భంలో ఒకవిషయం ముఖ్యంగా చెప్పవలసియున్నది దీన్ని గురించి చాలామంది శాసనసభ్యులుచెప్పారు నేనుకూడ రెండు మూడుసార్లు, ఈబడ్జెట్టుకు వచ్చిన సమయంలో చెప్పాను తక్కావిఋణములున్నా hire purchasing system ఈ రెండు విధములైన పద్ధతులు ఏమి సరిగా పనిచేయడంలేదు కాబట్టి Agriculture క్రింద ఉన్నటువంటి ఈ రెండిటిని సహకార శాఖకు మార్చినట్లైతే ఏదైన ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుచున్నాను ఈ తక్కావి ఋణములు ఇవ్వడంలో సుమారు 20 percent లంచాలక్రింద ఖర్చు అయిపోతున్నది ఈ hire purchasing system క్రింద మొత్తము అయిదు ఏళ్ళకు లెక్క వేసుకొన్నప్పటికీకూడ ఒక్కొక్క తాలూకాకు 40 motor sets కంటె జాస్తిగారావడానికి వీలుండదు ఇవి కూడాఏదో influence ఉండేటటువంటి పెద్దపెద్ద రైతులకు అందుతూ ఉంటాయి గాని అవసరముండేటటువంటి పేదవాళ్ళకు అందడం

లేద Rural credits అభివృద్ధిచేయడానికని ఇప్పుడు సహకారశాఖకు ఎక్కువ డబ్బు కేటాయించారు కాబట్టి ఈ heading క్రిందనే తక్కువ loans ను hire purchasing system కు ఇచ్చేటటువంటి డబ్బుకూడ ఇచ్చి దీనిద్వారా రైతులకు ఇప్పించి నట్లైతే చాలా ఉపయోగకరంగా ఉంటుందని నేను ఉద్దేశ పడుతున్నాను

తరువాత Public Health శాఖలో 17 urban పంచాయితీలు ఇంకా కొన్ని మునిసిపాలిటీలు select చేశామని చెప్పారు ఈ 17 urban పంచాయితీలు ఏవో తెలియకుండా ఉన్నది కాబట్టి మంత్రిగారు reply ఇచ్చేటప్పుడైనా వీటిని తెలియజేయ వలసిందని కోరుతున్నాను అంతేకాకుండా ఈ పంచాయితీ areas లో గాని urban areas లో గాని rural areas లో గాని వాళ్ళు water schemes పంపించినప్పుడు వాటికి ఆర్థిక స్తోమతి ఉండినట్లైతే వాటికి అప్పురూపంగా ఈ water schemes చేసుకోడానికి డబ్బు ఇచ్చేందుకు ఈ ప్రణాళికలో అవకాశం ఉన్నదా అని సంశయిస్తున్నాను ఇందులో ఎక్కడా కన్పించడంలేదు కాబట్టి దాన్ని వివరించవలెనని కోరుతున్నాను

The Hon. Sri K VENKATA RAO— 1½ కోట్లు రూపాయలు ఇచ్చాముంటే

Sri N C SESHADRI —అంతేకాకుండా ఈ Primary Health Centres విషయంలో సుమారు 25 వేల జనాభాకు ఒక్క hospital చొప్పున అది hospital అనండి లేక dispensary అనండి లేక Primary Health Centre అనండి, ఏదైనా సరే మన ఆంధ్రరాష్ట్రానికి సుమారు వెయ్యి కావలసియుంటుంది అటువంటప్పుడు ఈ hospitals, dispensaries అన్నీ కలిపి 569 మాత్రమే ఉన్నాయి ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో Health Centres 130 ఏర్పాటు చేస్తామని అంటున్నారు అప్పటికి కూడా 699 మాత్రమే అవుతాయి వీటితో మన అవసరాలు తీరడానికి అవకాశ ముండదు కాబట్టి ఈ పద్దుక్రింద ఎక్కువ డబ్బు ఇచ్చేందుకు ప్రభుత్వము ఆలోచించవలెనని కోరుతున్నాను కనీసము ఇంకొక 135 Health Centres అయినా open చేస్తే గ్రామాలలో కనీసవైద్య సౌకర్యాలు చేకూరుతాయని భావిస్తున్నాను

Sri L. LAKSHMANA DAS — అధ్యక్షా, ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను తయారు చేయడంలో గౌరవనీయ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు చాలా పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని చాలావరకు నెరవేర్చారు ఇక దీనిని అమలు పెట్టటం అనేది ప్రజలమీద, ప్రజాప్రతినిధులైన శాసనసభ్యులమీద హెచ్చుగా ఆధారపడిఉంటుందని వారు చెప్పడానితో నేను ఏకీభవిస్తున్నాను అయితే ఈ ప్రణాళికవల్ల ప్రథమంగా ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు, వ్యవసాయికంగా పారిశ్రామికంగా ఎంతవరకు మనము అభివృద్ధిచేసుకోగలము, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఎంతవరకు మనం ముందంజ వేయగలమని చూచినట్లైతే, దీనికి చాలా తక్కువ మొత్తాన్ని కేటాయించారని చెప్పవలసి యుంటుంది ఇప్పుడు వ్యవసాయము క్రింద 22 కోట్లున్ను, irrigation క్రింద కొన్ని కోట్లరూపాయలున్నూ కేటాయించారు కాని వ్యవసాయం ఈనాడు లాభకారి అయిన వ్యవసాయం కాదని చెప్పు

వలసియున్నది ఈనాడు వ్యవసాయం చేస్తున్నారంటే ఇంకొకవృత్తిలేక వ్యవసాయం చేసుకొంటున్నారేగాని వ్యవసాయం చేసుకోవడంవల్ల ఏమాత్రం లాభంలేదు అనేది అందరికి తెలిసిన విషయమే కనుక వ్యవసాయాన్ని అభివృద్ధిచేసుకొంటేగాని, జాతీయ ఆదాయం పెరుగదని స్పష్టంగా తెలుస్తున్నది క్రిందటి పంచవర్ష ప్రణాళిక తయారు చేసినప్పుడు జాతీయ ఆదాయము పెరుగుతుందని మనం భావించాము కాని, ఈనాడు ధరలు పడిపోవడంవల్ల, మన జాతీయ ఆదాయము తగ్గిపోయి, మన economy అంతా upset అయిందనే విషయంలో ఏమాత్రం అభిప్రాయభేదాలు లేవని నేను భావిస్తున్నాను అందుచేతనే irrigation విషయంలో అయిదు ముఖ్యమైన విషయాలు మేము మొదటనుంచీ చెప్పుతూనే వచ్చాము వాటిని ప్రభుత్వం తప్పకుండా ఆమోదిస్తుందని భావిస్తున్నాను ఈ planning పుస్తకంలో చూస్తే, ఇంగులో నాలుగు points ను వారు అంగీకరించినట్లు తెలుస్తుంది Irrigation గురించి, credit గురించి, market గురించి, తరువాత prices యొక్క stability గురించి, ఈ నాలుగువిషయాలుగూడ ఈ పుస్తకంలో వ్రాశారు కాని వీటిని ఎంతవరకు అమలు పరుస్తారని చూచినట్లైతే, irrigation విషయంలో మాత్రము ప్రభుత్వము హెచ్చుగా శ్రద్ధతీసుకొంటున్నట్లున్నది ఈనాడు credit facilities ఏమాత్రంలేవు ఇప్పుడు రైతాంగానికి కావలసిన 93 కోట్ల రూపాయలకు, అందులో 3 percent మాత్రమే co operative societies ద్వారాను, ఇతరత్రా ఇస్తున్నట్లు తెలుస్తున్నది

అందుచేత యీ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి మనము 18 8% మాత్రమే ఉపయోగించగలమని చెబుతున్నారు ఈ credit facilities లేనిదే, దేశము అభివృద్ధి చెందదు, జాతీయాభివృద్ధి కూడా పొందటానికి అవకాశము వుండదు కాబట్టి, దానికి ప్రత్యేక శ్రద్ధవహించాలి ఏదికంటె ముందు మనమువ్యవసాయాభివృద్ధి చేయాలి అనేది మాత్రము ప్రభుత్వానికి గట్టిగావుండాలి

తరువాత ఈ Planning లో ముఖ్యముగా crop insurance విషయము ఎక్కడా కూడా ప్రభుత్వము ఎత్తుకోనే లేదు నిజంగా పంట సక్రమంగా అందటానికి crop insurance compulsory చేస్తే, దేశానికి చాలా ఆదాయం వుంటుంది తరువాత రైతాంగానికి కూడా పంట విషయములో నష్టంరాదు అనే ధైర్యముకూడా వుంటుంది రైతు కూడా తనయొక్క economy కూడా జాగ్రత్త పరచుకోటానికి అవకాశాలు వుంటాయి ఈ అయిదు points న్నూ సక్రమంగా పెట్టుకోలేనప్పుడు మాత్రము అది జరుగదు తరువాత విషయము వున్నది మనది వ్యవసాయక రాష్ట్రం గనుక పశుసంపద వృద్ధి చేసుకోవల్సిన అవసరం ఎంతైనా వున్నది ఈ రోజులలో పశువులను ఏవిధంగా అభివృద్ధి చేస్తున్నాము అనేది నమ్మకము లేకుండా వున్నది రాబోవు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వము 2 300 breeding bulls ఆరువేల ఆవులు, తొమ్మిదివేల గేదులు, 1500 మేకలు యీ మాదిరిగా సప్లై చేస్తామని అంటున్నారు వీటినన్నిటిని ప్రభుత్వము ఎక్కడనుంచి సంపాదించి సప్లై చేస్తుంది ? ప్రైవేటువ్యక్తులనుంచి అయినా కొంటేనే గదా ప్రభుత్వము వీటిని సప్లై చేయగలుగుతుంది ఇవన్నీ కొనటానికి ఎంత ధనము ఖర్చు చేయాలి ? వీటి నన్నిటిని సంపాదించటానికి Cattle Breeding Stations జిల్లాలలో స్థాపిస్తేనేకాని ప్రభుత్వమునకు యిది సాధ్యపడదు

The Hon Sri K VENKATA RAO —Cattle breeding మాత్రమే కాదు Artificial insemination కూడా చేయించి పశుసంపదను వృద్ధిచేస్తున్నారు

Sri L LAKSHMANA DAS — Cattle ను ఎక్కువ చేస్తున్నారని లెక్కలలో చూపించినప్పటికిని పశుసంపద రోజు రోజుకు ఎక్కువగా క్షీణించి పోతున్న సంగతి ప్రభుత్వము గుర్తించాలి అందుకనే జిల్లా కేంద్రాలలో cattle breeding stations ను ఎక్కువగా పెట్టించాలి ఆ స్టేషనులు పెట్టినందువల్ల వ్యవసాయాభివృద్ధి కావడమే కాకుండా ప్రభుత్వమునకు కూడా అది లాభకరమేనని అనుకుంటున్నాను మనకు ప్రక్కరాష్ట్రముగా వున్న మైసూరు రాష్ట్రానికి cattle breeding వల్ల రమారమి ఏటేట రెండుకోట్ల రూపాయలవరకు ఆదాయము వస్తున్నది మన రాష్ట్రంలో కూడా ఒంగోలు మొదలైన ప్రదేశాలలో మంచి రకాలుగల bulls cows, గేదెలు యిటువంటివి చాలా చిక్కగవి వాటిని జిల్లా కేంద్రాలలోకి సేకరించి అంత ఎక్కువ డబ్బు పెట్టి ప్రభుత్వము కొనలేకపోయినప్పటికినీ, కనీసము co operative basis మీదనో, లేక shares మూలంగానో, అంటే ప్రభుత్వము 50 షేర్లు, ప్రజలు 50 షేర్లు యీవిధంగా కొనిపించి ప్రతి జిల్లాలోనూ పశుకేంద్రాలను స్థాపించి, పశుజాతిని ముందుకు తీసుకోవాలని అంటున్నాను ఆవిధంగా చేస్తే, పశు సంపద వృద్ధికావటానికి ఎన్నో అవకాశాలు వుంటాయి

తరువాత విద్యావిషయములో తక్కిన విషయాలలో కూడ, మంత్రిగారు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచటానికి పథకాలు తయారుచేశారు ఆదాయాన్ని ఎక్కువగా వృద్ధిచేసుకోటానికి మన దేశములో అవకాశాలు లేకపోలేదు అమ్మన్నరాజా గారు యీ సమయములో యిక్కడ లేక రాబోయే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిర్వహించటానికి మనకు కావలసిన డబ్బు సేకరించడమనేది నిజంగా ఆడవాళ్ళు పూనుకుంటే డబ్బు సేకరించడములో చిక్కు ఏవిధంగాను కనబడదు ఆడవాళ్ళు పూనుకుంటే, మనకు కావలసిన 2½ కోట్లే కాదు, అయిదువందల కోట్లు అయినా సంపాదించ గలరని నాకు నమ్మకము వున్నది ఈనాడు మన రాష్ట్రములో ఆడవాళ్ళ వద్ద నున్న బంగారపు నగలు అన్నీ విలువకట్టిన ట్లయితే, ఎన్నో కోట్లు ఖరీదు గలదిగా వున్నది ఇప్పుడు బంగారము కు ఖరీదు ఎక్కువగా వున్నది ఈసమయములో ఆ నగలన్నీ కూడా అమ్మి ప్రభుత్వానికి అప్పుగాయిచ్చేపక్షములో మనకు తప్పకుండా యీ డబ్బు సేకరింపు చాలామట్టుకు solve అయిపోతుంది రాబోవురోజులలో మనకు బంగారము ఎంతో మిగిలివుంటుంది చాలా చౌకకూడా అవుతుంది అప్పుడు యింగకు రెండింతలు నగలు సేకరించవచ్చును అటువంటి మంచిరోజులు మనకు వస్తాయి గనుక స్త్రీలు ప్రముఖపాత్ర యీవిషయములో వహించాలని అంటున్నాను స్త్రీలయందు పురుషులు అభిమానము చూపనేము లేదని ఈమధ్యనే మన ఎసెంబ్లీలో అమ్మన్నరాజాగారు అన్నారు అసంబద్ధం అది కాదు వారు ఆవిధంగా తలంచటానికి అవకాశాలు నిజముగా లేవు ఈనాడు మన దేశములో యీ plan వల్ల దేశాన్ని అభివృద్ధిపరచుకుంటే, దేశంలోవున్న ప్రతి మగవాడున్నూ తను సంపాదించుకున్నదంతాకూడా, ఆలని భార్య బిడ్డలతో సుఖసంతోషముగా నివసించటానికేగదా అనేది గుర్తించమని కోరుతున్నాను ప్రభుత్వముకూడా

(Sri L Lakshmana Das) [4th August 1955

యిదేవిషయాన్ని దృష్టిలోపెట్టుకొనే దేశాన్ని అభివృద్ధి చేయచూస్తున్నానని నమ్మాలి సాధారణాభివృద్ధికిగాను ప్రభుత్వము యీ రాబోవు ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలుపరచ నుద్దేశిస్తున్నది ఈ ప్రణాళికను జయప్రదము చేయుటకు దేశములోని పురుషులు, స్త్రీలు అన్నివిధాలా తోడ్పడాలని అంటున్నాను ఆవిధంగా చేస్తే మనము యీ సమయంలో ఎంతో ముందుకు రావచ్చును ఈ ప్రణాళికకు గాను కావలసిన ధనము ప్రజలనుండే ధైర్య సాహసాలతో సేకరించటానికి మనమందరము పూనుకోవాలి ప్రథమ పంచవర్ష ప్రణాళిక సమయములో దానియొక్క ప్రయోజనాలను మనము వినియోగించుకోలేక పోయినాము ఈ ప్రణాళికలో చెప్పబడింది చదువుచున్నాను—

A State which to some extent has missed the fullest opportunity during the First Plan and the resources of which have not been adequately developed till now can under a planed economy justifiably have a programme of development comparatively bigger in scope than what its internal resources alone would warrant' —

అందుచేత, మనకు వున్న అవకాశాల ద్వారా యీ 280 కోట్లే కాకుండా, యింకను వీలుఅయినంత ధనాన్ని సేకరించటానికి, యింకా పెద్ద పెద్ద plans వేయుటానికి అవసరము వచ్చినప్పుడు, ఆంధ్రదేశములోని ప్రతి ఒక శాసన సభ్యుడు కూడా మన దేశానికి యీ ప్రణాళికకు గాను కావలసిన అప్పు యివ్వటానికి ప్రజలలో తగిన వాతావరణము కల్పించవలసిందిగా కోరుతున్నాను ఇంకను మన రాష్ట్రము నూతనముగా ఏర్పడినది అందువల్ల మన రాష్ట్రముకూడా యితర రాష్ట్రాలకన్న వెనుకబడకుండా ముందంజ వేయుటానికి వీలుగా యీ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సంపూర్ణముగా జయప్రదము చేయాలని సభ్యులందరిని కోరుతున్నాను Planning మంత్రిగారు ఎంతో ఉత్సాహముతో చాలా శ్రమపడి దీన్ని తయారుచేశారు కాబట్టి మనమందరము దీన్ని ముందుకు తీసుకొని పోవటానికి తోడ్పడాలి ద్వితీయ పంచవర్ష ప్రణాళికను మంత్రిగారు ఎంతో దృఢనిశ్చయంతో సాధిస్తారని ఆశిస్తూ, భగవంతుడు వారికి మనకు సహాయపడాలని కోరుతూ విరమిస్తున్నాను

Sri M RANGAYYA — Mr Speaker Sir, I rise to congratulate the Hon Minister for Planning and Industries for the broad understanding and outlook he has brought to bear on this question of planning I wish to speak specially on three or four specific and select subjects Andhra is vastly an agricultural country and 79 per cent of the population lives on agriculture Nature has beautifully endowed us with rich resources of water and if we are able to harness our water resources properly and usefully, we can get lakhs of acres under irrigation and we can also generate electric power sufficient to meet our needs and the Hon Minister for Planning has rightly

laid stress upon these two important aspects in the Second Five Year Plan Incidentally with generation of more electric power, industries also can be helped

In the draft plan, tentatively about Rs 240 0 crores have been allotted For agriculture animal husbandry and irrigation which are correlated, about Rs 80 0 crores have been allotted, for electricity, and industries which are correlated, about Rs 50 0 crores have been alloted, and for medicine and public health which are again correlated, about Rs 16 0 crores have been allotted Therefore, Sir when agriculture and land are improved and food production is increased, and new industries are established the per capita income of the State will increase and this paves the way for social justice and for lessening of unemployment and also for the realization of a socialist State In this respect the Hon Minister for Planning has rightly, under several items of expenditure dovetailed one into the other so as to fit into the general picture of a socialistic State In this connection, I have to make special mention about agriculture. Food production has been raised from 44 lakhs of tons to 52 lakhs of tons, under irrigation the present area of 30 lakhs of acres is being raised to 38 lakhs of acres in the next five years In regard to electricity the present per capita consumption is about 10 units and it is sought to be raised to 20 units after five years At the same time industries also are being encouraged In this connection I am doubly gratified to note that the production of handloom cloth is being raised from 204 lakhs of bales to 467 lakhs of bales during these five years and this is a marked improvement Incidentally, textile mills also are being started in the State Here I wish to sound a note of warning We must not over encourage textile industry because it will hit the handloom industry With regard to animal husbandry which is correlated to agriculture, sufficient care is being taken, livestock is sought to be improved, a new veterinary college is being opened at Bapatla and also 16 poultry centres are being opened in Andhra Desa to increase the nutritive value of food we take In regard to medicine and health also, two medical colleges are about to be opened one at Kurnool and the other at Tirupati, one Ophthalmic hospital is being started at Guntur besides a Women and Children

Hospital a laboratory of the type of King Institute Guindy at Madras, is going to be opened in the Andhra State The number of primary health centres is going to be raised from 25 to 130 and the bed strength is also going to be raised from 7200 to 9600 viz, nearly 33 per cent rise in five years

This is all a considerable improvement on the previous state of affairs The Hon Minister for Planning has carefully dovetailed all these items of expenditure so as to bring about a socialistic State My friends on the other side feel that this five year plan is only a vote catching device It is very unfair Anybody can do any good thing If we do any public service it should not be immediately dubbed as a vote catching device Friends on the other side also may start such vote catching devices instead of threatening and bullying the lay public

Sri S BRAHMAYYA — గౌరవనీయులైన అధ్యక్షా ! గౌరవనీయులైన ప్రణాళికామంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రతిపాదించినటువంటి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా పథకాలు శ్రేయోరాజ్యస్థాపనకు నాంది ప్రస్తావనగా వున్నాయని అనుకోవడములో ఏమీ ఆశ్చర్యములేదు నూటికి 70 వంతులు జనాభాలో వుండి ఎక్కువ సదుపాయము లేకుండా వెనుకబడివున్నటువంటి గ్రామాలను దృష్టిలో వుంచుకొని, గ్రామీణ ప్రజలను దృష్టిలో వుంచుకొని ఈ పథకాలు తయారుచేయబడ్డాయి అందుకు కళా వెంకటరావుగారు ప్రశంసాపాత్రులు, అభినందనీయులు

పల్లెపల్లెకు ప్రతి పట్టణములో కూడా ఏదో ఒక విధమైనటువంటి సదుపాయము, సౌకర్యము కలిగించాలనేటటువంటి వుద్దేశ్యముతో ఈ పథకము తయారు చేయబడింది ముఖ్యముగా గ్రామీణ ప్రజలకు రైతులకు వ్యవసాయక అభివృద్ధికి కావలసిన సదుపాయాలు కలిగించడము, అంతేకాకుండా ఈ గ్రామీణ ప్రజలకు నిత్యము అవసరమైనటువంటి విద్య, వైద్యము, ఆహారము, విద్యుచ్ఛక్తిసరఫరా, నీటిసరఫరా మొదలగునీటిసదుపాయాలు ఇంకా కోర్కెలు మున్నగు అన్ని సౌకర్యాలు కూడా కలుగజేయడానికి ఈ పథకము తయారుచేయబడింది ఇది చాలా సంతోషకరమైన విషయము ముఖ్యముగా ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చూపబడినటువంటి తుంగభద్ర ఎగువకాలువ, నందికొండ నిర్మాణాలే కాకుండా ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వంశధార, పులిచింతల, సిద్ధేశ్వరము మొదలగు మేజరు ఇరిగేషను స్కీములు, గోదావరి రిజర్వాయరు, పెన్నాగ డాము మొదలగు వరద నివారణ స్కీములు ఇవన్నీ కూడా రాష్ట్ర అభ్యుదయానికి సర్వతోముఖాభివృద్ధికి కూడా దోహదముగా కన్పిస్తున్నవి ఈ నందికొండ పటము చూచే భాగ్యము నాకు లభించింది ఆ నదీ జలాలు పొంగి పొరలుతూ లక్షలాది ఎకరాలను సస్యశ్యామలము చేస్తుంటే ఎంతో కనులపండుగగా వున్నది ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తిఆయేసరికి ఈ 28 లక్షల 80 వేల ఎకరాలనుంచి 38 లక్షల 40 వేల ఎకరాలవరకూ ఆంధ్రరాష్ట్రములోని భూమి సాగవుతవని చెప్పబడింది ఇది మన అందరికీ కూడా చాలా సంతోషకరమైన విషయము నేను ఈ సందర్భములో 1, 2 విషయాలు మాత్రము సూచించదలచుకొన్నాను (1) విద్యా విధానములో

ప్రధానమైన విషయము నూటికి 100 గురును విద్యావంతులుగా చేయాలనే వుద్దేశ్యము ప్రభుత్వానికి కూడా వున్నది అలాగే ఈ ప్రణాళికా మంత్రిగారికి కూడా ఆ వుద్దేశ్యము వున్నది ఇందులో హరిజనుల సంక్షేమము వెనుకబడినజాతులవారికి కూడా విద్యాసౌకర్యాలు అన్నివిధాలా కల్పించేయడానికి ప్రభుత్వము సంకల్పించివున్నాగాని ఆదేవిధంగా ఆర్థికంగా వెనుకబడివున్నటువంటి జాతులకు విద్యాసౌకర్యములు కలుగ చేయాల్సిన అవసరము వున్నదని నేను మనవిచేస్తున్నాను ఎందుచేతనంటే వెనుకబడిన జాతులవారిలో కొంతమందికి ఆర్థికస్తోమత వుండికూడా వుచిత విద్యా సౌకర్యము, వుచిత భోజన సౌకర్యముకూడా కలుగుతోంది ఉదాహరణకు చెప్పాలంటే చాలా వున్నాయి 50, 60 వేలు రూపాయలు పెట్టుబడిపెట్టి వ్యాపారము చేసుకుంటూ, మేడలు మిద్దెలు కలిగివున్నవారి అబ్బాయిలకు విద్యాసౌకర్యము, భోజన సౌకర్యము కలుగుతున్నవి కాని ఈ వెనుకబడిన జాతులు కాకుండా సవర్ణ కుటుంబాలకు ఆర్థికంగా వెనుకబడి వున్నవారికి ఆకలి మంటలతో వెనుకబడి వున్నవారికి ఈ విద్యా సౌకర్యములు ఏమీ కూడా కలుగచేయుటలేదు ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనైనా అటువంటి సదుపాయము కలుగచేసినట్లయితే దేశానికి ఎంతో శ్రేయస్సుగా వుంటుంది అది యావత్ కళ్యాణానికికూడా ఎంతో శ్రేయస్సుగావుంటుందని మనవి చేస్తున్నాను ఇటువంటి సదుపాయములు తప్పకుండా కలుగచేస్తారని ఆశిస్తున్నాను

కోఆపరేషనుకు ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 12 కోట్ల రూపాయిలు చూపబడ్డాయి ఇందులో ఇంతవరకు రైతులకు భూములమీద తనఖాలు పెట్టితే ఆ తనఖాలమీద కొద్దో, గొప్పో అప్పులు ఇస్తున్నారు ఈ భూములు లేనటువంటి కేవలం ఇళ్ళు కలిగినటువంటి రైతులకుగాని సామాన్య ప్రజకిగాని ఈ బ్యాంకులద్వారా ఏమీ సదుపాయము కలుగచేయడములేదు ల్యాండు మార్టుగేజిబ్యాంకులతోపాటు, హౌసు మార్టుగేజి బ్యాంకులను కూడా స్థాపించాలని మనవి చేస్తున్నాను సామాన్యమానవుడు కొద్దో గొప్పో బ్యాంకులద్వారా అప్పు తెచ్చుకోవాలంటే వారికి తెచ్చుకోడానికి అవకాశం లేకుండా పోతోంది

Mr SPEAKER —టయిము అయింది

Sri S BRAHMAYYA — ఒక్క విషయముకూడా మాట్లాడిందిలేదు అప్పుడే బెల్లుకొట్టేస్తున్నారు మీరు బెల్లుకొడుతుంటే నేను చెబుతాను అని వచ్చింది కూడా మరచిపోతున్నాను ఈ టయిము సరిపోదండి

Mr SPEAKER —ఒక్కనిముషము తీసుకోండి

Sri S BRAHMAYYA — ఒక్కనిముషము చాలదండీ మాకేయమంటే మానేస్తాను

House Mortgage Banks ను కూడా స్థాపించాల్సిన అవసరమువున్నదని మనవిచేస్తున్నాను పట్టణములలో అర్బనుబ్యాంకులు అనేవి వున్నాయి ఈ అర్బను బ్యాంకులు ఈ సెంట్రలుబ్యాంకుల నుంచి ఏ 10 వేల రూపాయలుమాత్రమే సంవత్సరానికి అప్పు ఇస్తున్నవి అక్కడవున్న డైరెక్టర్లు 10, 15 వేలు మాత్రమే డిపాజిటు యిస్తూవుంటారు ఆడబ్బు ఏ మాత్రముకూడా ఆపట్టణములో వున్నటువంటి సామాన్య

ప్రజలకు సరిపోను మనిషిపార్టీలలో డబ్బు చాలా వుంటుంది ప్రావిడెంటుఫండ్ లేక సరియైనవిధమైనటువంటిఫండ్ అనేదే అవన్నీకూడా fixed deposit ల ద్వారా సెంట్రలుబ్యాంకులలోను సెంట్రలుబ్యాంకులలోను వేసుకోవటానికి అవకాశంమాత్రము ప్రభుత్వం వారికి కలగజేసింది ఆ మనిషిపార్టీలు కొన్ని ఈ బ్యాంకులలో కనీసము 10 20 వేల రూపాయలు అయినా సాధారణముగా సంవత్సరానికి fixed deposit వేసివున్నట్లయితే ఈ సెంట్రలుబ్యాంకులు అన్నీకూడా గ్రామ ప్రజానీకానికి అందరికి ఆర్థికసహాయం చేయడానికి అవకాశము వుంటుంది ఈమధ్య సంచారబ్యాంకులు అని పెట్టాలని ఇంప్రెస్ చేస్తున్నారు ఇటువంటి సంచార బ్యాంకులవల్ల రైతులకు వచ్చేయిబ్బంది తగ్గుతుంది హైకోర్టులను, వృద్ధోద్యోగస్తులను పదేపదే అడిగి ఎన్నో పర్యాయాలు తిరిగే కష్టము పోతుంది సంచారబ్యాంకులద్వారా అప్పులు ఇవ్వటంలో వారికి దుర్వినియోగానికి అవకాశాలన్ని ఎక్కువసదుపాయాన్ని కలుగజేసినటువంటివారు అవుతారని కూడా నేను మనవిచేస్తున్నాను

ఆరోగ్యవిషయము ఒకటి వున్నది నేను ఇదివరకుకూడా దీనివిషయము మనవి చేశాను శరీరమాద్యం ఖలుధర్మసాధనం అనేటటువంటి ఆరోగ్యానికిని దృష్టిలోవుంచుకొని ఎక్కువ మందులు మాకులతో నిమిత్తములేకుండా ఆస్పత్రులను స్థాపించడమే కాకుండా ఈ ఆంధ్రదేశంలోవున్నటువంటి వ్యాయామశాలలను పూర్తిగా ప్రోత్సహించే తగినటువంటి ఆర్థిక సహాయముకూడా ప్రభుత్వమువారు కలుగచేయవలసిందిగా మనవిచేస్తున్నాను

Sri P VENKATASWAMI REDDI — అధ్యక్షా! ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను తయారుచేయడములో దేశముయొక్క పునర్నిర్మాణమును అనుసరించి సమగ్రమైన పరిశీలన జరిపి శ్రీ వెంకట్రావుగారు ఎంతో శ్రద్ధతీసుకొని ఈ ముసాయిదాను అందజేసినందుకు మీ ద్వారా కృతజ్ఞత తెలుపుకొనుచున్నాను ఈ మంత్రిగారే వ్యవసాయ మంత్రిగా వున్నప్పుడు జమీందారీ ప్రాంతములు చాలా వెనుకబడి ఉన్నవని అచ్చట ఉన్న ప్రజానీకము అభివృద్ధి లేకుండా బాధపడుచున్నారని చెప్పి వారిని సంస్కరించుటకు జమీందారీలను రద్దుచేసిన మహనీయులు ఈనాడు ప్రణాళికా మంత్రిగా ఉండి అటువంటి వెనుకబడిన ప్రజానీకమును దృష్టిలో పెట్టుకొని జమీందారీ ప్రాంతములలో అణగిపడివున్న ప్రజలకు సరైన ప్రాతినిధ్యము ఇచ్చి అటువంటి చోట్ల అభివృద్ధి కరమైన పనులు కల్పించడములో మీరు శ్రద్ధ వహిస్తారని నేను ఆశిస్తున్నాను ఈ ప్రణాళికయొక్క ప్రధాన సూత్రములలో ముఖ్యముగా ఈ గ్రామ కార్యక్రమము కొనసాగవలెనంటే ప్రజలవద్దనుండి half contribution వస్తేనేతప్ప ఏ కార్యక్రమము కొనసాగించడానికి వీలులేని పరిస్థితులలో ముఖ్యముగా వెనుకబడిన ప్రాంతములలో half contribution అనేది 4 వ వంతు అయినను తగ్గిస్తేనేతప్ప ఏదైనా అభివృద్ధి ఒక ఊరిలోకూడ కొనసాగదు ఈ ప్రణాళిక క్రింద 241కోట్లు ఖర్చుపెట్టడానికి కేంద్రప్రభుత్వము ఎంతవరకు ఆమోదము తెలియజేస్తారో కాని ఏ విధముగానైనను కొంత తగ్గిస్తారని ఆందోళనగా నున్నది అటువంటప్పుడు ఈ ప్రణాళిక పునః పరిశీలన చేయవలసిన సందర్భములలో ఈ వెనుకబడిన ప్రాంతాలకు ఏవిధమైన తగ్గింపులేకుండా వీటిని దృష్టిలోపెట్టుకొని కొనసాగిస్తారని ఆశిస్తున్నాను ఈ గ్రామములయొక్క అభివృద్ధి విషయములో ముఖ్యముగా industries స్థాపన చేయడములో ఈ వెనకబడిన ప్రాంతములలో ముఖ్యముగా జమీందారి ప్రాంత

ములో జగ్గా దార్ ఏర్పడ్డ అయిన ఏరువాక అక్కడవున్న ప్రజానీకము కు ముఖ్యముగా గులాంగాండ్లు ఉన్నటువంటి headquarter పట్టణములలో జీవనభృతిపోయి ఏవిధమైనటువంటి వృత్తులు లేకుండా బాధపడు చున్నారని మంత్రిగారికి అనేకసార్లు వినతి పత్రముల ద్వారా తెలుపుకొని ఉన్నారు ఈ జిల్లాలలో medium size industries ను ప్రభుత్వము స్థాపిస్తారని హామీ యిచ్చిఉన్నారు కనుక అటువంటి వెనుకబడిన ప్రాంతములలో ప్రజలకు పని కల్పించేందుకు ఆ విషయము దృష్టిలో పెట్టుకొని అటువంటి ప్రాంతములలో ఆ కేంద్రములు నెలకొల్పవలసిందని ఆశిస్తున్నాను ముఖ్యముగా ఈ irrigation సంబంధముగా కొన్ని పెద్ద ప్రాజెక్టులు విషయము (గో పశిల) ప్రణాళికలో పొందుపరచినట్లు గోచరించడము లేదు అది దాదాపు 5 లక్షల ఎకరములు సాగులోకి తీసుకురావడానికి అదిగాక ఈ వెనకబడిన ప్రాంతములకు దాని వల్ల చాలా నీటివసతులు కలుగుతాయి కనుక ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో దానికి అవకాశము యిచ్చి దానిని కార్యరూపములో రూపొందిస్తారని ప్రార్థిస్తున్నాను

Sri M RAJESWARA RAO — అధ్యక్షా! గత సమావేశములో గవర్నరుగారి ఉపన్యాసములో త్వరలోనే రాష్ట్ర అభివృద్ధికొరకు రెండవ పంచవర్ష ప్రణాళిక తీసుకువస్తామని చెప్పారు దానికి అనుగుణముగా బహు కొద్దికాలములో సమగ్రమైన ప్రణాళిక ఈనాడు సభ్యులముందర ఉంచినందుకు ప్లానింగు మంత్రిగారిని అభినందించవలసియున్నది అయితే, ఈనాడు పంచవర్ష ప్రణాళికలో ముఖ్యముగా రూపొందించవలసిన ఉద్దేశ్యము ఏమిటో స్పష్టంగా చెప్పారు ముఖ్యముగా దేశ ఉత్పత్తిని అధికము చేయడము, జాతీయ ఆదాయమును అధికముచేయడము, రెండవది నిరుద్యోగ సమస్యను పరిష్కరించడము అని చెప్పారు, అయితే ఈ రెంటిని కార్యరూపములో తీసుకు వచ్చుటకు ఈ పథకములో ప్రభుత్వము రూపొందించిన కార్యక్రమము ఏమిటి అన్నది యీనాడు మనకు జాగ్రత్తగా ఆలోచించవలసినవిషయము ముఖ్యముగా ఈనాడు ఆంధ్రరాష్ట్రము ఎక్కువగా వ్యవసాయముమీద ఆధారపడి ఉన్నది కాబట్టి వ్యవసాయముమీద ఎక్కువ వత్తిడి చేయించినట్లు వారు చెప్పారు దాదాపు 130 కోట్ల రూపాయలలో ఇందులో 24 కోట్లరూపాయలు కేటాయించినట్లు కనబడుతూ ఉన్నది అయితే వ్యవసాయమును అభివృద్ధిచేయడములో ప్రభుత్వము కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసివస్తుందని అనుకుంటున్నాను భూసంస్కరణలు తీసుకురావడమువల్ల కౌలుదారీచట్టము తీసుకురావడమువల్ల రైతులకు ఋణములుయివ్వడమువల్ల వ్యవసాయమును అభివృద్ధిచేయగలమని ఉత్పత్తిని అధికముచేయగలమని వారు చెప్పారు కాని అసలు మన Constitutionలో మార్పు రానంతకాలము తొందరలో ఈ భూసంస్కరణలను తీసుకురాగలము అనేది సందేహముగా నున్నది Constitution లో ప్రతి ఒక్కరు కూడా తమతమ ఆస్తులను సంపాదించుకొనుటకు వారికి అధికారము ఉన్నది ఈనాడు మనము ceiling పెట్టి ఎంతభూమి ఉంచుకోవాలి, ఇంతకంటే మీరు ఉంచుకోకూడదు అని నిర్ణయముచేయడానికి మనకు అధికారమున్నదా ? అధికారము లేనట్లయితే కేంద్రమును అర్థించి త్వరలోనే Constitution Act కు amendment తీసుకు రావడము అవసరమవునా కాదా అనే విషయమును జాగ్రత్తగా ఆలోచించవలెనే భూసంస్కరణలను తీసుకురావడానికి అవకాశము ఉన్నదని భావించను అందుచేత ముఖ్యంగా భూసంస్కరణలను సంవత్సరము లోపల తీసుకువస్తాము అని చెప్పేముందు Constitution గురించి ఆలోచించమని మనవి చేస్తున్నాను తరువాత ఈ వ్యవసాయము అభివృద్ధి

(Sri M Rajeswara Rao) [4th August 1955

కొరకు చాలా irrigation ప్రణాళికలను మేము తీసుకువచ్చాము అని దానికి 65 కోట్ల రూపాయలు కేటాయించాము అని చెప్పారు ఈ irrigation ప్రణాళికకు సంబంధించిన ఒక విషయమును ప్రభుత్వమునకు చెప్పదలచుకున్నాము మొట్టమొదట ఈ స్కీమును 2 భాగములుగా చూపించారు అందులో ఒకటి మనవిచేయవలసియున్నది ముఖ్యముగా ఈనాడు మనము క్రొత్త ప్రాజెక్టులను కట్టడానికి పూనుకొన్నప్పుడు ఆ ప్రాజెక్టుల ద్వారా ఎక్కువభాగమును వ్యవసాయ అభివృద్ధిలోనికి తీసుకురావడానికి అవకాశము ఉన్నదా లేదా అన్న విషయము ప్రభుత్వము గుర్తించాలని మనవి చేస్తున్నాను ఈనాడు నందికొండ ప్రాజెక్టును నిర్మించదలచు కుంటున్నాము నందికొండ ప్రాజెక్టుక్రింద త్రవ్వవలసిన కాలవలను ఎక్కువ పొడిగించినట్లయితే మనము పులిచింతల రామపాదసాగర్ ప్రాజెక్టులవల్ల వచ్చే అభివృద్ధి సాధించగలమో లేదో గుర్తించాలని మనవిచేస్తున్నాను ఈ రాయలసీమలో ఈవేళ సిద్ధేశ్వరము కానీయండి సోమశిల కానీయండి ఇక్కడవున్న K C canal క్రింద తుంగభద్ర ప్రాజెక్టుక్రిందవున్న area ఇంతవరకు సాగులోనికి వచ్చిందా? సాగులోనికి తీసుకురావడానికి అవకాశమున్నదా లేదా? ఇప్పుడు మనము యితర ప్రాజెక్టును తీసుకురావలసిన అవుసరమున్నదా అనే విషయము ప్రభుత్వము ఆలోచించకుండా ఏదో ప్రాజెక్టు కావాలి అనే దృష్టితోటి డబ్బుఖర్చుపెట్టినట్లయితే ఏమౌతుందో మనము ఆలోచించవలసి యున్నది ఏమనగా, తుంగభద్ర ప్రాజెక్టుక్రింద ఎన్నో లక్షల ఎకరములు సాగుఅవుతుందని మనము ఆశించినా 8 వేల ఎకరములకంటె ఎక్కువ సాగుకావడములేదని మంత్రిగారు చెప్పితే చాలా ఆశ్చర్యము వేసినది ఆదేవిధముగా ఈ నందికొండ ప్రాజెక్టుయొక్క ఎత్తును 10 అడుగులు పెంచినట్లయితే దానాపు రామపాదసాగర్ ప్రాజెక్టుకూడా ఇంతలో అవుసరము లేనట్టి స్థితిలో మనము వ్యవసాయము చేసుకోవడానికి అవకాశము ఉన్నదనికూడా రుజువు చేసుకోవలసిన అవుసరము ఉన్నది అందుచేత ప్రభుత్వము క్రొత్త ప్రణాళికలను వేస్తూ వున్న ప్రణాళికల క్రింద మనము ఎక్కువ సాగు చేయడానికి అవకాశము ఉన్నదా లేదా అని ఆలోచించినతరువాత ఒక నిర్ణయమునకు వచ్చినతరువాత క్రొత్త ప్రాజెక్టులను తీసుకోవాలి గాని రాజకీయ కారణములను మనసులో పెట్టుకొని ఇతర ప్రాజెక్టుల విషయములో తొందర పడకూడదని మనవిచేస్తున్నాను వ్యవసాయమునకు సంబంధించిన ఇంకోమాట ఈనాడు అప్పుడే ధాన్యపుబస్తా 16 రూపాయలు ధర వచ్చినదని 10 రూపాయిలకు ధర తగ్గుతుందని చాలా ఆందోళన పడుచున్నారు ఆలాంటి సందర్భములో రేపు నందికొండ ప్రాజెక్టు పూర్తిఅయితే అప్పుడు బస్తా 5, 6 రూపాయలకు వస్తే అప్పుడు వ్యవసాయము చేసుకోవాలనేవారు ఉంటారా అనే అనుమానము నాకు ఉన్నది అందువల్ల భూమి కావాలనేవారు లేనప్పుడు వ్యవసాయము ఎక్కువ చేయాలనేవారు లేనప్పుడునిజముగా దేశములో ఒక ప్రమాదము వస్తుందని ప్రభుత్వము గుర్తించినట్లయితే ఈ ధరలు పడకుండా ఉండటముకోసము ప్రభుత్వము ఏదైనా ఒక పథకమును రూపొందించవలసి వుంటుందని మనవిచేస్తున్నాను ముఖ్యముగా commercial crops ను raise చేయాలి Commercial crops ను raise చేసే పక్షంలో దానికి మార్కెటు ఉన్నదా లేదా మార్కెటు ఉన్నట్లయితే private వ్యక్తులు దానిని అమ్ముకోడానికి అవకాశము ఉన్నదా లేదా అని ఆలోచించవలసిన అవుసరం ప్రభుత్వమునకు ఉన్నది ఈనాడు పొగాకు, మిరపకాయ గురించి రైతులు గత 2 సంవత్సరాలుగా పడిన బాధ

చూస్తే చాలా దారుణముగా ఉన్నది అందుచేత ప్రభుత్వం ఒక Commercial Corporation పెట్టించి దానిని వ్యాపార సంస్థగా ప్రభుత్వము డిపించి, private capital ను కూడా తీసుకొని, ప్రభుత్వ అజమాయిషీ క్రింద యీ Commercial Corporation ను నడిపించినట్లయితే (ware housesను కట్టించి) రైతులు ఇంత బాధ పడనక్కరలేకుండా పోతుంది అప్పుడు వాణిజ్య పంటల వ్యాపారమునకు చాలా దోహదము యిచ్చినవార మౌతామని మనవి చేస్తున్నాను

ఇకపోతే unemployment గురించి ప్రభుత్వము పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యత యిస్తాం అని చెప్పారు ఇందులో చూచి నట్లయితే దాదాపు 11 కోట్ల రూపాయలు కేటాయించినట్లు కనబడుతున్నది ఐతే ఏ రూపంలో యీ పరిశ్రమలను నడిపించాలి అనేది చాలా జాగ్రత్తగా ఆలోచించ వలసిన విషయం ఈ నాడు పరిశ్రమలను private వ్యక్తుల చేతులలో పెట్టినట్లయితే దానిలో shareholdersగా సాగానడానికి చాలమందికి యిష్టంలేదు వారిమీద నమ్మకం లేక ఎన్ని wind up అయిపోతున్నారో, ఎన్ని liquidate అయిపోతున్నారో మనం చూస్తున్నాం అందుచేతనే—

The Hon Sri K VENKATA RAO — అది ఒక ఆంధ్రదేశములోనే మిగిలినచోట్ల బాగానే నడుస్తున్నాయి

Sri M RAJESWARA RAO — అది ఆంధ్రదేశములో వున్నటువంటి సమస్యల ప్రకృతి అలాగుందని అనుకొంటున్నాను అందుచేత నేను suggest చేసేది యేమిటంటే ఆంధ్రదేశంలో మీరు ప్రత్యేకంగా Industrial Corporation ఎందుకు పెట్టుకో కూడదు? ప్రభుత్వం share ధనాన్ని తన అజమాయిషీ క్రింద వుంచుకో వచ్చునని ప్రభుత్వానికి సూచిస్తున్నాను తరువాత నిరుద్యోగ సమస్య తీసుకుందాము ప్రస్తుత విద్యా విధానములో మార్పు రానంతకాలం ఈ నిరుద్యోగ సమస్య తీరదని నేను గట్టిగా మనవి చేస్తున్నాను ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా జీవనోపాధి సంపాదించుకో డానికి దారి వుందని ప్రభుత్వం ఆలోచించినట్టుగా కనపడక పోవడం శోచనీయం అందుచేత ఈ నిరుద్యోగ సమస్య విషయంలో ప్రభుత్వ విద్యా విధానంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి చివరగా చెబుతున్నాను ఈ ప్రణాళిక జయప్రదంగా అమలు జరపాలంటే administrative machinery లో సంస్కరణ తీసుకు రావాలి ఈ administrative machinery ఎలాగున్నదంటే ప్రభుత్వ ఖాదీస్టోర్సులో 3 గజాల ఖాదీగుడ్డ కొనడానికి 2 గంటలు అక్కడ ఆగానంటే ప్రభుత్వం ఏ విధంగా industries నడిపిస్తుంది? ఏ విధంగా వ్యాపారం నడుపుతుందో నాకు చాలా ఆశ్చర్యకరంగా వున్నది కనుక ప్రభుత్వం యీ విషయంలో జాగ్రత్తగా సంస్కరణలు చేయవలసిన అవసరం వుందని మీకందరికీ మనవి చేస్తున్నాను ప్రభుత్వంలో సంస్కరణ తీసుకురావాలి ఉద్యోగస్థులలో మార్పు తీసుకురావాలి అది లేనంతవరకు ఈ ప్రణాళికలు జయప్రదం కావు అప్పుడే Madras Government వారు services ను reorganize చేయడానికి ఒక కమిటీవేశారు నిన్న అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో village officers లో మార్పు తీసుకు వచ్చేందుకు పథకాలు రూపొందించ బడుతున్నవని సమాధానం చెప్పారు Party meeting లలో మేము దెబ్బలాడినా, ఈ అసెంబ్లీలో ఎంతమంది కొట్టుకున్నా

యిదిగో ఒక కమిటీని వేయబోతున్నాం, యిదిగో సలహాలు తీసికోబోతున్నాం అనే ప్రకటనలు రాకపోవడంవల్ల ప్రభుత్వానికి యీ ప్రదేశం వృద్ధా లేదా అని నేను చాల వింత బాధపడుతున్నాను ఈ నాడు administration క్రింద 52 19 per cent ఆదాయమును ఖర్చు పెడుతున్నాము ఇప్పుడు ఉన్న administration ద్వారా బాగుచేయడం అందుకోసం యిదిగో యీ విధంగా కమిటీని వేయబోతున్నాము అని ఒక statement యివ్వాలి అది లేకుంటా మన ప్లానును successful గా జరుపాలని నేను మనవి చేస్తున్నాను

Sri B V SUBBA REDDI — Mr Speaker, Sir, let me join the chorus of several hon Members complimenting and congratulating the Hon Minister for Planning and Industries on the very great achievement he has certainly contributed in getting this draft second five year plan ready within a short time Let me say Sir, that we are exceptionally fortunate in that the Hon Minister has been entrusted with the portfolio of Planning and Industries because all of us know that he is a gentleman who is gifted with a keen and sharp intellect he is known for his scheming and planning not only politically but industrially as well as irrigationally I am sure, Sir that under his leadership and guidance we will be able to successfully implement this plan Certainly if this bold ambitious plan is implemented successfully, it will completely change the face of the Andhra State It is not only a national enterprise It is a mighty task which requires sacrifice as well as great co opera tion not only from the public, but also from the entire army of trained men who will be entrusted with the execution of this plan

Sir, in the preparation of the second five year plan, I am sure, a lot of trouble has been taken But I wish to suggest a few points *It is a well known fact that* the districts of Rayalaseema are backward economically as well as educationally industrially as well as irrigationally It is unfortunate that in the past these districts have been neglected due to the apathy on the part of the composite Madras State It may be due to other causes also But we are hoping that hereafter at least the present Government in office will certainly take special interest for the economic development of the districts of Rayalaseema That Rayalaseema districts are rich in mineral potentialities like Barytes bauxite, etc is well known During the debate several members have expressed the opinion that

greater prominence is sought to be given more to major industries and cottage industries than to irrigation I only hope that the Government will take all possible steps to start major industries like Paint and Cement I understand that the cement industry as well as some other industries are likely to be given to the private sector So far as our experience goes, the Birla Factory at Kurnool has not been working very successfully and it is unfortunate that the private people who have invested money in the shape of shares have been put to considerable loss I only expect the Government to take the initiative in this respect by starting such industries with the Government purchasing 51 per cent of the shares and the public purchasing the balance 49 per cent shares

Sir I have gone through the draft second five-year plan and I do not see anywhere any mention about construction of new railway lines in the Andhra State

The Hon Sri K VENKATA RAO — All India subjects are not mentioned in the draft plan

Sri B V SUBBA REDDI – It is possible that in the first Five Year Plan, the composite Madras State might have thought about this and recommended a few lines It is only a few months back that I had occasion to go through the Press reports wherein I found that that Government recommended three new lines in the Andhra area I wish to mention particularly the line recommended to the Central Government in the districts of Cuddapah and Kurnool The line which is at present sought to be laid goes straight from Nandyal to Cuddapah, i e exactly parallel to the existing road, from Nandyal to Pakala and Mydukur is sought to be made a junction by taking of a branch line to Nellore perhaps with the idea of providing transport facilities to the people of Nellore district to come to the Capital town of Kurnool I think the object in laying the new line is to provide the maximum transport facilities both for passenger traffic as well as for goods to the maximum number of people in the area in which it is sought to be laid It is known that nearly 40 to 50 years back a sum of Rs 30 0 lakhs was collected in these districts as Railway Cess Fund and at that time a line was proposed to be laid from Nandyal to Yerakudipadu connecting important stations like

Koilkuntla, Jammalamadugu, a taluk headquarters with a population of 15 000 and Proddatur which is a municipal town with a population of 40 to 50 000 I would suggest, Sir that if this line is taken just as it has been proposed by the composite Madras Government practically it won t serve the needs of the entire area of Rayachoti taluk which has about 4000 square miles It will only serve a few people along the Nallamalai hills I therefore request the Government to kindly make note of this fact and see that the railway line, instead of running parallel to the existing road on which 16 buses are at present plying, is laid connecting important towns like Koilkuntla Jammalamadugu and Proddatur, the last being made a junction in which case it will practically serve the maximum number of people in this area

I see in the draft plan that under National Extension Schemes a sum of Rs 13 0 crores has been allotted and for Local Development Works a sum of nearly Rs 11 0 crores has been allotted Both these schemes are correlated and practically the work taken under one scheme overlaps the work taken up under the other scheme I would therefore suggest to the Government that both these subjects may be amalgamated and dealt with as one subject It is only just recently that people have taken to realize the importance of the local development works and they are coming in greater numbers and asking for more number of such works to be taken up as speedily as possible. If this is treated as one subject, the villagers will take advantage of that scheme and many amenities could be provided to the rural population Thank yon Sir

Sri K V RAMANAYYA NAIDU —అధ్యక్షా, ఇప్పుడు Planning Commission వారు మన ఆంధ్రరాష్ట్రానికి 244 కోట్లు కేటాయించారు ఈ మొత్తము సుమారు అంచనాగా వేయబడిందే కాని వివరము వారు ఎంత యిస్తారో మనకు తెలియదు. అది వచ్చిన తర్వాత దానిని గురించి ఆలోచించ వలసివుంది ఇప్పుడు ఎక్కువ వేశారు తక్కువ వేశారనే విమర్శను మనము చర్చించ నవసరములేదు ఈ Planning Commission ఇప్పుడు చేసిన దానిలో irrigation ఎక్కువగా చేశారు కాని ఈ నీటి వసతులు ఏర్పాటు చేయడములో సాధారణంగా మురుగు కాల్వలకు కూడా వసతి ఏర్పాటు చేస్తే తప్ప ఎక్కువ కాలువలు వృద్ధిచేసి ఎక్కువ నీరు సప్లై చేసినందువల్ల ఎక్కువ ప్రయోజనము వుండదు ప్రభుత్వము మురుగు కాలువలకు కూడా ఏర్పాటు చేసి మురుగు నంతా సకాలములో పొయ్యేటట్లు చేస్తే తప్ప ఎక్కువ నీరు సప్లై చేసినా ఉపయోగముండదు

మన ఆంధ్రరాష్ట్రములో అందులో ముఖ్యంగా కృష్ణా డిస్ట్రిక్ట్‌లో యీ మురుగు కాలవలను గురించి P W శాఖవారు ఏవిధమైన శ్రద్ధ తీసుకోవడములేదు మురుగు కాలవలన్నికూడా పండ్రుపడ్డవేమువల్ల అవి ఎక్కువ ఉపయోగ పడదములేగు

(At this stage, the Deputy Speaker occupied the Chair)

వాటినిగురించి ఎక్కువశ్రద్ధ తీసుకోవలసి వుంటుంది రెండవది యీ planning విషయములో మంత్రి ప్లానుకు సంబంధించినంతవరకూ ఒకటి రెండు ప్రాజెక్టులు బెజవాడ uplands లో పెట్టారేకాని community projects, N E S Blocks delta area లో ఎక్కడాపెట్టలేదు అందులో ముఖ్యముగా కృష్ణాడెల్టాలో బందరు కైకలూరు నుంచి దివి విలందువరకు సముద్రము పొరలోవున్న ప్రజలందరికికూడా తిండిలేక త్రాగడానికి నీళ్లవసతిలేక కట్టుకోడానికి గుడ్డలులేక పంటలులేక కొలువులులేక వాండ్లు నాలుగు నెలలవరకూ కూడా పురవడి కాయలను అడవిలోనుంచి తెచ్చుకొని ఏడుసార్లు వండి నీరు పారబోసి తర్వాత తినవలెనేకాని లేకపోతే అది విషముక్రింద పరిణమిస్తుంది కొంపట్టి ఆహారస్తరుగా జీవించుచున్నారు ఇప్పుడు village level లో చేయబడు పనులకు 100 కి 50 రూపాయలు చొప్పున వారు ఇవ్వలేమంటున్నారు 50 రూపాయలు కాదుకదా 5 రూపాయలు కూడా యిచ్చే స్థితిలో లేరు శ్రమదాన మంటున్నారు ముందు వాండ్లకు ఆకలితీరడానికి తిండవుంటేకదా శ్రమదానము చేయడానికి వీలుంటుంది అందుచేత కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులు వున్నటువంటి area లు కనిపెట్టి అటువంటిచోట్ల ఇప్పుడు ఏర్పాటు చేయబోయే నీటివసతులకుకాని మంచినీటి వసతులకుగాని లేకపోతే వాండ్ల యిండ్ల వసతికికాని రోడ్లువేయడానికిగాని వాండ్ల దగ్గరనుండి ఏవిధమైన contribution డబ్బు రూపేణా కాని, శ్రమ రూపేణా గాని లేకుండా అంతా గవర్నమెంటు ఖర్చులోనే చేయవలసిన అవసరము వుంటుంది మంత్రిగారిని కోరేదేమిటంటే వారు రగు విచారణచేయించి ఎవరైతే 100-కి 50 రూపాయల చొప్పున యివ్వజాల కుంటారో వాండ్ల దగ్గరనుంచి యీ 50 రూపాయలు లేకుండా అంతా గవర్నమెంటు ఖర్చు క్రిందే చేయవలసి వుంటుంది ఆవిధంగా విచారణ చేయవలసి వుంటుందని కోరుతున్నాను రెండవది యీ planning లో మామూలుగా డిస్ట్రిక్టు బోర్డువారు వేసే రోడ్లు, కట్టే వంతెనలు కూడా యీపంచవర్ష ప్రణాళిలో పెట్టారు ఈ five Year Plan లో పెట్టడమువల్ల వచ్చే ప్రమాద మేమిటంటే దీనికి కూడా 100 కి 50 రూపాయలు చొప్పున కావాలంటున్నారు ఈ five Year Plan లేకపోయినప్పటికి కూడా District Board వారు ప్రారంభించిన రోడ్లు, యీ వంతెనలు కూడా ఇదివరకు District Board Fund లో నుంచే యిచ్చేవారు ఈ five Year Plan వచ్చినతరువాత డిస్ట్రిక్టుబోర్డువారికి ఏమిలేకుండా చేసి Five Year Plan లో పెట్టడములోచే ప్రజలు భరించలేనపుడు వాండ్లను 100 కి 50 రూపాయలు ఇవ్వవలసిందంటే ఎప్పుడూ అనుకోనటువంటి పరిస్థితులు కల్పించారు అటువంటివి దీనిలోనుంచి తీసివేసి District Board Fund నుంచి ఇవన్ని పూర్తిచేయడానికి ఏర్పాటు చేయాలి ఇదిన్నికాక ఇంకొక ముఖ్యమైనవిషయము ఎక్కువ పంట పండించడానికి ఇప్పుడు కృష్ణా barrage కట్టుతున్నారు నందికొండ ప్రాజెక్టు వస్తే ఇంకా ఎక్కువపంట వృద్ధిలోనికి వస్తుంది ఇది అంతా వచ్చిన తర్వాత ఎగుమతి చేయడానికి సరియైన సౌకర్యాలు కనుక లేకపోయినట్లైతే యీ ఎక్కువ పండించినపంట విలువ అంతగా ఎక్కువ రైతులకు లాభించదు దానికిగాను మా కృష్ణా

District లో బందరునుంచి బెజవాడవరకూ మీటర్ గేజ్ రైలుబండి వున్నది అది చిన్నబండి అక్కడనుంచి సరకును మద్రాసుకుకాని మలబారుకు కాని హైదరాబాద్‌కు గాని యితరచోట్లకు కాని తీసుకువెళ్ళాలంటే బెజవాడలో transhipment చేయవలసి వస్తుంది Transhipment చేసేటప్పుడు ఎక్కువ ఖర్చు కావడమో లేకుంటే వర్షాలు వచ్చినప్పుడు తడిసిపోయి నష్టపడి పోవడమో లేకుంటే సరకులు యీ బండిలో నుంచి ఆ బండిలోకి వేసేలోగా అరువలగాని లేకపోతే యితరత్రా కాని చాల సరకు నష్టపడిపోతుంది అందుచేత బందరునుండి బెజవాడ వరకూ వున్నటువంటి రైలును mixed gauge గా చేసినట్లైతే అక్కడపండే పంట ధాన్యాన్ని అంతేకాదు ముఖ్యంగా కృష్ణా జిల్లాలోని సంతను అనేక లక్షల ధాన్యపు బస్తాలను సరాసరి ఎగుమతి చేయడానికి మద్రాసుకు కాని మలబార్‌కు కాని ఇటు రాయలసీమకు కాని హైదరాబాదుకు కాని లేకపోతే ఇటు విశాఖ పట్టణమునకు కాని పంపడానికి వీలుగా వుంటుంది కాబట్టి ఆ రైలువేయడమనేది మన స్టేటుకు సంబంధించిన విషయము కాకపోయి నప్పటికీ ఇప్పుడు మన Planning లో చేర్చకపోయినప్పటికీ, మన Planning Minister గారు ఈ నెల ఆఖరుకు ఢిల్లీవెళ్ళబోతున్నారు కాబట్టి వారూ Chief Minister గారు కూడా అక్కడ Planning కమిషన్ వారితో సంప్రదింపులు జరిపి దీనినికూడా include చేసి యీ 5 సంవత్సరాలలో పూర్తి చేయవలసి వున్నదని చెప్పి వారికి సిఫార్సు చేయవలసిందని నేను కోరుతున్నాను రెండవది మన ఆంధ్రా State లో ఇదివరలో పెద్ద పరిశ్రమలు లేక పోవడానికి కారణము ఆ Planning కమిషన్‌లో మన ఆంధ్రులెవరు లేకపోవడముచేత ఆంధ్రరాష్ట్రముయొక్క పరిస్థితులు యీలాగు పరిణమిస్తున్నాయని అనుకోవలసివస్తుంది కాబట్టి మంత్రిగారు అక్కడికి వెళ్ళినపుడు దానిని గురించి శ్రద్ధగా వారికి చెప్పి కావలసిన ఏర్పాటులు చేయవలసివున్నదని కోరుతున్నాను ఇవన్నీ కూడా గమనించి మన మంత్రిగారు ఢిల్లీకి వెళ్ళినప్పుడు మన ఆంధ్రరాష్ట్రముయొక్క విషయములో గట్టిగా వారితో చెప్పి ఇవన్నీ కూడా include అయ్యేటట్లు మనకంటు ముట్టము తగ్గకుండా వుండేటట్లు ప్రయత్నము చేయవలసివున్నదని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను

Sri D KONDAYYA CHOWDARY — అధ్యక్షా నేను ఒకటి రెండు విషయాలు మాత్రము ప్రస్తావించ దలచుకున్నాను అందులో ముఖ్యంగా ఒకటి Family Planning విషయము, రెండవది sports and games అభివృద్ధివిషయము యీ పంచవర్ష ప్రణాళికలో మంత్రిగారు అన్నివిషయాల కోసము పథకాలు తయారు చేశారుకాని Family planning లో పథకాన్ని తయారు చేసినట్లు కనిపించడములేదు, వారికి అవసరములేదు కాబట్టి దానిజోలికి పోయినట్లులేదు కాని నాబోటివారికి చాలా అవసరముగా వున్నది యీ విషయములో చాల శ్రద్ధతీసుకోవాలని మనవిచేస్తున్నాను ఇక రెండవది, యీ Sports and games విషయము చాల చులకనగా చూడడం పరిపాటి ఐంది మన ఆంధ్రదేశములో మొన్న Budget speech లో కూడా నేను గోపాలరెడ్డిగారితో మనవి చేస్తే మనవాండ్లు ఆడినచోట్లంతా ఓడిపోతున్నారు, ఎందుకయ్యా వాండ్లకు డబ్బుయిచ్చేది అనికూడా అన్నారు నేను చెప్పేదేమిటంటే ఓడిపోతేగాని గెలవలేము ఆసెంబ్లీ సెంటర్లు ఓడిపోయి మరలా మంత్రులైనారు అనేసంగతిని మనను జ్ఞాపకము తెచ్చుకోవాలని మాత్రము

నేను మనవిచేస్తున్నాను కాబట్టి ఓడులోనే తెలుపుతున్నది ఎప్పుడు కూడా యీ విషయము జాగ్రత్తగా ఆలోచించాలి ఇప్పుడు రష్యావారు చూడండి ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనేమి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నైతేనేమి వారు ఆటలకు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చివున్నారు దానికోసము ఒక ప్రత్యేకమైన మంత్రివర్గాన్ని నిర్మాణముచేసి తద్వారా కొన్ని కోట్ల రూబుల్స్ ఖర్చుపెట్టి ఫలప్రదమైన అంగ సౌష్టవము వుండేటటువంటి యువకులనూ, యువతులనూ రష్యావారు తయారుచేశారు అందువల్లనే యీనాడు ఆ Planning ప్రకారము నడచుకునే రష్యాలో వుండే యువకులు, యువతులు కూడా ప్రపంచములో కెల్ల మిన్నయైనటువంటి వారుగా తయారవుతున్నమాట వాస్తవము ఇంగ్లీషులో ఒక సామెత వున్నది, "The battle of Waterloo was won on the Playfields of Eton and Harrow" అని చెప్పి అదేవిధముగ యీ రోజు ప్రపంచములో కెల్ల కూడా అతి సమర్థతతో నిర్వహించి రాజకీయ వేత్తలను ఇంగ్లాండు సృష్టించిన దంటే మొన్న జరిగిపోయిన ప్రపంచ సంగ్రామములో ఏకాకులుగా వారు యితరుల సహాయము లేకుండా ప్రపంచ సంగ్రామాన్ని గెలిచి ప్రపంచములో కెల్లా ప్రశంసనీయులుగా మారగాన్నారంటే వారు సగర్వముగా చెప్పుకుంటారు మేము నేర్చుకున్న Cricket game కారణమని

ఇదే విధంగా పురాతనకాలంలో కూడా మనదేశంలో ఒక కవి చెప్పారు చెడుగుడు ఆటలో మన యువకులు రిపులను కదిలించే విధం నేర్చుకున్నారని పురాతనకాలంలో అట్లాంటి సాంప్రదాయాలు గల మనం ఈనాడు వాటికి ఏవిధమైన ప్రోత్సాహం లేకుండా వచ్చే పంచవర్ష ప్రణాళికలో కూడా దీన్ని ప్రోత్సహించుటకు ఏ పథకం వేయకుండా ఉండడం చాలా శోచనీయంగా యున్నదని మనవిచేస్తున్నాను ఈరోజు స్కూళ్ళకూ, కాలేజీకి పోయే పిలకాయలను చూడండి మీరు ఏ పరిశ్రమలు పెట్టినా, ఏ ఉత్పత్తిసాధనాలు తయారుచెయ్యాలని ప్రయత్నం చేసినప్పటికి కూడా దృఢకాయులైన యువకులూ, యువతులూ అవసరమనే సంగతి మాత్రం మీరు మరచిపోతున్నారు ఈ Atom Bomb, Hydrogen Bomb రోజులలో కూడా మంచి పుష్టికలిగినటువంటి దుడ్డువాళ్ళు ఉంటే గాని ఉపయోగం లేదనే సంగతి వేరే చెప్పనవసరంలేదని మాత్రం మనవిచేస్తున్నాను ఈ ఆటలు పాటలవల్ల దృఢతరమైన శరీరం కలవారిని సృష్టించడానికి అవకాశం ఉంది కాబట్టి ప్రతి school లోనూ ప్రతి కాలేజీలో కూడా playgrounds పెట్టి ఆటలకు ప్రోత్సాహమిచ్చే పథకాలను ప్రభుత్వం వెయ్యాలని కోరుతున్నాను యీ plan మొదటి పేజీనుంచి కొనపేజీదాకా ఈ plan లో చూచినా కూడా దానివిషయం complete గా మరచిపోయారు కాబట్టి, ఇప్పుడైనా వచ్చే పంచవర్ష ప్రణాళికలో నైనా, దీనికి అవసరమైనటువంటి ధనాన్ని కేటాయిస్తారని ఆశిస్తున్నాను పురాతన కాలంలో మనదేశంలో కూడా సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మకు కూడా తన కార్యాన్ని నిర్వర్తించడానికి ఒక అర్జునుడు అవసరమైనాడన్న సంగతి మరచిపోకూడదు సరియైనటువంటి దేహంలో సరియైనటువంటి మేధస్సు ఉంటేనే ఉపయోగపడుతుంది గాని మేధస్సు ఎంత గొప్పదైనప్పటికీ కూడా శరీరం సరియైనది కాకపోయినప్పుడు ఉపయోగపడ నేరదు అది మాత్రం మనస్సులో పెట్టుకోవాలి నేను ఎక్కువసేపు దీన్ని గురించి మాట్లాడి మిమ్మల్ని విసిగింపదలచుకోలేదు మన colleges లో schools లో ప్రతి వాటికీ playgrounds లేవు కొన్నిచోట్ల ప్రదేశాలు acquire చేసి ఐనా సరే

ప్రతి school కీ, ప్రతి కాలేజీకి ఒక playground ఉండేటట్లు, వాళ్ళ ఆటపాటలకు ఎక్కువ ప్రోత్సాహం కలిగేటట్లు ధనాన్ని కేటాయించవలసిందని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను పురాతనకాలంలో చాణక్యుడు విదేశీయులను తరుముటకు చంద్రగుప్తుణ్ణి తయారుచేశాడు అటులనే ఈ వర్తమాన చాణిక్యుడు కూడా మన ఆంధ్రదేశంలో, వచ్చే 5 సంవత్సరాలలో అనేక వేలమంది చంద్రగుప్తులను తయారుచేసి మన దారిద్ర్యాన్ని పారద్రోలుటకు వారిని సాధనంగా ఉపయోగిస్తారని నమ్ముతూ విరమిస్తున్నాను

Sri R NATHAMUNI REDDI — ఉపాధ్యక్షా ! ఇదివరకు Medical demand వచ్చినప్పుడు నేను ముఖ్యంగా తిరుపతిలో Medical College పెట్టాలని, దేవస్థానంవారు దానికిగాను సగం డబ్బు ఇస్తామన్నట్లు చెప్పియుండిరి అందువల్ల ఇప్పుడు Medical కాలేజీలు పెట్టాలని ఈ రెండో పంచవర్షప్రణాళికలో పేర్కొన్నారు ఎచట పెట్టుటఅనిమాత్రం వారు తెలుపలేదు ఇప్పుడు వారికి కావలసినటువంటి అర్థసహాయం ఇస్తామని చెప్పినప్పటికీ కూడా ఈ ప్రస్తావన చేయకుండుట చింతించుచున్నాను దీన్ని గురించి చెప్పగలరని కోరుతున్నాను మా రాయలసీమజిల్లాలూ, మా చిత్తూరుజిల్లాకూడా industrially చాలా వెనకబడియున్నది తిరుపతిలో Sri Venkateswara Weaving Mill అని దానికి 5 లక్షలరూపాయలవరకూ ఖర్చులుచేసి ఆ పని పూర్తి కాకుండా ఆపుచేశారు దానివిషయంలోకూడా ఈ రెండో పంచవర్షప్రణాళికలో ఏమీ, చెప్పబడియుండలేదు ఎవరైనా private individuals ఈ పని పూర్తి చేయుటకు ముందుకువచ్చినప్పుడు ప్రభుత్వంవారు తగు సహాయంచేయవలసినదిగా కోరుచున్నాను మా జిల్లాలో irrigation projects చిన్నవైనా, పెద్దవైనా ఏమీ లేవు Medium projects కు చాలావరకు ప్రాముఖ్యత ఇచ్చి అనేక projects తీసుకుంటారని కోరుచున్నాను తిరుపతిలో University యుంటూయున్నది అచట Polytechnic school పెట్టించాలని మంత్రిగారు అక్కడ పర్యటనచేసినసందర్భములో అందరూ చెప్పారు వారుకూడా చెప్పినట్లే జ్ఞాపకంగాఉంది ఇప్పుడు నెల్లూరులోనో, గుంటకల్లులోనో విశాఖపట్టణంలోనో ఎక్కడో పెట్టేటట్లు ఉన్నది ఇంకను నాలుగవదికూడా అవసరమున్నది కాబట్టి తిరుపతిలో తప్పక Polytechnic School పెడతారని కోరుతున్నాను

Sri M KOTI REDDI —అధ్యక్ష మహాశయా ! కోట్లకొలదీ రూపాయిలు ఖర్చుపెట్టి నీరు లేని ప్రాంతాలకు నీటివసతులు కల్గచేస్తున్నారు కాని మాకృష్ణానది ఒడ్డున ఉన్నటువంటి భూములలో ప్రతి సంవత్సరం నాలుగయిదుసార్లు వరదలు వచ్చి పంటలన్నీ కొట్టుకు పోతున్నాయి వాటి రక్షణకోసం కట్టవేయవలసిందని ఇదివరకు అనేకసార్లు మహాజర్లు పంపించారు దాన్ని గురించి ప్రభుత్వమువారు ఏ నిర్ధమైన చర్య తీసుకోలేదు ఇదివరకు భూములు కోయ్యకుండా నది ఒడ్డున కల్లు పెంచుతూ ఉండేవారు ఇప్పుడు ఆ కల్లుగడ్డి పెంచడం కూడా మానేశారు అందువల్ల భూములన్నీ కోతపడి రెండు మూడు సంవత్సరాలలోపల సుమారు 500 ఎకరాలు నది గర్భంలో కలసిపోయింది అవి చాలా విలువ గలిగినటువంటి భూములు ఎకరం రెండువేలు మూడువేలు కిమ్మత్తు చేసేటటువంటి భూములు వెంకటపాలెం, పెనుమాక మొదలైనటువంటి గ్రామాదులలో రెండు, మూడు సంవత్సరాల లోపల 4, 5 వందల ఎకరాలు ఆ నదీ గర్భంలో కలిసిపోయింది రాను రాను అది వెంకటపాలెం గ్రామానికి చాలా దగ్గరగాకి కూడా

వస్తోంది గ్రామంలోంచి ప్రజలు లేచి పోవలసి వస్తుందని ఈ మధ్య revenue అధికార్లకూ, P W D వారికీ అర్జీలు పెడుతూ కనీసం కట్టలనైనా పెంచవలసిందని అనేక petition లు పెట్టారు కాని దాన్ని గురించి ప్రభుత్వము వారు ఏవిధమైన చర్య తీసుకోలేదు ఈ సంవత్సరం మాత్రం 6 వేల రూపాయలు కట్టలు నాటడానికి sanction చేశారు కాని 6 వేల రూపాయలతో అక్కడ ఏమీ పని సాగదు సుమారు 10, 15 మైళ్ళ దూరం ఈ నదివల్ల కోతపడుతోంది ఈ 10, 15 మైళ్ళ దూరం కట్టలు నాటి పెంచడానికి 6 వేల రూపాయలు చాలవు బాజులు వగైరాలు పాతి కంప అడ్డం వేసి పైన కట్టలునాటితేనే తప్ప అది బ్రతకదు ఈ 6 వేల రూపాయలకు కావలసిన సామానుకూడా రాదు దాన్ని ప్రభుత్వం వారు విచారించి సీతానగరం లగాయతు అమరావతి వరకూ కట్టవేయవలసిందని చెప్పి ఎప్పుడో 15, 20 సంవత్సరాల క్రిందట ఒకసారి సర్వేచేశారు ఆ కట్టవేయడం కోసం estimates వగైరాలు తయారుచేశారు దానికి అక్కడక్కడ రాళ్ళువగైరాలుకూడా పాతియున్నారు ఇప్పటికీ కనిపిస్తున్నాయి ఎందువల్లనో అప్పుడు మానేశారు ఇప్పుడైనా ఆ కట్ట వేయిస్తేతప్ప కొన్ని లక్షల ఎకరాలలో ప్రతి సంవత్సరం ఏడాదికి మూడు నాలుగ పర్యాయాలు కూడా వరదలు వచ్చినప్పుడు పంటలన్నీ పాడయిపోతున్నాయి ఆవిషయమై గట్టిచర్యలు తీసుకోవలసిందని మనవి చేస్తున్నాను మంగళగిరి లగాయతు అమరావతి వరకూ ఏ విధమైన దారి మార్గాలులేవు రాయపూడి, మందడ, దొండపాడు మొదలైనటువంటి గ్రామాలలో communist లు దాడులు సాగించి దోపిడీలు, హత్యలు చేస్తూంటే రాత్రి 9 గంటలకు వచ్చి ఒంటి గంట వరకూ వాళ్ళు వీరవిహారం చేసినప్పటికీ ఆ వార్త police station కు అందజేయ డానికి రోడ్డు లేనందువల్ల అవకాశం కూడా లేకుండా పోయింది దాని తరువాత ఒక సంవత్సరం మాత్రం temporary permission ఇచ్చారు, బస్సులు వగైరాలు నడుపుకో డానికి, అక్కడ ఈ హడావిడ్ళు మూలాన రాత్రిపూట పోలీసువారు రావడానికీ పోవడానికీ అవకాశం ఉంటుందని మళ్ళీ దాన్ని కూడా తీసేశారు ఆ రోడ్డు అక్కడ నిర్మించ వలసిందని కోరుతున్నాను తరువాత ఆ గ్రామాలలో రైతులంతా ఈ మధ్య ఒక సభచేసి ఈ కట్ట వేయడానికి నాలుగవ వంతు వసూలు చేసి ఇస్తామని Revenue Divisional Officer గారికి తెలియజేశారు ఆ రకంగా ప్రజలదగ్గర నుంచి కొంత డబ్బు వసూలు చేయడానికి అవకాశం ఉంది కాబట్టి దాన్ని త్వరలో పూర్తి చేయిస్తారని చెప్పి నమ్ముతూ ఇంతటితో విరమిస్తున్నాను

Sri N RAMULU — ఉపాధ్యక్షా ! ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామసీమల సౌభాగ్యానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు గుర్తింపబడినది ఈ ప్రణాళిక యొక్క కార్యక్రమము బహుముఖముగా ఉన్నది ఈ ప్రణాళికను సాకల్యంగా పరిశీలించి, దానికి సమగ్రమైన స్వరూపాన్ని ఇచ్చి, అందుకు కావలసిన ఆర్థిక సహాయమును కేంద్రమునుంచి సంపాదించుటకు తగిన శక్తి సామర్థ్యములు గల మంత్రివర్యులు ఈ శాఖకు అధ్యక్ష్యము వహించడము ఆంధ్ర ప్రజానీకం యొక్క అదృష్టమని చెప్పక తప్పదు ఈ నాడు 264 కోట్లు రూపాయల కార్యక్రమం ఈ ప్రణాళికలో చూపించబడింది అందులో ముఖ్యంగా వ్యవసాయ పరిశ్రమకు అధిక భాగము కేటాయించబడి ఉండుట అభివృద్ధిదాయకమే అయినప్పటికీ ఈ ప్రణాళికను జయప్రదం

గావించవలెనంటే, ప్రజలయొక్క సహకారాన్ని కూడ సమీకరించుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీదనే గాక, శాసన సభ్యులమీద కూడ ఉన్నదని మంత్రివర్యులు చెప్పిన మాట వాస్తవమే కాని ఈ ప్రణాళికను తయారుచేయడంలో గ్రామ ప్రజలు సహకరించడానికి అవకాశం లేకుండా ప్రభుత్వముయొక్క సిబ్బందిమాత్రమే తయారు చేశారు ఈ ప్రజాసహకారము సమీకరించుకోవాలంటే అసలు ఈ ప్రణాళిక ఏమిటో అర్థంచేసుకోగల పరిస్థితిలో ప్రజానీకానికి ప్రచారం గావించవలెను అందుచేత, ప్రభుత్వం వారు ఇప్పుడు publicity గురించి పెట్టిన 28 లక్షలు చాలదని మనవిచేస్తున్నాను ఈ ప్రచారం ఎక్కువగా సాగించినవాడే ప్రజానీకం దీనిని అర్థంచేసుకొని ఈ కార్యక్రమము మనగురించే పెట్టబడినదని గుర్తించి, ముందుకు వచ్చి వారు చేయవలసిన సహాయ సహకారాలు చేయగలరని నేను ఆశిస్తున్నాను

ఇక irrigation గురించి చెప్పవలసివస్తే, ముఖ్యంగా గొట్టమూకొళ్ళ నుంచి వంశధారా ప్రాజెక్టు గురించి ఎన్నాళ్ళనుంచో మొరలుపెట్టుకొని ఇప్పటివరకు సాధించలేని ఈ ప్రాజెక్టును ఈ ప్రణాళికలో చేర్చినందుకు వారికి మా జిల్లాతరఫున ధన్యవాదాలు అర్పిస్తున్నాను మా శ్రీకాకుళంజిల్లాలో నూరుమైళ్ళు కోస్తాప్రాంతమున్నది ఈ కోస్తా ప్రాంతములో ఎక్కువమంది చేపలపరిశ్రమలమీద బ్రతుకుతూవుంటారు మొట్టమొదట ఈ చేపల పరిశ్రమలో ఎటువంటి సహాయ సహకారాలు ప్రభుత్వంనుంచి లేనందువలన, వారు బర్మాకుపోయికూడ బ్రతికేవారు బర్మాకుపోయినతరువాత బర్మా కాందిశీకులయి ఆ కోస్తా ప్రాంతాలలో ఎటువంటి ఉద్యోగాలులేక కష్టపడుతున్నారు వారికి తగిన పనిచూపించాలంటే ఇప్పుడు ఈ ప్రణాళికలో చూపించిన 80 లక్షలు చాలదు ఈ fisheries improve చేయాలంటె, వారికి కావలసిన technical knowledge ని అందజేయడానికి తగిన పరికరాలు supply చేసి పట్టిన చేపలను రవాణాచేయడానికి కావలసిన సదుపాయాలుకూడ చేయవలసిన అవసరమెంతైనా ఉన్నది కనుక ఈ ప్రణాళికలో ఇందుగురించి చూపిన 80 లక్షలు కాకుండా, కనీసం కొన్నికోట్లకైనా దీనిని పెంచవలెనని కోరుచున్నాను

తరువాత మరొక ముఖ్యమైనవిషయం చెప్పవలసియున్నది ఈ ప్రాంతాలలో జీడిపిక్కలు విస్తారంగా పండుతూఉంటాయి వాటియొక్క పప్పును విదేశాలకు ఎగుమతి చేయవచ్చును ఈ పిక్కలపరిశ్రమను అభివృద్ధిచేయడానికి Industries లో చూపించిన మొత్తం చాలదు కనుక ఈ పరిశ్రమలకు ఎక్కువమొత్తము కేటాయించి ఈ జీడిపిక్కల పరిశ్రమను ఒక క్రమపద్ధతిలో నడుపవలసిన అవసరమున్నదని ప్రభుత్వము గుర్తించాలని కోరుతున్నాను

ఇక సౌకర్యాలవిషయములో పల్లెప్రాంతాలలో వైద్యసౌకర్యాలులేవు సరికదా, వారు వైద్యసౌకర్యాలు పొందడానికి పట్టణాలకు పోవాలంటేగూడ తగిన రహదారి సౌకర్యాలు లేకుండాఉన్నది కనుక 16 వేల గ్రామాలు కలిగిఉన్నటువంటి మన రాష్ట్రములో ఈ పల్లెలకు తగిన రహదారి సౌకర్యాలను వెంటనే కలిగించవలెనని కోరుతున్నాను

ఇక సామాన్యప్రజానీకానికి సంబంధించినంతవరకు ఈ గృహసమస్య అనేది చాలా క్లిష్టతరంగా ఉన్నది ఈ గృహసమస్యను మనము పరిష్కరించుకోకపోతే ఈ అనారోగ్యంవల్ల బాధపడే ప్రజానీకానికి వైద్యసౌకర్యాలను ఎక్కువగా మనము సమ

కూర్చవలసియుంటుంది కనుక ఈ గృహనిర్మాణ కార్యక్రమము co operative basis మీాద తీసుకొని ఒక పదికోట్ల రూపాయలు ఇందుకు కేటాయించి, ఒక్కొక్క కుటుంబానికి ఒక వెయ్యి రూపాయలచొప్పున 20 సంవత్సరాల వాయిదాలతో చెల్లించుకొనేటట్లు, అప్పులుయిచ్చి ఆవిధంగా ఈ గృహసమస్యను పరిష్కరించుకోవచ్చు ఈ వెయ్యి రూపాయలు అప్పుగాయిచ్చేముందు దాంట్లో పదవవంతు share capital గా demand చేసినా సామాన్యప్రజానీకం ఇవ్వగలరు ఆవిధంగా ఒక కోటిరూపాయలు మనము share capital గా సంపాదించవచ్చును అందువలననే ఈ గృహసమస్యను సత్వరంగా అన్నిటికంటె ముందు పరిష్కరించవలసిన అవశ్యకత ఉన్నదని ప్రభుత్వం వారు గుర్తించాలని కోరుతూ ఈ అవకాశమిచ్చినందుకు ఉపాధ్యక్షులవారికి నావందనము లర్పించుకొంటున్నాను

Sri C SUBBARAYUDU — ఉపాధ్యక్షా, ఏ దేశములోనైనా ఆర్థికాభివృద్ధి సాధించాలంటె, అక్కడ ఉండేటటువంటి సాంఘికపరిస్థితిని బట్టి అక్కడ ప్రజానీకం గ్రామాలలో ఎక్కువ నివసిస్తున్నారా లేక పట్టణాలలో ఎక్కువ నివసిస్తున్నారా, వారు వ్యవసాయంమీాద ఎక్కువగా ఆధారపడినారా, మరి దేనిమైన ఎక్కువగా ఆధారపడినారనే ఈ ప్రాతిపదికలమైననే planning చేసుకోవలసియుంటుంది కనుక మన ఆంధ్రదేశముయొక్క పరిస్థితులు గమనించినప్పుడు ఎక్కువమంది గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తున్నారనిన్నీ నూటికి 70 మంది వ్యవసాయం మీాదనే ఆధారపడి ఉంటారనిన్నీ అంతేకాక 10 percent ప్రజానీకం ఇతర వృత్తులలో నివున్నారైనటువంటివారు గ్రామ ప్రాంతాలలో నివసిస్తున్నారనిన్నీ మనకందరికిని తెలుసును అటువంటప్పుడు వారి ఆర్థికాభివృద్ధిని, జీవితప్రమాణాన్ని పెంచాలంటె ఈ వ్యవసాయానికి తోడుగా గ్రామాలలో ఉంటున్నవాళ్ళకి ఉపవృత్తి కల్పించడం తప్ప మరొక మార్గం లేదు నూటికి 70 వంతులు, 80 వంతులు గ్రామీణ ప్రజలుగా ఉండేటప్పుడు ఈ రెండవ పంచవర్షప్రణాళిక పూర్తిఅయ్యేటప్పటికి, వారు కనీసం రోజుకు ఒక అణాగాని అర్ధణా గాని ఎక్కువగా సంపాదించగలిగితే, ఇది ఒక మహత్తరమైన ఘనకార్యంగా ఎంచుకోవచ్చును లేకపోతే వారిని ఆర్థికంగా అభివృద్ధిపరచడానికి అవకాశంలేదు అంతేగాకుండా నిరుద్యోగాన్ని తొలగించడానికి అవకాశముండదు మన రాష్ట్రములో ఎంతమంది వృత్తిలేకుండా ఉన్నారని గ్రహించినపుడు అటువంటివారికి వృత్తి కల్పించడానికి తగిన పరిశ్రమలు కల్పించవలసియుంటుంది కాని నిరుద్యోగానికి తోడ్పడేటటువంటి machineries ను గాని, factories ను గాని, అటువంటి పరిశ్రమలనుగాని ప్రోత్సహించకుండా ప్రభుత్వము నిర్ణయించుకొన్నప్పుడే, మనం దీనిని సాధించగలుగుతాము ప్రతిగ్రామాన్ని వీలైనంతవరకు స్వయంపోషకం చేయాలనేదే గాంధిగారియొక్క లక్ష్యము ఆవిధంగా చేసినపుడే ఒకరు ఇంకొకరిని దోపిడి చేయడానికి వీలుండదు కనుక పూర్వంనుంచి మన దేశములో సంఘ నిర్మాణం ఏవిధంగా జరుగుతున్నదో అటువంటి ప్రాతిపదికల మైననే ఈ Plan కూడ వేసి దానిని సాధించినట్లయితే, అపుడు ప్రతి ఒక్కరు సుఖపడడానికి అవకాశం ఉంటుంది ఆ దృష్ట్యా ఆలోచించినపుడు, ఒక్క రాష్ట్ర ప్రభుత్వమే ఈ Plan ను సాధించడానికి వీలులేదు Central Government దీన్ని గురించి తీవ్రంగా ఆలోచించి నిర్ణయించుకొంటే తప్ప రాష్ట్ర ప్రభుత్వ మొక్కటే ఏమిచేయడానికి అవకాశం లేదు మనము కుటీర పరిశ్రమలను ఏవేవో ప్రోత్సహించాలని అంటూ ఉంటాము కాని, ఈవిధంగా ఎన్ని ఉపన్యాసాలు

(Sri C Subbarayudu) [4th August 1955

చేనేతకేకిని, ఆయా వృత్తులలో ఉండేవారు ఉత్పత్తి చేసేటటువంటి వస్తువు కు మార్కెట్ లేనప్పుడు, ఆసరుకు అమ్ముడు పోనప్పుడు, మనము వాటికి సరియైనమార్కెట్ చూపెట్టలేనప్పుడు, మన ఉపన్యాసాలన్నీ, మన పథకాలన్నీ నిరర్థక మవుతాయి ఇతర దేశాలనుంచి వచ్చేటటువంటి వస్తువులు మన దేశములో తయారయ్యే వస్తువులను ఏవిధంగా నాశనం చేస్తున్నా యనేటటువంటి విషయాన్ని సమగ్ర దృష్టితో ఆలోచించి దానికి సంబంధించిన విషయసేకరణ తీసుకొని, ఆవిధంగా మన దేశంలో ఉన్నటువంటి వస్తు సంపదను నాశనం చేసేటటువంటి వాటిని నిషేధించకపోతే మనం మన పరిశ్రమలను అభివృద్ధి పరచి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి వీలులేదు ఇప్పుడు మనదేశంలో పెద్ద పరిశ్రమలకు, చిన్న పరిశ్రమలకు జరుగుతున్న పోటీ, పెద్ద చేపలు చిన్న చేపలను మ్రింగుతున్నట్లున్నది ఒకవైపున చేనేతకు ప్రోత్సాహ మిస్తామని చెప్తూ, ఇంకొక వైపున బట్టల మిల్లులను ప్రోత్సాహపరిస్తే, చేనేత పరిశ్రమ ఏమవుతుందో ఆలోచించుకో వచ్చు ఆదేవిధంగా, ఖద్దరు విషయంలోను, మిల్లునూలు విషయంలోను జరుగుచున్నది కనుక ఈ పరిశ్రమల విషయంలో ఒక నిర్దిష్టమైన పద్ధతిని అనుసరించి ఇదిగో ఇంతవరకు చేతి వృత్తులలో తయారు చేయవలసి ఉంటుంది, ఇంతవరకు మిల్లు రూపంగా తయారు చేయవలసి ఉంటుంది, అని ఒక స్పష్టమైన policy ని కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వం గాని అనుసరించి దానిని సక్రమంగా అమలు జరిపినపుడే, ఆ నమ్మకాన్ని ప్రజలయందు కల్పించినప్పుడే, వారికి ఉత్సాహం కలుగుతుంది వాటికి పెట్టుబడి పెట్టి పరిశ్రమలు చేయడానికి పూనుకొంటారు ఆ విధంగా చిన్న పరిశ్రమలు అభివృద్ధి కాగలవు నిరుద్యోగం కూడ తొలగడానికి అవకాశ ముంటుంది అంతే గాని ఆవిధంగా చేయకుండా, మనము ఎన్ని పథకాలను, ఎన్ని plan లు వేసినప్పటికి నిరర్థకమవుతాయి మనము అనుకొన్న లక్ష్యం సాధించడానికి అవకాశ ముండదనే భయము కలుగుతున్నది

మనము ప్రాజెక్టులు కట్టుతున్నాము నీటివనర్లు ఏర్పాటు చేస్తున్నాము కాని ఒక డిపార్టుమెంటు ప్లానుకు మరొక డిపార్టుమెంటు ప్లానుకు సంబంధము సమన్వయత్వం కాకుండా పోయినప్పుడు, ఆశించిన ఫలితాలు కనబడడములేదు మనము తుంగభద్ర ప్రాజెక్టును డాము కట్టాము 35 కోట్లలో, నలభైకోట్లు ఖర్చు అయింది అయితే ప్రయోజనమేమి? పూర్వమునుంచి కూడా మనము మద్రాసు రాష్ట్రములో వున్నప్పుడు చేసిన పొరపాట్లవల్ల యీ ప్రాజెక్టుక్రింద 8 వేల యకరాలకన్న ఆయకట్టును అభివృద్ధి చేయటానికి వీలులేకుండాపోయింది ఖర్చుచేసిన మొత్తములు మాస్తే, 35 కోట్లు ఒక డిపార్టుమెంటు లెక్కలలోనూ, 40 కోట్లు యింకొక డిపార్టుమెంటు లెక్కలలోనూ కనబడుతున్నవి కాబట్టి ప్రతి డిపార్టు మెంటూ కూడా తగిన శ్రద్ధ వహించినప్పుడే మనకు ఫలితాలు సరిగా అంద గలవు మన రాష్ట్రములో నూటికి 70 మంది వ్యవసాయదార్లు వుంటున్నప్పుడు వారికి చేయగలిగిన సహాయము యేమిటి? వారికి ఏవైనా ఉపవృత్తులు ప్రభుత్వం కలిగించగలిగిందా? మన రాష్ట్రాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు మొదటిది మాగాణీ ప్రాంతము రెండవది మెట్ట ప్రాంతము మాగాణి ప్రాంతములలో వడ్లు, మెట్టప్రాంతాలలో ప్రత్తి, వేరుశనగ, యింక యితర కాయధాన్యములు పండిస్తున్నారు రాష్ట్రములోనున్న Rice Mills ను, Spinning factory లను నిషేధించగలిగినప్పుడే గ్రామాలలోని రైతులకుగాని, వ్యవసాయకూలీలకు గాని ఉపవృత్తులు కలిగించగలుగుతాము మన ప్రత్తి విశేషముగా పండుతున్నప్పుడు

మనము చేతి-మగ్గాల ద్వారా మనము మన బట్టలను తయారు చేసుకోవాలి Cotton Mill వల్ల దేశములో చాలామందికి జీవనోపాధి తగ్గిపోయింది దేశములో చేనేతవారు ఎంతోమంది నిరుద్యోగులైనారు ఏవైనా Industries స్థాపించుకోవాలంటె వాటికి పెట్టుబడికి ప్రజలవద్ద డబ్బులేదు ప్రజలు పెట్టుబడికి ముందుకోవటం లేదని అంటున్నారు దీనికి కారణం యేమిటో ప్రభుత్వము గుర్తించాలి ప్రతిమనిషికిగాని, కుటుంబానికిగాని వచ్చే ఆదాయము తక్కువ, ఖర్చులు ఎక్కువగా వుండడమువల్ల డబ్బు మిగలడములేదు ఆదాయములో మిగులు వున్నప్పుడే కదా వారు పెట్టుబడిపెట్టగలరు బొంబాయి రాష్ట్రము తీసుకోండి అక్కడ వ్యాపారస్థులు పెట్టుబడులు ఏవిధంగా సాధించగలుగుతున్నారో గమనించండి ఆ రాష్ట్రములో డాక్టర్లుగాని, లాయర్లుగాని, అధికంగా సంపాదించి, ఖర్చులుపోను మిగతా సొమ్ము షేర్లక్రింద యిస్తారు వాటికి షేర్లమీద లాభాలు యీ Industrialists సంపాదించిపెడుతున్నారు Bank ద్వారా యిచ్చేకన్న, వారికి యీ షేర్లమీద ఎక్కువ income వస్తున్నది అందుకనే వారు వారికి వున్న మిగులు సొమ్మును shares క్రింద పెట్టుబడి పెట్టుతున్నారు అటువంటి వాతావరణము కూడా మన రాష్ట్రములో కలిగించాలి ఇప్పటి పరిస్థితులను బట్టి చూస్తే ప్రజలు పెట్టుబడికి ముందంజ వేయడములేదు ప్రభుత్వము ప్రజలవద్ద సేకరించే పెట్టుబడి ధనమునకు హామీ యిచ్చేటట్లైతే ప్రజలు తప్పకుండా పెట్టుబడికి ముందుకు వస్తారు కో-ఆపరేటివ్ సంస్థలమీద ప్రజలకు నమ్మకము వున్నది ప్రభుత్వము ఏ సంస్థ స్థాపించదలచుకున్నప్పటికినీ, అది Co operative basis మీదగాని, shares మూలంగా పెట్టుబడి ప్రజలవద్దనుండి సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి ఆ విధంగా చేస్తే ప్రభుత్వము తమకు కావలసిన డబ్బును సాధించగలదని నమ్ముతున్నాను

Sri R B RAMAKRISHNA RAJU — Mr Deputy Speaker, Sir, I welcome this draft second five year plan It is not a plan special for our State It is a plan which envisages the improvement of the whole of our country There seems to be some misunderstanding of the real situation, people have been saying that it is more a vote catching device than a real attempt to improve the economic condition of our country I think it is not right to say so All of us know that we have only achieved our political independence and we are yet to achieve our economic independence and economic independence must depend upon our own effort How to achieve this has been agitating the minds of our leaders and they have now come forward with this plan It is now our duty to see that this plan is a success and to implement it in all its aspects It is a special fortune of those of us who are born in this century, to have taken part and done our bit for the political salvation of our country Now we have got another opportunity of doing our bit for the economic salvation of our country Looking at it from this point of view, any plan that is put

forward with this object in view must be welcomed not only by any particular party but by every citizen of our country Sir it is not given to all to lend their names to such epoch-making events in the life of a nation It seems to be the special fortune of the Hon Minister for Planning to have given his name for a very important reform in our country, viz zamindari abolition A second opportunity has now come to give his name to another epoch making event viz planning of the economic regeneration of our country I am sure, Sir with his reputation for planning he will see that this planning also succeeds and does not fail Wherever he has been, whatever position he has occupied he has left his impress there and high and low all alike have come under the influence of his capacity for planning and I am sure this plan also will succeed

Sir I have been listening to the debate and one impression that has been created in my mind is that these crores of rupees are there for us to go and take We must realize the position regarding the financial resources We have plans for Rs 200 Rs 300 and Rs 500 crores, all this money is not going to be given to us free by any person, we have to borrow it and we have to repay it So, to the extent that we can repay to that extent only we can borrow and it is not possible for us to repay all this money It is no use criticising the present Government or criticise the Central Government for not giving us more Therefore, Sir from that point of view if the Central Government or the present Government think that we cannot afford to spend more than Rs 240 0 crores, it is no use finding fault with them We must realize that every pie of this money must be found by us by our people rich and poor alike, who are living in our State, and repay it, if not tomorrow, at least in the course of some years, From this aspect of the matter it is not necessary to criticise the plan in all its aspects I do not know whether anybody says that this plan is the last word in planning or that everything has been done which needs to be done On the other hand, we are looking forward to 3rd plan, fourth plan and God knows how many such plans Therefore to the extent the plan goes, it is our duty to see whether this plan is capable of achieving what we want our country to be in the near future I am an advocate for the improvement of the village Looking at it

from that point of view, I will only refer to one or two paragraphs in the draft plan Under the chapter Village Plans including Local Development Works (in page 34) it is said

> The district is near enough to the ordinary citizen but it is the village and the town where he lives and works which come nearest to him and affect him most intimately For planning to develop the strength and vitality of a nationwide effort it is essential that its roots should be deep in the village and in the small town

I congratulate the Hon Minister for having given such effective expression to this well known truth Again it is said (in page 35)

> 'A modest target of the Plan must clearly be to provide if possible every village on the basis of local contributions, with elementary facilities like adequate sources of drinking water and village roads, in addition to sustaining production and employment programmes "

Sir it gives me great satisfaction that the claims of the villages which I have been pressing in season and out of season, have been adequately recognised by the Government and I am glad to say that some important features of the plan are in regard to the villages According to me Sir, for village uplift the first and foremost thing to be done is village communications if we want to improve the villages, if we want to do anything to see that villagers improve their condition economically socially and from the point of view of public health the first and foremost necessity is village communications The villager must be able to go to the town and the townsmen also must be able to go to the villages In the execution of the second five year plan, it is necessary that many officers should go to the villagers and tell them what they have to do For instance, let me state what has been done in the case of Nagarjunasagar project When the Nagarjunasagar project is decided to be taken up, the first thing that we have done is to lay a road to the work spot at a very huge cost Without the road we cannot do anything Similarly, Sir if we want to do anything in the village, the communications to the village must be improved Sir, in the chapter 'Roads (in page 46) this has been recognized,

This plan took into account the needs of road development over a period of 20 years for trade and commerce and aimed at bringing every village with 500 population within the reach of important highways This was the objective of the First Plan and will continue to be so, for the Second Plan period '

I do not know Sir, if it is the idea of the Government that this object will be achieved within a period of 20 years I am afraid this is too long range a policy I hope and trust that the Government will see their way that within this plan period at least all the villages are served by roads In another place in the same chapter I find the proposals of district plans envisage the formation of 9,678 miles of new village roads and that this will benefit 13 000 villages in the State by catering to the local needs of the villagers and assisting agricultural production I believe that the Government are going to give us 9,678 miles of new village roads which will benefit 13,000 villages within the period of second five year plan

Then, Sir, according to me next in importance is drinking water I am not so sure that this plan has given sufficient importance to this amenity which every villager requires Under the chapter Public Health (in page 57) it has been said that the villages are going to be divided into 11 units of 100 villages each and national water supply plan is to be introduced there This only comes to 1100 villages What will become of other villages, I do not know Unless we envisage a comprehensive plan for our 16,000 villages I am afraid the provision made is not quite adequate

Then Sir, I come to irrigation I am glad to say that some indication has been given on page 38 about minor irrigation

> "Minor irrigation schemes have been included to provide for a larger area of operation of the plan with quicker results and for bringing the benefits of irrigation to a wider section of the people '

Sufficient details are not given An idea of the Government is not given How they seek to achieve it is not given

Particulars of minor irrigation schemes that are to be taken up are not given I hope all these details will be given to us in due course I only urge on the Government to see that minor irrigation is as important at least as major and medium schemes Along with the major and medium irrigation schemes, minor irrigation schemes also must be taken up and the target achieved within the plan period of five years

Another point I want to impress on the Government is that whatever they may do, they must set apart some definite sum for each district for the uplift of the villagers Though the Hon Minister for Irrigation was not very helpful, I find that the Hon Minister for Planning has taken the tip either from me or from anybody else and he has set apart not Rs 1 0 crore which I have been asking but nearly Rs 3 0 crores I only urge upon him not to administer this from Kurnool as a central place, but give the money to the districts to appoint a special committee in each district by taking non officials also into it and see that this fund is administered with proper staff and technical help If this is done I am sure Sir, the villagers will think that this plan is intended for them and that they are going really to reap the fruits of this plan As I have already said before, if we tell the villagers, we have achieved independence and that our State has glorious future", they do not have any change in their outlook Unless we show that in every village something or other is being done to make their condition more bearable I am sure our plan would fail

Lastly, Sir, I have been myself critical of the demand for some contribution from the villagers No doubt I have also expressed my doubts about the capacity of the villager to pay But it cannot be gainsaid that unless the villager also comes to the rescue nothing can be done As I have already said, it is the bounden duty of every one to see that the plan succeeds and that money is found by us How are we to find the money ? In a family the members to be able to buy the necessaries of life, must either borrow or they must go and work Similarly our whole State and our whole country is a big family and either we go and borrow or we work and see that we achieve what we want We have two crores of men and women in our State and if all these people bend their energies

to this end I am sure sufficient co opeiation will be forthcom ing from them and what we want will be achieved within the plan period of five years

Under Industries at page 44 of the Plan blacksmithy carpentry and various other things are mentioned I would like to know from Government whether these things are proposed to be taken up on Government basis, or are they to be left to the private sector because during District level dis cussion something was said to be left to the private sector So, I request the Hon Minister to tell us whether those things are going to be done under the aegis of State Under Education I find that the number of school going children is expected to be 1 620 000 and it is expected to open, 1 356 additional pumaiy schools I doubt how this is going to help the spread of educa tion As regards the pay of teachers I am sincerely of opinion that their services alone cannot be taken up as an isolated case and tried to be solved Government must decide about the basic pay any man should get irrespective of the nature of work he does We cannot say we will pay a man on the basis of the work he does We cannot say a scavenger will be paid only Rs 10/- a month because he is doing only scavenging work For even that man must live he must also educate his children he must also have his own house and so on So unless Government take up this problem and decide about the basic pay a man should get irrespective of the job he does, this kind of agitation for increased pay will go on for ever I know it is not a simple matter I know it is a difficult matter for any Goverument to undertake still the problem is there and I want Government to face this subject directly and squa rely, for even though you raise the salary of teachers to day this kind of agitation will be there in one sphere or other, and it will always be a headache to Government I do not say the *Government should solve it here and now I only say they* should solve it, if not now, at least in the near future Thank you, Sir

Sri P SUNDARAYYA — ఉపాధ్యక్షా! ఈ పంచవర్ష ప్రణాళికను గురించి చర్చించేప్పుడు ప్లానింగుకు మన ఆర్థికాభివృద్ధిని సాగించవలెను అవసరమనే విషయంలో ఎవరికి భేదాభిప్రాయాలు వుండవు ప్లానింగు గీటురాయి అయింది ఇది ఏదో నేను కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలనుంచి చెప్పడములేదు మంత్రిగారు మన

ముందు వుంచిన ప్రణాళికనుంచే చెబుతున్నాను ప్రజల జీవిత స్థాయిని పెంచాలి ఇప్పుడు పన్ను ఏమైనా వేస్తే పరిశ్రమలు గాని, ప్రాజెక్టులు గాని ఏమైనా అభివృద్ధి చేసి ముందు ముందు అది ప్రజలయొక్క జీవితస్థాయిని పెంచడానికి దోహదము ఇవ్వాలి ఈ రెండిటిని బట్టి ప్రణాళికలు మనము ఏర్పాటుచేయాలి ఆ ప్లానులో 5 వ పేజీలో ఈవిధంగా వున్నవి ముందు మనము కోట్లకు కోట్లు ధనం పెట్టుకొందే ప్రజలయొక్క అవసరాలు చేకూరవు దానిని ఈరోజు మనకున్న వుంటువంటి వస్తు సామగ్రిని బట్టి టెక్నికల్ స్టాఫ్‌ను బట్టి దేని మనము అసలు జరుపగలగాలి అనే దృష్టి వస్తే 5 కోట్ల రూపాయలు అయినా ఈ విధమైన కార్యకలాపాలను ఈ 5 యేండ్ల లోపల సాధించ గలగాలంటే అది మాయొక్క టెక్నికల్ స్టాఫ్, వస్తు సామగ్రియొక్క శక్తిని బట్టి వుంటుంది దానికి కావలసిన డబ్బులేదు కాబట్టి దానిని 480 కోట్ల రూపాయిలకు తగ్గించ వలసివచ్చినారు దానితో నేను ఏకీభవించడములేదు అంటే ఈ ప్రణాళిక అంతా కలసి 250 కోట్లనుంచి 500 కోట్లకు పెంచాలని కోరుతున్నాను ప్రణాళిక వుద్దేశ్యము ప్రజల యొక్క జీవితస్థాయిని వెనువెంటనే పెంపొందించాలని, భవిష్యత్తులో ఇంకా పెంపొం దించాలి అనే ఆశయముతో మొదలుపెట్టినప్పుడు ఈ రోజు మనకు ఉన్నటువంటి కార్యక్రమాన్ని అంతా పూర్తిగా వినియోగించేదానికి, మనకు వున్నటువంటి జనాభా శక్తిని అంతా పూర్తిగా వినియోగించే దానికి 500 కోట్ల రూపాయిలు గాకా మనము ఖర్చుపెట్టి పనిచేయాల్సి వుంటే దానికి మనము ధనము చేకూర్చవలసి వుంటుంది దానికి మార్గాలు కూడా తెలిపాను అయితే దానికి మంత్రిగారు సమాధానము చెప్పవచ్చు ఏమిటంటే 250 కోట్ల రూపాయిలు దాంట్లో చూపించాము ఇది కాక కేంద్రము నుంచి కేంద్ర పరిశ్రమలను ఇక్కడ పెట్టమంటున్నాము మూడు ఫ్యాక్టరీలను పెట్టాలని కోరుతున్నాము భారీ విద్యుచ్ఛక్తి యంత్రాగారము ఒకటే 60, 70 కోట్ల రూపా యిల దాకా ఆదాయము వస్తుంది అది ఇవ్వకపోయినా స్టీల్ ఫ్యాబ్రికేటింగు పరిశ్రమ ఒకటి, ఫెర్టిలైజరు, ఎరువుల పరిశ్రమ, ఈ రెండు ఇచ్చినా కూడా రెండూ కలసి 30 కోట్లు అవుతుంది రైల్వేలు మనము దాదాపు 3, 4 వందల మైళ్ళు మార్గాలు సూచించాము వాటిని నిర్మించినట్లయితే ఇంకా 31 కోట్ల రూపాయిలు గాకా కేంద్ర ప్రభుత్వము పెట్టాల్సివుంటుంది ఇంకా కాంట్రాక్టర్సు గాంత యజమానులు పెట్టేది వున్నది ఇవన్నీ కలిపితే కేంద్ర ప్రభుత్వము నుంచి 240 కోట్లు కాక ఇంకా కనీసం 50 కోట్లకు తక్కువ కాకుండా 100 కోట్ల దాకా వచ్చేదానికి అవకాశము వున్నది ఇదిగాక మేము పరిశ్రమల్లో 20 కోట్లు ఖర్చుపెడుతున్నాము అంటే, దానిలో కనీసం యింకా 10 కోట్ల దాకా వస్తుంది ఇది కాకుండా ఇంకా దేశంలో సిమెంటు పరిశ్రమలో గాని ఇతర పరిశ్రమల్లో గాని కొన్ని కోట్లు వస్తాయి మేము కమ్యూనిటీ ప్రాజెక్టుల క్రింద N E S Scheme క్రింద rural development స్కీము క్రింద 37 కోట్లు ఖర్చుపెడుతున్నాము కనీసం కొంత ప్రజల దగ్గరనుంచి వస్తుందని ఆశిస్తున్నాము అదికూడా వస్తే ఇంకా 80 కోట్లు అవుతుంది ఇది కాకుండా సంవత్సరానికి ఎన్నో కొత్త ప్రాజెక్టు స్కీములు ఇదివరకు ప్రభుత్వ పరిపాలనా యంత్రము మీద గాని లేక ప్రజలయొక్క అభివృద్ధికొరకు కలిపి 25 కోట్ల రూపాయిలు ఖర్చుపెడుతున్నాము 5 యేండ్లకు కలిపితే 125 కోట్లు అవుతుంది అందుచేత మొత్తముగా మనకున్నట్లయితే దాదాపు 500 కోట్లు రూపాయిలు అవుతుంది అంతేగాని నేను తగ్గించింది ఏమీ లేదు లేకుంటే ప్రజలు అంతా సూచించిన 500 కోట్లు ఒకే పర్యాయము గాని చేసినట్లయితే

ఇవన్నీ కలపకుండా 750 కోట్లకు పోతుంది ఇంకా పైకి కూడా పోవడానికి అవకాశం వున్నది అది చేయలేము సాధ్యముకాదు అందువల్ల ప్రజలయొక్క అవసరములకు ఈ 500 కోట్ల రూపాయలకు మేము కుదించాము అంటారు ఆ వాదనను కూడా నేను పరిగణనలోకి పెట్టుకొనే ఆలోచించాను అయినప్పటికి ఈ 500 కోట్ల రూపాయలు తీసుకురావలసి వుంటుంది తీసుకురావడానికి సాధ్యము అవుతుంది దీన్ని ప్రభుత్వము ఇస్తుంది? ఎన్నాలు వేయాల్సి వుంటుందా అంటే ఆ విషయాన్ని గురించి ఇప్పుడు చెప్పగాను ఈ మార్గము లేకపోతే సామ్రాజ్యము సాధ్యముకాదు దీనిలో ఇంకా తగ్గించాలా, ఇంకా ఎక్కువ చేయాలా అనే దానికి నేను వాటిని కోటేది ఎక్కడెక్కడ అత్యంత అవసరమో ప్రజలకు ఏ పనులవల్ల ఆర్థికపరిస్థితి బాగుపడుతుందో అని గుర్తించి ఉత్సాహంతో పనులుచేయాలి మరొక 50 కోట్ల రూపాయలు దాకా ప్రణాళికలో పెట్టాల్సి వుంటుంది మన కేంద్ర ప్రభుత్వపు భారీ పరిశ్రమల సంగతి కాకుండానే మన రాష్ట్రములలో ప్రజలను ఉత్సాహపరిచే దానికొరకు ప్రణాళికను 245 కోట్లనుంచి 300 కోట్ల రూపాయలు దాకా పెంచినట్లైతే అది సాధ్యమవుతుంది ఈ పంచవర్ష ప్రణాళికను ఏర్పాటుచేయడంవల్ల వచ్చే సంవత్సరములలో సంవత్సరానికి 5 రూ॥లు చొప్పున, 100 కి 25 వంతుల చొప్పున జాతీయ ఆదాయము పెరగాలి మొదటి పంచవర్ష ప్రణాళిక ఆరంభించేనాటికి జాతీయ ఆదాయము రెట్టింపు కావాలని చెప్పారు ఆ ఆశయము తోటే బయలుదేరాము మొదటి 5 యేండ్లు గడచిపోయింది ఇంకా 20 యేళ్ళు మాత్రమే వున్నది ఇంకా నాల్గు పంచవర్ష ప్రణాళికలలో జాతీయ ఆదాయము రెండు రెట్లు పెరగాలి కుటుంబానికి నెలకు 250 రూపాయలు కనుక వేసుకుంటె, కుటుంబానికి 5 గురు చొప్పున 1250 రూపాయలు జాతీయ ఆదాయము వస్తుంది దానిని 12 నెలకు ఒక కుటుంబానికి చూసినట్లయితే 100 రూపాయలు సగటు ఆదాయము వస్తుంది అయితే మన దేశములో నెలకు రు 100 లు సగటు ఆదాయము వస్తున్నప్పుడు నెలకు మనకు రు 100 లు ఆదాయమువచ్చే కుటుంబాలే లేవు ఎక్కడైనా వుంటే 100 కి 10 కుటుంబాలు మాత్రమే వుండవచ్చు అది కూడా వుంటాయనేది అనుమానమే నెలకు 100 రూ॥లు ఆదాయానికి మించి వస్తుంది అయితే ఈ సగటు ఆదాయము అంతా ఏమి అయింది? ఈ ఆదాయము అంతా ఎవరో 100 కి 4, 5 గురు చేతుల్లో వున్నదన్నమాట మిగిలిన ప్రజానీకము నికృష్టమైన జీవితము జీవిస్తున్నారు అందుచేత వచ్చే జాతీయ ఆదాయము రాబోయే 5 సం॥ల్లో కూడా నూటికి మన ఆదాయములో 11 పాళ్లు అధికాభివృద్ధికోసము ఇతర అభివృద్ధులకోసము పెట్టుబడి చేయాలని చెప్పి తీసుకొన్నా, 100 కి ఇంకా 4 వంతులు ప్రభుత్వముయొక్క కార్యకలాపాలన్నా సాగడానికి కావాలి 100 కి 10 వంతులు ఖచ్చితంగా ప్రజల జీవితస్థాయిని పెంచేదానికి కావాలి ఈ రీతిగా ఎప్పుడో అవసరము వచ్చిన వాడు ఈ 100 కి 10 వంతులు ఎవరికి పోవాలి? అక్కడ సంవత్సరము అంతా ఇదివరకు 100 కి 10 రూ॥లు కావాలా? లేక ఆదాయము తీసుకొన్న వాళ్ళకు, ఇదివరకు నెలకొలది ఆదాయము వచ్చేవాళ్ళ జీవిత స్థాయిని పెంచేదానికి పోవాలా? ఈ ప్రణాళిక ఆశయము తక్కువ జీతాలవచ్చే ప్రజానీకానికి పోయేట్లుచూడవలసివుంది ఈరోజువున్న విపరీతమైన హెచ్చు ధరలు తగ్గించి, ఇదివరకు విపరీతమైన ఆదాయము వచ్చేవాళ్ళను తగ్గించి, కొద్ది సంపాదన వచ్చే వాళ్ళకు వచ్చేట్లు చూచినప్పుడు ఈ ప్రణాళిక నిజమైన ప్రణాళిక అని ప్రజలు ఉత్సాహంతో చూస్తారు ఈ రీతిగా చూచినట్లయితే మరొక 20 యేండ్లకైనా జాతీయ

ఆదాయం పెరుగుతుంది, అని చూచుకున్నప్పుడు ఈ 5 యేండ్లలో దాని అర్థం స్పష్టంగా కనబడుతుంది

ఈరోజు పన్నులు సగటున 100 రూపాయలు ఆదాయముకంటె తక్కువవచ్చే కుటుంబములమీద ప్రత్యేకపన్నులువేయడం న్యాయంకాదు ఈ పన్నులభారము అంతా కూడా నెల 1కి 100/ వచ్చేకుటుంబములకు వదిలేసి మిగిలినవాళ్ళమీద credit పద్ధతి ప్రకారంగ ఎక్కువవచ్చేవారిమీద ఎక్కువపన్ను వేసి ప్రణాళికను పూర్తిచేయాలి అది పూర్తిచేయునంతకాలము పన్నును అందరిమీద సమానముగా వేస్తాము, ఒకటి దాచిపెడతాము అనంతకాలము ప్రజలకు న్యాయము కాదు ప్రజలు ఆ పద్ధతిని స్వీకరించవలసినంత భావ్యముకాదు కనీసము దానికి మొదటిమెట్టుగానైనా పంచవర్ష ప్రణాళికలో పెద్దపెద్ద ఆస్తిపరుల ఆదాయము నకు పరిమితిపెట్టిన బాగుండును 50/- రూపాయలు D A తో కూడా ఒక మంత్రులకు వస్తూంటే పెద్దఉద్యోగస్థునికి 1000/- కన్నా ఎక్కువలేదు పెద్ద factory యజ మానికి 1000/- కంటె ఎక్కువరాకూడదు అనే basis మీద ఆరంభించకపోతే ఇప్పుడు ఉన్న హెచ్చుతగ్గులు అట్లాగేవుంచి క్రొత్తగా వచ్చే ఆదాయములో కనీసము ఈ తక్కువజీతము వచ్చేవారికి కార్మికులకు పని కుటుంబములకు 100/- వచ్చేటట్లుగా చేసేందుకు ఈ plan లో ఆరంభించారా అంటే అదీలేదు ఈ 5 సం॥ల లోపల ఈరోజు 100/- జాతీయఆదాయము పెరుగుటవల్ల 125/ రూపాయలు అవును అని చెప్పుచున్నారు అనగా ఈరోజు 50 రూపాయలు తెచ్చుకున్నవాడు 5 సం॥లకు 62½ రూపాయలు జీతము పెరుగుతుంది ఈరోజు 100/- రూపాయలు సంపాదించుకుంటుంటే 5 సంవత్సరములకు 125/- రూపాయలు కావాలి ప్రతి సంవత్సరముకూడా నాజీతము 5 రూపాయలు పెరుగుతూ ఉన్నది, దీనిని నేను అనుభవిస్తున్నాను, ఇంకా జాతీయ ఆదాయము పెరిగితే నా జీతముకూడా పెరుగుతుంది అని ప్రతివాడు వాంఛిస్తాడు కనుక అటువంటిది ఈ ప్రణాళికలో ఏమైనా ఉన్నదా అంటే అదీలేదు ప్రభుత్వ ఉద్యోగస్థులు 150 రూపాయలకు తక్కువ వచ్చేవారు 70 వేలమంది ఉన్నారు గ్రామోద్యోగస్థులు 10 రూపాయల నుంచి 20 రూపాయలవరకు సంపా దించేవారు 50 వేలమంది ఉన్నారు వివిధ స్థానిక సంస్థలలో పనిచేసేవాళ్ళు 10 వేల మంది ఉన్నారు కాని వీరిలో D A తో కూడా 50% ఆదాయము వచ్చేవారిసంఖ్య హెచ్చుగా నున్నది కాని వీరికి జీతము హెచ్చించడానికి ఈ ప్రణాళికలో ఏమైనా ఉన్నదేమో నని కొన్నచో అటువంటిదేమి లేదు ప్రభుత్వ ఉద్యోగస్థులకు మన Gopala Reddi గారు Pay Commission ప్రకారము యిస్తే 5 కోట్లు రూపా యలు అవుతవని చెప్పారు ఈరోజు 150 రూపాయలువచ్చే ప్రతిఒక్కరికి 20 రూపాయలు పెంచినట్లయిన నేను వేసిన లెక్కల ప్రకారము ఒక 5 కోట్లు ఎక్కువ అవుతుంది 500 కోట్లు ప్రణాళిక వేసినపుడు 25 కోట్లు వీళ్ళకు ప్రత్యేకిస్తే 2 లక్షలమందికి ఎక్కువ జీతములు చేసిన వారౌతారు ఆ విధముగా పెంచినట్లయిన ఈ ప్రణాళిక ఎంతో పునాది అయి ఎంతో ఉత్సాహముగా పనిచేయడానికి పూనుకుంటారు కాని ఆ రీతిగా ఇందులో ఏ మాత్రము సూచించలేదు 15 లక్షల రూపాయలు మాత్రము 75 వేల మంది ఉపా ధ్యాయులకు 5 సంవత్సరముల లోపల పెంచుటకు కేటాయించారు అంటే సంవత్సరము నకు 3 లక్షలు నెలకు 75,000 అనగా మనిషికి 1 రూపాయి పెంచడానికి మాత్రము ఒప్పుకొన్నది 20 రూపాయలు పెంచవలసిన దగ్గర 1 రూపాయ పెంచడం అంటే

(Sri P Sundarayya) [4th August 1955

ఏమి న్యాయము జాతీయ ఆదాయము పెరుగుచున్నది, కాని మాకేమి వచ్చింది, మా ఆదాయము ఏమి పెరిగినది అని వారలు అడిగినప్పుడు ఆశ్చర్య మేమిటి ప్రభుత్వ ఉద్యోగస్థులు ఉపాధ్యాయులను వదిలేసినా 100 కి 40 మందికి భూములులేవు 1952 సంవత్సరము census చూస్తే భూమిలేని వ్యవసాయ కూలీలు భూమిలేని కౌలుదారులు 58 లక్షలమంది ఉన్నారు మిగిలినవారు ఇతరవృత్తులవారు అన్నారు ఇతరవృత్తులు అంటే ఏమిటో నాకర్థము కాలేదు బహుశా గొర్రెలు, గొడ్లు కాసేవారు, తోటపని చేసే వారు, ఇతర యిండ్లలో చాకిరీచేసేవారు వీరంతా ఇతర వృత్తులలో పనిచేసేవారనుకుంటాను ముఖ్యముగా చేనేత పారిశ్రామికులకు, కమ్మరి, కుమ్మరి వాళ్ళకు పూర్తి పని లేదు వ్యవసాయ సమయములో భూమిమీద పనిచేసుకోవడము, దానిమీద వచ్చే దానితో జీవించడము జరుగుచున్నది వృత్తులు తీసి ప్రధానముగా వ్యవసాయముమీద జీవించేవారిని తీసుకొన్నప్పుడు వారు మరొక 84 లక్షలమంది వుంటారు 2 కోట్ల 20 లక్షల జనాభాగల మన ఆంధ్రదేశములో 90 లక్షలమందికి భూమి లేదన్నమాట ఈ భూమి లేనప్పుడు భూసంస్కరణలు గురించిగాని, వారికి పని చూపించుటకుగాని ఏమి చేస్తున్నారు? ఈ ప్రణాళికలో లేదు వెనుకపడినవాళ్ళకు ఉద్యోగము చూపించమన్నప్పుడు మంత్రిగారు సాధ్యపడదని చెప్పవచ్చు అలాంటి పరిస్థితులలో మన ఆంధ్రదేశములో భూసంస్కరణలు వెనువెంటనే తీసుకొనిరానిదే ఈ లక్షలాది జనాభాకు పని చూపించుట సాధ్యము కాదు మనము వాళ్లకు ఏమాత్రమైనా జీతములు పెంచనిదే మన పరిశ్రమలలో తయారైన వస్తువులుకూడా వీరు కొనుక్కొనేటందుకు సాధ్యముకాదు. భూసంస్కరణలు త్వరలోనే తెస్తాము అని మంత్రిగారు చెప్పుచున్నారు కాని నిన్ననే మా సభ్యుడు సూచించాడు కాని ఉత్పత్తి కొరవడకుండా భూసంస్కరణలు తెస్తాము అందుచేత భూఖండములు పెద్దవిగా ఉండును భూఖండములకు ceiling పెట్టేటప్పుడు జాగ్రతగా ఉంటాము, ఒకరిభూమి ఇంకొకరికి పంచబోము అన్నప్పుడు భూసంస్కరణలు అంటే అర్థమేలేదు ఎవరికీ భూమిలేనప్పుడు ఈసమస్య ఎప్పటికీ పరిష్కారముకాదు అందుచేత మామూలుగా 20 ఎకరములు మాగాణీభూమి లేదా 60 ఎకరములు మెట్ట ఆ నిష్పత్తిలో మనము తీసుకున్నప్పుడు 1 ఎకరము మాగాణి 3 ఎకరములు మెట్ట ప్రతివారికి పంచడానికి వీలుంటుంది నేనీమాట చెప్పినప్పుడు మంత్రిగారు నవ్వుచున్నారు గుడివాడ తాలూకాలో, అమలాపురం, రాజోలు మొదలగుచోట్ల జనాభా ఎక్కువగాఉండి రెండుపంటలు పండేచోట్ల ఎకరము ఇచ్చుటకు వీలులేకపోతే ½ ఎకరము ఇచ్చినా అక్కడి ధరలకు అది సరిపోతుంది నేను ముఖ్యముగా కోరునది భూసంస్కరణలు అమలులోకి వచ్చేవరకు ఇప్పుడు సాగుచేసుకుంటున్న రైతులను తొలగించవద్దు, కనీసము భూసంస్కరణల స్వరూపము చూచేంతవరకైన 2, 3 సం॥ల నుంచి సాగుచేసుకొంటున్న రైతులను తొలగించవద్దు తరువాత factory లలో పనిచేసే కార్మికుల జీతములు పెంచుటకొరకు ఇందులో ఏమీలేదు కనీసవేతనం రోజుకు 10 అణాలు ప్రభుత్వం నిర్ణయించింది కాని ఆ జీతములు చాలవని ఆశేషప్రజానీకము అడుగుచున్నప్పుడు సమాధానము ఏమిటి తరువాత నిరుద్యోగమును పోగొట్టుటకు ఈ ప్రణాళిక ఆశయము 1 కోటి 10 లక్షలమందికి ఉద్యోగము చూపించుట అన్నారు కాని మన ఆంధ్రలో లక్షలమందికి ఉద్యోగాలు కల్పిస్తాము అని 74 వ పేజీలో ఒక జాబితా యిచ్చారు ఈ వివరములు అన్నిటిలోకి వెళ్ళిన కొన్నికొన్ని చిక్కులు ఉన్నవి Co-operation లో 62 వేలమంది skilled workers ఉన్నారు

ఉన్నారు అంటే clerks 2400 గానూ technical గా 1050 మందిపోనూ, ఇంకా 83 వేలమంది skilled workers ఉన్నారు అని చెప్పారు కాని ఈ అంకెలు సరి అయినవి అవునో కాదో నా కిష్టము కావవములేదు

వాళ్లు పొరపాటున unskilled అనబోయి skilled అని చెప్పారు ఆదేశకంగా education లో clerks క్రింద 10,830 మంది technical చదువుచెప్పే వాళ్ళు 850 మంది అని ఉన్నది అది కూడా అచ్చు తప్పు అనుకుంటాను 350 అటుండ బోయి 10 వేలు యిటు చేశారనుకుంటాను నేను వేసిన లెక్కలను బట్టి 7 లక్షల మందిలో 3 లక్షల మంది ఉప వృత్తులు ఉద్యోగాలయితేనేం, యింకో 3 లక్షల మందికి unskilled నైపుణ్యంలేని, పని దొరుకుతుంది ఇలాగే ఒక లక్షమంది మాత్రమే technical skill గలవారు పని చేస్తున్నారు ఆంధ్ర దేశంలో జనాభా సంవత్సరానికి 1¼% చొప్పున పెరుగుతూ వచ్చిన లెక్కల ప్రకారం చూచుకున్నట్లయితే ఈ 5 ఏండ్ల లోపున మరొక 6,52,000 జనాభా పెరుగుతుంది, 1½ లక్షల జనాభా దాకా పెరుగుతుంది ఇందులో 14 సంవత్సరాల నుంచి 54 వయస్సు ఉన్నటువంటివారు సగానికి సగం వేసుకున్నప్పుడు 6 లక్షల మంది ఉద్యోగం కావలసి నటువంటి వాళ్ళుంటారు ప్రభుత్వం చూపించే ఉద్యోగం 7 లక్షల మందికి మాత్రమే వస్తుంది ఒక లక్ష అదనంగా చూపించాం అని సంతృప్తి పడవచ్చు కాని యీ రోజున ఆంధ్ర దేశంలోవున్న 2¼ కోట్ల జనాభాలో లేక 1960 నాటికి 2 కోట్ల 30 లక్షల జనాభాలో కోటి 20 లక్షలమంది 14 నుంచి 54 సంవత్సరాల వయస్సుగలవారు వుంటారు ఇందులో లెక్కల ప్రకారంచూస్తే 60 లక్షలమంది మాత్రమే స్వయంపోషకంగా వుంటారు పూర్తిగా పని వుండనికాదు ఏదోరీతిగా సంతృప్తిపడేవారు 60 లక్షలమంది ఉంటారు కాస్తో కూస్తో సంపాదించుకుంటూ యితరులమీద ఆధారపడేవారు 15 లక్షలమంది ఉంటారు పూర్తిగా నిరుద్యోగులుగా వున్నటువంటివారు 48 లక్షలమంది ఉంటారు అంటే వయస్సులోవుండి పనిలేక యితరులమీద పూర్తిగా ఆధారపడేవారు 45 లక్షల మంది వున్నారు అందుచేత ఈ 45 లక్షలమందికి ఉద్యోగాలు ఎప్పుడిస్తారు? వాళ్ళకు లేనేలేదా? ఇకను వాళ్ళ జీవితమంతా యితరులకంగా మలసుల మాడిపోవలసినదేనా? సంవత్సరానికి లక్ష మందికి అదనంగా పని చూపించ గలుగుతుందని అనుకుంటే 45 లక్షల మందికి మరొక 45 ఏండ్లకుగాని పనులు చూపించలేరన్నమాట! ఈరీతిగా నిరుద్యోగం వున్నప్పుడు కర్మ సిద్ధాంతంతో తృప్తిపడివుంటే ముందుకు పోవడానికి కష్టం అవుతుంది పార్లమెంటులో నిరుద్యోగ సమస్యమీద చర్చ జరుగు తున్నప్పుడు దేశముఖ్ 10 ఏండ్లలోపున నిరుద్యోగాన్ని పూర్తిగా తొలగిస్తారని 1953 మార్చిలో చెప్పారు అంటే 1963 నాటికి నిరుద్యోగం పూర్తిగా తొలగిపోతుందన్నారు లెక్కల ప్రకారం 1968 నాటికి కూడకూడా మరల యీ కర్తవ్యం అతనుకు పూర్తిచేసే పద్ధతి ఏమీలేదు పోనీ నిరుద్యోగులకు ఏదయినా కొంత పనులు చూపించి నెలకు కనీస జీతాలైనాయిచ్చి పనులు ఏదో ఒకటి కల్పించి నెలకు 50 రూపాయలైనా నమ్మకంగా చూపించారా అంటే లేదంటారు వ్యవసాయకూలీల జీతాలు చూస్తే సంవత్స రానికి 400 సగటునచూస్తే లేదనిచెప్పి ప్రభుత్వం ప్రకటించిన రిపోర్టులోనున్నది నెలకు 30 రూపాయల చొప్పున వస్తున్నదన్నమాట అందుచేత యీరకంగాచూస్తే ప్రజల మొదటి గీటు రాయిలో ఈ Plan కూడా నిష్ప్రయోజనం అవుతుంది అంటే

దాని అర్థంయేమిటి? వారియొక్క జీవితస్థాయి పెరగలేదు జాతీయఆదాయం మాత్రము నాలుగోవంతు పెరిగింది కాని జీవితస్థాయి మాత్రము ఎక్కడున్నావే గొంగళీఅంటే ఎక్కడవేశావో అక్కడేవున్నా ష్టట్లువున్నది మనపరిస్థితి

The Hon Sri K VENKATA RAO — అదినడవలేనిస్థితిలో వున్నది

Sri P SUNDARAYYA — యీ ప్రణాళిక కూడా నడవలేని స్థితిలో నడుస్తున్నది ఈరోజు చాలపట్టుకు Project లు వచ్చాయి, ఎక్కువ పంటలు పండిస్తున్నాయి అంటె కొనేవాళ్ళు లేకపోతున్నారు, నిజమేకాబోలునని కాస్త లెక్కలు తీశాను మనజనాభా 2 కోట్ల 80 లక్షలు క్షైలురేషను తీసుకున్నా పూర్వం 20 Ounces యిచ్చేవారు, కైలువారు కాజేసినావచ్చే 16 Ounces బియ్యం 4 Ounces పప్పు తీసుకొన్నట్లయితే, 37½ లక్షలటోన్లు బియ్యంగాని, జొన్నలు గాని, కావలసివుంటుంది 10 లక్షలు పప్పు ధాన్యాలుకావాలి ఈరెండూ కలిపితే 47½ లక్షల టన్నుల ధాన్యం కావాలి ప్రభుత్వంవారు 52½ లక్షల టన్నులు పండించుతున్నాం కావలసిన దానికంటె ఎక్కువ అన్నారు దానితోపాటు 2 ఔన్సుల చక్కెర ప్రతి మనుష్యునికి కావాలి అంటే దాదాపు 4 లక్షల 8 టన్నుల చక్కెర కావాలి ఆంధ్రదేశంలో ఒక లక్ష టన్నులు చక్కెర తయారవుతుంది బెల్లం లెక్కలు నాదగ్గర లేవు మిగిలినదంతా బెల్లం తిందాం అంటే నాకేమీ అభ్యంతరంలేదు బెల్లంలో సమృద్ధిగా వున్నాంఅంటే ఒప్పుకుంటాను నాదగ్గర లెక్కలు లేవు కాని 8 ounces చేపలు మాంసంగాని లేకపోతే 16 ounces, 20 ounces పాలుగాని రెండింట్లో ఏదో ఒకటి తినాలి మామూలుగా 2600 కేలరీల ఉష్ణాన్ని పొందడానికోసము మన ఆంధ్రదేశంలో చేపలు, మాంసం అంతాకలిపి లెక్కలు తీసుకున్నట్లయితే 2 లక్షల టన్నులకన్నా లేదు పాలు చూసుకుంటే అది యింకో 2 లక్షల టన్నుల కంటె ఎక్కువవుండే పరిస్థితిలేదు ఈరకంగా తీసుకొన్నా కావలసిన దాంట్లో మనకున్నది 8 ounces దొరుకుతుంది అనుకున్నా 4 ounces లోటుగానే వున్నది లోటు అయినది దేంట్లో భర్తీ చేసుకోవలసి వున్నది? బియ్యంతినో, జొన్నలు తినో భర్తీ చేసుకుంటాడు మనిషి యింకోరీతిగా సాధ్యం కాదు కనుక అందుచేత ఈ 2 కోట్ల 80 లక్షల జనాభాకు మనం పండించే పంట కనీసం తిండి తినే దానికి కైలురేషనుకన్నా కాస్త తక్కువగానే తింటూ జీవించడానికి మాత్రమే సరిపోతుందిగాని విచ్చలవిడిగా విదేశాలకు పంపించడానికి గాని యింకా కరువుకాటకాలతో బాధపడుతున్న దేశాలను ఆదుకోవాలంటే ఒక పిడికెడు తగ్గించుకొని తింటేనేగాని సాధ్యంకాదు విపరీతంగా పంటపండుతున్నది అని చెప్పే సమయం కాదిది ఐతే యింత పండిస్తున్నాం ప్రజలు ఒకప్రక్కన మొన్న శాసన సభ్యులు వేములకూర్మయ్యగారు చెప్పారు— ఆంధ్రదేశంలో 50 లక్షలమంది ఒకపూట తిండితో జీవిస్తున్న సంగతి మంత్రిగారికి తెలుసునా అనిఅడిగారు

The Hon Sri K VENKATA RAO — తెలుసును

Sri P SUNDARAYYA —గ్రామాలలో, పట్టణాలలో కాస్తోకూస్తో ప్రజలతో సంబంధంవున్న ప్రతివారు అంగీకరిస్తారు ఆంధ్రదేశంలో పంటలుపండుచున్నా ఒకప్రక్కన ఒకపూట తిండితిని రానురాను ఆ తిండికూడా లేనటువంటి ప్రజా

4th August 1955] (Sri P Sundarayya)

సీకానికి అవసరమైన ఎంతనూలయినా అందించడానికి ప్రభుత్వం యేమి ఏర్పాటు చేస్తున్నదో యీ ప్రణాళికలో యేమీ కన్పించడంలేదు భోజనంఅయినది ఇక గుడ్డలుతీసుకుందాము యుద్ధకాలం ముందు మనదేశంలో 15, 16 గజాలు సగటున తీసుకుంటున్నాం పంచవర్ష ప్రణాళికలో 18 గజాలయినా కనీసం వుండాలన్నారు విదేశాల ఎగుమతిపోను 18గజాలు కావాలన్నారు ఎగుమతికాకపోయినా, 20 గజాలు ప్రకారం ఉపయోగించుకుంటే 40 కోట్లగజాలు మనకు కావాలి ఇక్కడ మనకు మిల్లులు లేవు చేనేత మగ్గాలమీద ఆధారపడుతున్నాం 8 లక్షలమందికి చేనేతమగ్గాలున్నాయి సగటున 40 వ నంబరు 8 గజాలు 60 వ నంబరు 6 గజాలు రోజుకు నేస్తారు కనుక సగటున 7 గజాలు తీసుకుంటే 300 రోజులు పనిచేస్తుందంటే 60 కోట్ల గజాలు తయారు చేయవచ్చు ఎంత తయారవుతున్నదో తెలియదు 4 కోట్ల bales అన్నారు బేలుకు 1500 గజాలుంటే 6 వేలకోట్లగజాలు తయారవుతుందనుకోవాలి 800 కోట్ల చేనేత మగ్గాలన్నారు ఇది అచ్చు తప్పుకావచ్చుననుకుంటూ చూస్తున్నాను వెనుకకు పెట్టుకుంటే సత్యానికి దూరంగా వుండదు 4 కోట్ల 7 లక్షల బేళ్ళు అని మాలెక్క బేలుకు 1500 గజాలైతే 6000 కోట్ల decimal point అని నాకు చూపించారు చేనేత మగ్గాలద్వారా 60 కోట్లగజాలు సాధ్యమవుతుంది అంటే 4 కోట్లగజాలు తయారు చేస్తారన్నమాట అంటే దాని అర్థమేమిటి ఎంతదారుణమైన పరిస్థితిలో చూడండి మనకు మూడు లక్షల చేనేతమగ్గాలు వుండటము వాండ్లకు 60 కోట్లగుడ్డ తయారుచేసేశక్తి వుండడమూ మన ప్రణాళికయందు నాలుగుకోట్లు మాత్రమే గుడ్డ తయారుచేస్తామంటున్నాము కాకుంటే ఆ లెక్కలలో కొంచెము పొరపాటువుంటే చూడవలసియున్నది అంటే ఎంతమందికి మీరు ఉద్యోగము యిస్తారు? చేనేత పారిశ్రామికులకు ఏవిధంగా పనికలిగిస్తారని చూచుకొన్నప్పుడు ఇది ప్రణాళికేనా అని అనిపిస్తుంది ఎందుకంటే సంవత్సరానికి రోజుకు ఏడుగజాలచొప్పున 3 వందల రోజులకు 2 వేల గజాలచొప్పున 3 లక్షల మగ్గాలు 2 వేల గజాలచొప్పున వేసుకున్నట్లయితే 60 కోట్లు సరియైనసంఖ్య అనుకుంటాను అందుచేత 60 కోట్లు తయారుచేసే దగ్గర 4 కోట్లకు మేము దానిలో అవకాశము కల్పించామంటే యీరోజువున్న పరిస్థితికన్న వెనుకకు పోతున్నామేమోనని నాకు అనుమానము కలుగుతుంది ఈరోజు మంత్రిగారు చెప్పారు— మూడవవంతు Co operative Societies లో వుండాలి రెండుభాగాలైనా బయటవుండాలని యీ బయట వున్న వాండ్లంతా nasty weavers గా వున్నారు కాబట్టి వాండ్లకు గుడ్డఅమ్ముడు పోయినపుడే వాండ్లకు పనిచూపుతారు లేకుంటే లేదు ఇందాక సత్యనారాయణగారు మాట్లాడుతూ Co operative వాండ్లస్థితి అంతకన్నా అధ్వాన్నముగావుంది, బయటవున్న వారికి రోజుకు 12 గంటలచొప్పున 20 రోజులు కష్టపడి పనిచేసుకుంటే 20 రూపాయలు గిట్టుబాటుకావటుంటే యీ Co-operative Societies లో వున్నవారికి 10 రూపాయలకన్నా ఎక్కువ గిట్టుబాటు కావడములేదన్నారు చేనేత పరిశ్రమ కోసము Co-operative Societies అంటున్నాము ప్రధానముగా 36 లక్షలమంది చేనేత పారిశ్రామికులువున్నటువంటి మనఆంధ్రదేశములో యింకా వాండ్లకు పూర్తిగా పనికూడా చూపించనటువంటి ప్రణాళికతో ఇక ఎంతకాలము బాధపడుతూ వుండాలో ఆలోచించవలసియున్నది తర్వాత కుటీరపరిశ్రమల గురించి నేను ఎక్కువ మాట్లాడ తలచుకోలేదు కాని కుటీరపరిశ్రమలుఅని పేరుపెట్టి ఏదో వుద్యోగము వస్తుందని ఎక్కువ చెప్పాలు కుట్టి

స్తాము ఎక్కువ తోర్లు ఋప్పించవము చేస్తాము ఎక్కువ చాపలు అల్లిస్తాము ఎక్కువ కుర్చీలు అల్లు చేయిస్తామంటున్నారు అది బాగునే వున్నది చేర్పిస్తారు చేయిస్తారు కాని కొనేదానికోసము ఏమి ఏర్పాటులు చేసినారు? వాటిని ప్రజలు కొనడానికి ప్రజల స్థాయిని పెంచబోతున్నారా? అది లేకుండా ఇవన్నీ యేమి అభివృద్ధి చేస్తామంటే అది కాగితము మీద కళ్లు తుడిచే ప్రణాళికగా మాత్రమే వుంటుంది కాని యింకొకటేమి కాదు. మీరు కుటీర పరిశ్రమల ద్వారానే అంతా చేయిస్తామంటే యీ నాడు భారీ పరిశ్రమలన్నిటిని ఇముడ్చుకోలేని పరిస్థితిలో వుంటే మాకు ఎటువంటి అభ్యంతరము లేదు. కుటీర పరిశ్రమలలో మీరు పని చూపించడానికి పూనుకోండి కాని కుటీర పరిశ్రమలలో వాళ్లు తయారుచేసిన వస్తువులను అమ్ముడుపోయేటట్టు ప్రభుత్వము బాధ్యత తీసికొని ఏదో మేము Market of Societies పెట్టుతాము అంటే చాలదు అవి అమ్ముడు పోనపుడు ఏమి చేస్తారు? ప్రభుత్వము వాటిని కొని వినియోగము చేయడానికి మార్చుతుంది కావలసినవారికంతా పంచి పెట్టాలి. రెండవది ఇండ్లవసతిని గురించి మనదేశములో ఇండ్లవసతిని గురించి పెద్ద కార్యక్రమము లేదు ప్రభుత్వానికి పోని ఎంతదేశముకాపట్టి ఇండ్లు అవసరము లేవు అని లేకుంటే ఎల్లాగో చెట్లక్రింద నివసిస్తారను కొన్నా మొత్తముమీద ప్రభుత్వము చూపించేది ఏమిటి? హరిజనులకు ఇండ్లు చూపించే విధానానికి 63 లక్షల రూపాయలు 5 ఏండ్లలో ఖర్చుపెట్టుతాము అన్నారు లెక్కవేసి చూచాను 160 గజాల చొప్పున మూడు సెంట్లు మాగాణి ప్రాంతములోగాని 5 సెంట్లు మెట్ట ప్రాంతములో కాని ఇచ్చినట్లయితే ఎకరము సగటున వేయి రూపాయలు వుండవచ్చును ఆ ప్రకారము ఆరువేల మూడు వందల ఎకరాలు ఇండ్ల స్థలాల కోసము సేకరింపగలము. ఒకలక్ష 50 వేల కుటుంబాలకు ఇండ్లవసతి చూపించవచ్చును కాని హరిజన కుటుంబాలు గనక చూచినట్లయితే దాదాపు ఏడెనిమిది లక్షల కుటుంబాల దాకానో వున్నాయి. ఉన్నప్పుడు ఒక లక్ష 50 వేల కుటుంబాలకు మాత్రమే 5 ఏండ్లకు చూపించితే ఒకవేళ అదన్నీ కూడా అములులో పెట్టగల్గినప్పటికి కూడాను మిగిలిన 5 లక్షల కుటుంబాలకు మరి 5×5=25 ఏండ్లదాకా ఇండ్లవసతి కోసము ఖర్చుపెట్టవలసి వుంటుంది హరిజన మురికికూపాల దగ్గర వెళ్ళి చూచినపుడు అవి మురుగుకాలువలు తప్ప మరేమి కాదు. పశువులకు అంతకన్న కూడా శుభ్రముగా యింగ్లాండులో కట్టుతున్నారు అంతకన్నా అధ్వాన్నమైన స్థితిలో వున్నారని మనకందరికి తెలిసినప్పటికి కూడా ఇండ్లవసతిని గురించి వెనువెంటనే చర్య తీసుకోనేదానికి యీ ప్రణాళికలో చూపించకపోతే లాభములేదు తర్వాత ఇండ్లు కట్టుకునేదాని కోసము 5 వందలదాకా అప్పుగనూ సగము గ్రాంటుగనూ యిస్తాము మిగిలిన 5 వందలతో వాండ్లు ఇండ్లు కట్టుకుంటారంటే, అట్లయితే ఎంతమందికి ఇస్తారు? 28 వేల కుటుంబాలకు మాత్రము ఇవ్వగలరు 5 ఏండ్లలో అంతేనా? దాదాపు 6,7 లక్షల కుటుంబాలువున్నపుడు పోని 26 వేల కుటుంబాలకు మాత్రమైనా ఇండ్లవసతి కలుగజేస్తాము, లేకపోతే పట్టణాలలో వున్నవారికి గ్రామాలలో వున్న ఇతరులకు సహాయము చేసేదానికోసము కోటి 40 లక్షల రూపాయలు ఖర్చుపెట్టబోతున్నాము అన్నారు ఐతే ఎన్ని ఇండ్లకోసము ఖర్చుపెట్టబోతున్నారంటే 1980 ఇండ్లకు అంటే ఇంటికి ఏడువేలచొప్పున మీరెక్కడ అప్పు యిస్తారన్నమాట ఇందుకని Co operative Societies సగము నీవు పెట్టుకో సగము మేము యిస్తామనే ప్రకారంగా తీసుకున్నట్లయితే 7 వేలు అప్పుయిస్తే 1 వేలు స్వంతముగా పెట్టుకోవాలి అంటే 16 వేలు పెట్టి ఇల్లు కట్టుకొనపోయేటటువంటి వాండ్లకు

యీ పథకము లాభమౌతుందన్నమాట Urban Co-operative Societies అంటే పెద్దపెద్దవాండ్లకు ఉన్నటువంటివి వెనుకబడిన జాతులవారు హరిజనులందరికీ గాక కోటి 40 లక్షలరూపాయలతో 28 వేల కుటుంబాలకు మేము యిస్తున్నాము 5 వంతులచొప్పున అంటే ఇండ్ల కార్యక్రమాన్ని గురించి తగిన ప్రణాళికలు వున్నాయా అంటే లేవు ఇక ఇవి అయిన తరువాత ప్రజలకు కావలసింది ఏమిటి? విద్య, జ్ఞానములేనిదే వారు ముందుకు పోలేరు 1960 నాటికి 14 సంవత్సరముల వయస్సు వచ్చినవాండ్లందరికీ కూడా ఉచితముగా విద్యచెప్పుతామనిచెప్పి ప్రభుత్వము చెప్పింది Constitution లో direction యిచ్చారు కాని మన ఆర్థికపరిస్థితినిబట్టి ఆలస్యమౌతుందన్నారు ఒప్పుకుంటాను ఇంగ్లీషుప్రభుత్వం మన దేశాన్ని బానిసదేశంగా పెట్టింది కాబట్టి 10 ఏండ్లలోపలనే తలక్రిందు చేయగలరని ఎవరు అనుకోవడములేదు 1960 నాటికి చేయలేకపోయినా 1970 నాటికైనా చేయడానికి పూనుకోలేమకదా! ప్రణాళిక మొదలుపెట్టి 5 ఏండ్లయినది 2వ ప్రణాళికను ప్రారంభించబోతున్నాము పోని 3-4వ ప్రణాళికలోనైనా 1970 నాటికైనా యీ ఆశయాన్ని సాధించే దానికోసమైనా వుండాలి యీ కార్యక్రమము యీరకముగా ఈ ప్రణాళికలో యీ ఆశయాన్ని సాధించేదానికోసము మార్గము మొదటి మెట్టుగా వుందా అంటే లేదు. 6 నుండి 11 సంవత్సరాలవరకు వుండేవారికి 100 కి 75 చొప్పున చేస్తామని చెప్పారు 6 నుండి 11 సంవత్సరాలవరకు అన్నదానితో నేను కొంతవరకు భేదిస్తున్నాను మన రాష్ట్రములో 5 ఏండ్లయిన తర్వాత వెంటనే చదివించడమనేది మన హిందూ సాంప్రదాయమనుకోండి నాకుకూడా 5 ఏండ్లయిన తర్వాత ఎలనంతముగా అక్షరాభ్యాసము మొదలుపెట్టారు ఆరీతిగా 5 నుండి 11 సంవత్సరములవరకు చేసి 6 ఏండ్లు చేయవలసినప్పుడు 1955 లో 33 లక్షలమంది ఆ వయస్సులో వున్నారు 1960 నాటికి 35 లక్షలమంది వౌతారు ఈరోజు 16 లక్షల 30 వేలమందికి మాత్రమే మనము పాఠశాలలలో వసతి చూపుతున్నామంటే 100 కి 50 మందికి మాత్రమే ప్రభుత్వము చూపిస్తున్నదిగాని 100 కి 63 మందికి కాదు 1960 నాటికి 19 లక్షల 50 మందికిమాత్రమే యీ Primary Education చెప్పుతామని అంటే 100 కి 56 మందికి మాత్రమే చెప్పుతారు 100 కి 67 మందికి 6 నుండి 11 సంవత్సరముల వరకైతే, 5 నుండి 11 వరకు అయితే 100 కి 56 మందికి మాత్రమే చదువు చెప్పుతారు కనీసము కేంద్రప్రభుత్వము యిచ్చిన ఆదేశము ప్రకారము 100 కి 75 చొప్పున చేయాలంటేకూడా దానిని ఇప్పుడు అసలు జరుపటము లేదన్నమాట అంటే 100 కి 75 చొప్పున కావాలంటే 22 లక్షల 50 వేలమంది విద్యార్థులకు వసతులు కల్పించాలి అంటే ఇంకా మూడులక్షలమంది విద్యార్థులకు అదనముగా వసతి కల్పించవలసివస్తుంది 11 నుంచి 14 సంవత్సరములవరకు లక్ష 62 వేల మందికి మాత్రమే మేము 1960 నాటికి వసతి చూపించగలమన్నారు అంటే దాదాపు 100-కి 10 మందికి మాత్రమే మేము చదువు చెప్పుతాము అంటున్నారు కేంద్రప్రభుత్వము పంపిన Education target లో ఏముంది? 11-14 వయస్సువాండ్లకు 100-కి 30 కనుక ఎక్కువచేస్తే కనీసము 1965 నాటికైనా 1985 కు కాకపోతే 1970 నాటికైనయీ 11-14 సంవత్సరాలవాండ్లకు మేము చదువుచెప్పగలమన్నారు కాని ఆంధ్రదేశములో 11-14 సంవత్సరములవారికి 100 కి 10 మందికి మాత్రమే మేము చదువు చెపగలము అన్నారు అంటే 1970 నాటికైనా చేయలేరన్నమాట 100 కి 30 మంది కాకుండా 25 చొప్పునైనాచేసిన ఇంకొక నాలుగు లక్షల 30

వేల మందికి అదనముగా ప్రభుత్వము యిచ్చిన target క్రింద చదువు చెప్పవలసి వుంటు ది

14 నుంచి 17 వరకూ వయస్సుగల Higher Secondary Schools వాళ్ళెంద రీని చూస్తే 100 కి 7 మంది చొప్పున చదువు చెబుతున్నారు 100 కి 10 అనే దృష్టిలో చూచుకున్నా ఇంకో 60 వేలమందికి అదనంగా పాఠశాలవసతులు ఏర్పాటు చేయవచ్చు మీరు చేయవలచుకున్న దానికన్న ఇంకో 50 వేలమందికి చేయవచ్చును ఈరీతిగా చేస్తే 1970 నాటికి 14 సంవత్సరాలలోపున ఉన్నవారికి చదువు చెప్పడానికి సాధ్యమౌతుంది పోనీ Constitution చెప్పింది 10 ఏళ్ళకుదువు అనుకుతాం అంటారా? ఇట్లా 1960 కి 10, 1965కి 20, 1975 కి 30 ఈరకంగా పోతే 20 వ శతాబ్దం గడవనిదే మీరు ఈ 14 సంవత్సరాల లోపువారికి చెప్పగలరా అని అడుగుతున్నాను అంతేకాదు ఈ రోజున 71 వేలమంది ఉపాధ్యాయులున్నారు రేపు ఏమిటన్నట్లయితే నేనుచెప్పిన వీళ్ళందరికీ, ఈ percentage చొప్పున ఐతే, 95 వేలమంది ఉపాధ్యాయులు కావాలి 20 వేలమంది teachers అదనంగా కావలసియుంటుంది ఇప్పుడున్న teachers కు 20 రూపాయలచొప్పున జీతం అదనంచేసి క్రొత్తగా వచ్చినవాళ్ళకు 75 రూపాయల చొప్పున కనీసజీతాలు ఏర్పాటుచేస్తే 20కోట్లరూపాయలుఅదనంగా education కోసం ఖర్చుపెట్టాలి ఇదిగాక 14 సంవత్సరాల వయస్సువారికి ఉచితంగా చదువుచెప్పేదానికి ఇంకొక 7½ కోట్లు ఈ హరిజనులకూ, వెనుకపడ్డజాతులందరికీ hostels లో ఉచితంగా Mid day Meals గాని, ఇంకొరకంగా సౌకర్యాలు కలుగజేయుటకుగాని యింకో 7½ కోట్లుఅవసరముకున్నట్లయితే ఇప్పుడుమీరుప్రణాళిక లో సూచించిన 12½కోట్లుగాక మరొక 20 కోట్ల రూపాయలు అదనంగా Education కు చూపిస్తేగాని కేంద్రప్రభుత్వం Education విషయమై ఇచ్చిన ఆదేశాన్ని మీరు నెరవేర్చగలరు కేంద్రప్రభుత్వం విద్యాశాఖ ఉపాధ్యాయులకు ఒక scale ఉండాలనిచెబితే దానికి 9 కోట్లరూపాయలు అదనంగా అవుతుంది కాబట్టి మేము దాన్ని అమలుజరపలేం కాబట్టి 47 లక్షల రూపాయలుమాత్రమే కేటాయిస్తున్నామని చెప్పడం ఏరీతిగాకూ న్యాయంకాదు ఇంక Hospitals సంగతి తీసుకున్నప్పుడు ఈరోజు 10 వేల జనాభాకు ఒక Health centre, అది Dispensary అవండి, లేక Hospital అవండి 10 వేలకూ ఒక కేంద్రం చొప్పున ఐనట్లయితే 2800కేంద్రాలు కావాలి కాని అవి ప్రభుత్వం ఏడువందలో, ఎనిమిది వందలో అంటున్నది ఒక పేజీలో180 Health కేంద్రాలనిఉంది ఇంకో చోట 248 అని ఉంది అందుచేత 248 అనుకున్నా, 800 కన్న ఎక్కువకేంద్రాలు కావు అందుచేత 1960 నాటికి 1200 కేంద్రాలు తెరవగల్గితే తరువాత 1965 కో 1970 కో మిగిలిన 2400 చేసుకునేదానికి ఉంటుంది ఆరీతిగా చేసుకున్నా ఇప్పుడు మీరు తెరవదలచుకున్నవి చాలవు ఇంకో నాలుగువందలేనా అదనంగా పెట్టవలసియుంటుంది[2] సరే దాదులు Doctor లనిగురించి నేను యిదివరకే Public Health Medical ని గురించి చెప్పినప్పుడుచెప్పాను ఆయుర్వేదవైద్యులు కానివ్వండి, యునానీ వైద్యులు కానివ్వండి హోమియోపతి వైద్యులు కానివ్వండి ఈ రోజు గ్రామాలలో ఏదోరకం వైద్యం చేసేవారికి వాళ్ళఇష్టంవచ్చినట్లు వైద్యంచేసేబదులు వారికున్న అనుభవంతోపాటు ఇంకొక 6 నెలలపాటో, సంవత్సరంపాటో కొంత తరిఫీదు ఇచ్చి ఏదో ఒక రకమైన వైద్యసదు పాయంఅయినా గ్రామాలలో చేయుటానికి మీరు పూనుకోకుండా కేవలంఏళ్ళు పూర్తి చదువు చదువుకున్న Doctor ల చేతనే వైద్యసహాయం చేయిస్తామంటె ఇంకో 50

ఏళ్ళకైనా మన ప్రజలకు నిజమైన వైద్యసహాయం ఉండనేఉండదు ఇట్లా పోతూనే ఉంటుంది అందుచేత దాన్ని గురించి ఈ సదుపాయాలు చేయమని నేను ఇదివరకే చెప్పాను కనీసం ఒక సంగతిమాత్రం చెబుతాను మూడువేలమంది జనాభాకు ఒకదాది అనగా ఒక మంత్రసాని కావాలి ఈ రకంగా ఆంధ్రదేశానికి దాదాపు 8 వేలమందికి పైగా మంత్రసానులు కావాలి ఇప్పుడున్నదంతా మంత్రసానులు, నర్సులు వీరిని ఇద్దరినీ కలుపుకున్నా మూడువేలమందికన్న ఎక్కువలేరు జనాభా లెక్కలనుబట్టి ప్రభుత్వం చెప్పింది 5 ఏళ్ళలోపున 1800 దాదులను, వారికి మంత్రసానితనం నేర్పుతారో లేదో, తయారుచేస్తామన్నారు ఆక్సిలియరీ నర్సులు and midwives ను 90 మందినిమాత్రమే తయారుచేస్తామన్నారు మిగిలిన Hospitals కు సంబంధించిన 475 మంది nurses నాలుగేళ్ళ course లో మీరు తయారుచేస్తేచేయండి నాకేమీ అభ్యంతరంలేదు కాని ప్రతి గ్రామానికి కనీసం 3 వేల మంది జనాభాకు దాదులను మంత్రసానులను మీరు ఏర్పాటు చేయడాన్ని గురించి ఇందులో ఏమీ తెలపలేదు దానికి 6 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారు ఐదుఏళ్ళకీ ఇది ఏ రీతిగా న్యాయమో ఏ రీతిగా మన సంతానంయొక్క అభివృద్ధికోసంగాని, వారి రక్షణకోసంగాని స్త్రీలయొక్క ఆరోగ్య రక్షణకోసం గాని ఏ రీతిగా ప్రభుత్వం కృషి చేస్తోందో అర్థం కావడంలేదు తరువాత గ్రామ సీమలలో నీటి సరఫరా కోసం, ప్రభుత్వం అన్నింటికన్న మొదటి ప్రయారిటీ ఇవ్వవలసి యుంటుంది తరువాత పట్టణ ప్రాంతాలలో నీటి సౌకర్యం కోసం drainage కోసం అదే కాకుండా గ్రామ సీమలలో మురుగుదొడ్లులేక చాలా బాధపడుతున్నారు ఇంక మాగాణి ప్రదేశాలలో ఈబాధ చెప్పనలవిలేదు ఈ ప్రదేశాలలో మురుగుదొడ్లు Sanitation ను గురించి ఎక్కువశ్రద్ధ తీసుకోవలసి యుంటుంది దానికోసం Community development projects ఉన్నా యంటున్నారు 27 కోట్ల రూపాయలు కేంద్రంనుంచి రానివ్వండి, మేము ఖర్చుపెడతాము, ప్రజలవద్దనుంచికూడ కొంతవస్తుంది, చేస్తామంటున్నారు ఈసంవత్సరంలో నేను ఎక్కువ వివరాలలోకి పోదలచుకోలేదు కాని ఒకవిషయం మాత్రం స్పష్టంగా చెప్పక తప్పదు వెనుకబడిన ప్రాంతాలకూ వెనుకబడిన జాతులకూ కూడా ఈ contribution వస్తేగాని చేయడానికి వీలులేదంటే న్యాయంకాదు ఎక్కడైనా మరీ ఇబ్బందున్న స్థలాలలో ఐతే చేస్తామేమోగాని అంటే ఆరీతిగా ప్రజల సహకారం ఎప్పటికీ మీరు పొందలేరు అభివృద్ధిచెందిన ప్రాంతాలు మరింత ముందుకు పోయేదానికి, వెనుకబడిన ప్రాంతాలూ, జాతులూ మరింత వెనుకకు పోయేదానికే దారితీస్తుంది వచ్చే డబ్బు కేంద్రప్రభుత్వంతో ఈ ప్రణాళికలో మార్చమనిచెప్పండి Community project లు, జాతీయ విస్తరణ ప్రణాళికలు ప్రజలకూ, జాతికీ నిజంగా ఎప్పుడు ఉపయోగపడతాయంటే మొత్తం రాష్ట్రం అంతా తీసుకుని ఏది ముందు అవసరం, ఎక్కడ ఏది అవసరం విచారించి దాన్ని ముందు తీసుకుని చేస్తే సక్రమంగా జరుగుతుంది కాని, ఏదో ఒక మూల ఒక block పెడతాం, ఆ బ్లాక్ తరువాత ఇంకో బ్లాక్ పెడతాం, 5 ఏళ్ళ వరకూ ఓపిక పట్టమంటే 5 ఏళ్ళు మంచినీళ్ళు లేక ఇంకో సౌకర్యమేమీ లేకుండా నేను బాధపడుతూ అనకేల ఎప్పుడో వస్తుందని చెప్పి ఎదురు చూస్తూ ఉండమని చెప్పడం న్యాయంకాదు అందుచేత 27 కోట్ల రూపాయిలు 5 ఏళ్ళలో మీరు ఇవ్వగలిగింది దీనితో మీరు మంచినీటి బావులు త్రవ్వించుకుంటారా, రోడ్లు వేయించుకుంటారా, మురుగు దొడ్లు కట్టుకుంటారా ఏదికావాలో చేసుకోండని చెప్పి వారికి ఆడబ్బు ఇస్తే దానితో

వాళ్ళు ఎన్ని ఖర్చు పెట్టినప్పటికీ అన్ని చేసుకోనివ్వండి మీరెన్ని చేసినా వాళ్ళకు 50 రూపాయిలిస్తేనే మేము 50 రూపాయిలిస్తాము అని పేచీపెట్టడంతో కష్టంవస్తుంది ఇచ్చే ప్రదేశాలలో వారు తక్కువ ఇవ్వండి ఇవ్వలేని దేశాల్లో ఎక్కువయివ్వండి

The Hon Sri K VENKATA RAO — ఇంతవరకూ జరిగినంతా backward areas లో వున్న blocks లోనే జరిగింది ఉన్న blocks చాలా అక్కడనే ఉన్నాయి

Sri P SUNDARAYYA — తరువాత Scheduled castes కి సంబంధించింది 56 పేజీలో ప్రభుత్వం చెప్పింది మేము ఇంతకాలం ఇన్ని పనులు చేసినా these measures have not materially improved the living conditions of the rural Harijan population అని ఒప్పుకున్నందుకు సంతోషం ఎందుకుబాగుపడలేదనే సంగతి ఆలోచించండి ఎందుకంటె ప్రధానంగా కావలసిన వృత్తి మీరు చూపించనంతకాలం అదిచేస్తున్నాం, ఇదిచేస్తున్నాం అని ఎన్నిచెప్పినా వాళ్ళస్థితి బాగుపడదు ఇప్పుడైనా ఈ సంగతి గుర్తించండి అదేరకంగా scheduled areas లో మేము అక్కడ ఎన్నో schools పెట్టాం అన్నారు Most of the schools in the scheduled areas are either bogus or are not working satisfactorily Bogus అనే పదం మీరు ప్రయోగించిందే ఐతే వాటిని బాగుచేయడానికి 5 కోట్ల రూపాయలు scheduled areas లో ఖర్చుపెడతామంటున్నారు అందులో వరదలువచ్చి పోడు వ్యవసాయం లో భూమి కొట్టుకుపోతుంది కొట్టి దాన్ని బాగుచేయడానికి 80 లక్షల రూపాయలు రోడ్లు వేయడానికి ఇంకో 80 లక్షల రూపాయలు ఇంకా administration కు కొన్ని లక్షలు ఇల్లాగే 2 కోట్ల రూపాయిలు 5 కోట్లనుంచి పోతుంది నిజంగా ఆ scheduled tribes కు ఉపయోగపడేది మూడుకోట్ల రూపాయిలకన్న ఎక్కువలేదు ఈ 3 కోట్లరూపాయిలలో Education కు 80 లక్షలూ తరువాత అనేకపద్దులున్నాయి అందులో ఒకపద్దు 750 కుటుంబాలను land colonization schemes క్రింద ఒకచోట చేర్చి వారికి కొన్ని సౌకర్యాలు కల్గచేసేందుకు పెడుతున్నాం దానికి 30 లక్షలు ఖర్చవుతుంది ఈ scheduled areas లో లక్ష tribal కుటుంబాలున్నాయి ఈవిధంగా వాళ్ళు చెల్లాచెదురుగా అక్కడ ఒకకుటుంబం, ఇక్కడొక కుటుంబం ఉన్నట్లయితే బాగుచెయ్యడం ఎవరితరమూకాదు అందుచేత 100 కుటుంబాలను ఒకచోటికి తీసుకువచ్చి వారికి సౌకర్యం కల్గజేయుటకు ప్రభుత్వం పూనుకోవడం మంచిదే ఈరీతిగా ఐతే 40 కోట్లరూపాయిలు కావాలి 5 పేళ్ళకు ఒక కోటిచొప్పున పెట్టినా 200 సంవత్సరాలవరకూ వారి స్థితి ఇట్లా ఉండవలసినదేనా? అందువల్ల ఈ విషయం పునరాలోచించవలసియుంటుంది వారికి పనిచూపిస్తే తప్ప ఇంకోరీతిగా ఈ సమస్య పరిష్కరించలేం

ఇక సహకారశాఖనుగురించి ఆలోచించినప్పుడు నాటికి 43 మంది గ్రామ సీమలలోనున్న ప్రజానీకానికి ఈ సొసైటీలు అందుబాటులో తీసుకువస్తాము అని అన్నారు సంతోషమే కాని దీనికి అందుబాటులోలేని మిగతా 57 percent మంది దురదృష్టవంతులెవరు అన్నట్లయితే భూమిలేని వ్యవసాయకూలీలు భూమి తక్కువగా

ఉన్నటువంటి పేదప్రజానీకము దీనిక్రింద వస్తుందని చెప్పవలసివస్తున్నది ఎందుకనగా Labour Contract societies ఈరోజున ఎన్ని ఉన్నాయో, అయిదేళ్ళ తరువాత అన్నే ఉన్నాయి Field Labour Co operative societies ఈ రోజున ఎన్ని ఉన్నాయో, అయిదేళ్ళ తరువాత అన్నే ఉన్నాయి ఇప్పటికైనా వాటికి ప్రోత్సాహమిచ్చి భూములిచ్చి ఎనులు ఇస్తే అవి పనిచేస్తాయి కాని వున్న భూమినే ఊడబెరుకుతున్నపుడు ఈ సొసైటీలు పెట్టుకుంటేమటుకు ఏమి ప్రయోజనము? అందుచేత ఈ Field Co-operative Societies కు ఇంకా ఎక్కువగా కోద్దిపి వాళ్ళకు భూములిచ్చి అనేక contract పనులు ఇచ్చి అతిరిగా ప్రభుత్వము సహాయము చేయనంతకాలము ఈ సహకారోద్యమము పూర్తిగా సహాయపడదు ఈ సొసైటీలు కూడాను ఎక్కువగా బీదప్రజానీకానికి, మధ్యప్రజానీకానికి అప్పులు ఇచ్చి, వారికి ఇతర సౌకర్యాలు ఇచ్చేందుకు పూనుకోవాలి కాని ఈరోజున ఆ పరిస్థితి లేదనే సంగతి ప్రభుత్వానికి కూడ తెలుసు ఇప్పుడు రైతాంగానికి 93 కోట్లు రూపాయలు అప్పులు కావలసి యున్నది 1960 నాటికి దాంట్లో 8వ వంతు చేస్తామని 1970 నాటికి సగం చేస్తామని అంటున్నారు అయితే నూటికి నూరుపాళ్ళు ఎప్పుడు చేస్తారు? ఈవిధంగా అయితే 50 ఏళ్ళకు కూడ మీరనుకొన్న Societies pattern కొడుతున్నమాట ఇదేమి ప్రణాళికో నాకేమి అర్థంకావడంలేదు

ఇక irrigation విద్యుచ్ఛక్తి గురించి వీటికేమీ ఎక్కువ డబ్బు ఇవ్వమని కోరడి లేదు అయితే తుంగభద్ర High Level Channel కు ఎంత డబ్బు కేటాయించింది దానికి వివరాలు ఇవ్వలేదు దాన్ని అయిదేళ్ళ లోపలనే పూర్తి చేయడానికి ఎంతడబ్బు కావలసి యుంటుందో అంతడబ్బు sanction చేయించుకొని దానికి కేటాయించాల ప్పవని చెప్తామన్నాను తరువాత సందికొండకు ఏదో మూడు ఫేజులు నాలుగు ఫేజులని చెప్పి 20 ఏళ్ళు కాకుండా దానిని సాధ్యమైనంత త్వరలో, పది ఏళ్ళలోనైనా, పూర్తి చేయడానికి పూనుకుంటేగాని కుడి కాలవలో నాలుగుచేల క్యూసెక్కులు సోమసిల దగ్గర పడుతుంది ఆ నాలుగుచేల క్యూసెక్కులలోనే నెల్లూరు దక్షిణప్రాంతము కూడ సాగు చేయడానికి నీళ్ళవుతుందని ఖోస్లా కమిటీ చెప్పారు అదేమాట ఈనాడు ఇంజనీర్లు కూడ చెప్తున్నారు అందుచేత తక్కువ ఖర్చుతో పూర్తిగా ఆంధ్ర రాష్ట్రములో అన్ని ప్రాంతాలకు నీరు సప్లై చేసుకోడానికి తుంగభద్ర ఎగువకాలువ లోను అటతల మనం ఆరంభించిన medium projects ద్వారా వంశధారలోను సాధ్యమవుతుంది తరువాత చిన్న చిన్న మంచునీకారణ స్కీములు అవసరమైనచోట్ల చేసినట్లైతే అందరికి కొంత సంతృప్తి ఉంటుంది దాని తరువాత గోదావరిపైన బ్రహ్మాండమైన ప్రాజెక్టు సాధించవచ్చు బహుశా సిద్ధేశ్వరం, సోమశిలలో ఇంకా బ్రహ్మాండమైన project సాధించుకోవచ్చు అందుచేత ఉన్నచోటనే రెండవపంటకు నీరు supply చేసి దానికంటె మీదైనంతవరకు ఎక్కువమందికి నీరు supply చేయుటకు పూనుకోవడంతో మనం ముందుకు పోగలము

తరువాత పరిశ్రమల విషయంలో మన రాష్ట్రములో కొన్ని పెద్ద పరిశ్రమలు పెట్టుటకు కేంద్ర ప్రభుత్వమును వొత్తిడిచేసి సాధించవలసిన అవసరమున్నది ఎరువుల Factory Steel Fabricating Factory Heavy Electric Machinery ఈ పరిశ్రమలను ఒక 50 కోట్లకు తక్కువ లేకుండా మన రాష్ట్రములో పెట్టేట్లు

(Sri P Sundarayya) [4th August 1955

మూడాలి కోటి నల్భై లక్షల జనాభా ఉన్నటువంటి ఒరిస్సాలో నూరుకోట్లు పెట్టి ఒక Steel Factory పెడుతున్నారు అదే విధంగా మధ్యప్రదేశ్ లో కూడా నూరు కోట్లతో ఒక Steel Factory పెట్టుకొన్నారు Bengal లోనూ, Bihar ఇదివరకే చాలా ఖర్చు పెట్టారు కనుక పారిశ్రామికంగా చూచినప్పుడు మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వము ఖర్చు పెట్టవలసిన బాధ్యత ఉన్నది పారిశ్రామికంగా వెనుకబడిన ఆంధ్రరాష్ట్రములో ప్రజలే చేస్తారంటే అది సాధ్యంకాదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం నిర్మించుకొనే టటువంటి ఈ పెద్ద factories ను వెనుకబడి నటువంటి ఆంధ్రరాష్ట్రా నికి ఇవ్వాలని కోరవలసి యున్నది Tamilnad ఇదివరకే ఎక్కువ అభివృద్ధి చెందినది ఇంకా అభివృద్ధి చెందినా మనకు అభ్యంతరం లేదు అక్కడ 70 కోట్లదాకా ఖర్చుపెట్టి multi purpose project క్రింద ఒకటి develop చేయాలని కేంద్ర ప్రభుత్వము అనుకొంటున్నది అటువంటప్పుడు మనము ఈ రెండు చిన్న పరిశ్రమలను అనగా ఎరువులపరిశ్రమ ఒకటి Fabricating Factory ఒకటి ఒక భారీ విద్యుచ్ఛక్తియంత్రా గారాన్ని కోరడం చాలా న్యాయమైన కోరిక అది కూడ ఇవ్వకపోతే ఆంధ్రరాష్ట్రం పైన ఒక ప్రత్యేక కన్ను వేసుకొని కావాలని ఈ విధంగా తగ్గిస్తున్నారని చెప్పడానికి మనకు హక్కు వున్నది దానికి మంత్రిగారు మనకంటె గట్టిగా దెబ్బలాడుతారను కుంటాను ఈ రోజు ప్రభుత్వమే అన్ని పరిశ్రమలను తీసుకొని నడపాలనే ఉద్దేశము కాదు అది సాధ్యంకాదు కూడా కాని పరిశ్రమలను కొంతమంది ఆస్తులు ఉన్నవాళ్ళే వ్యక్తిగలవాళ్ళే వ్యక్తిగతంగా తీసుకొని లాభాలు తీసుకోకూడదు అనేదే మా సిద్ధాంతము గాని వచ్చినంతవరకు వాళ్ళను ప్రోత్సహించడానికి మాకేమి అభ్యంతరం లేదు అయితే ఒక సంగతి మాత్రము ఈ సందర్భములో జ్ఞాపకం ఉంచుకోవలసి యున్నది వాళ్ళు తయారు చేసేటటువంటి వస్తువులు మంచి quality కలిగి ఉపయోగకరంగా ఉండే టట్లు చూడండి Quality of goods జాగ్రత్తగా కాపాడండి తరువాత గాని యేమైన ధరలు అందేటట్లు చూడండి కార్మికులకు న్యాయమైన వేతనాలు ఇచ్చేటట్లు చూడండి విపరీతమైన లాభాలు తీసుకొంటుంటే, న్యాయమైనవరకట్లు తీసుకొనేటట్లు చూడండి అదివరకే Industrial Act క్రింద మీకు అధికారము ఉన్నది దాన్ని అమలుజరపడానికి పూనుకొంటే ఇవన్నీ జరుగుతూంటవి

తరువాత ఈ పశుసంపద గురించి, వ్యవసాయం గురించి చూడవలసిందే కాని మీరు అదికొంటాము, ఇదికొంటాము, కోళ్ళు, బాతులు, మేకలు ఇవన్నీ కొంటామని అంటున్నారు మేకలనుమాత్రం పెంచుతామంటున్నారుగాని, మేయడానికి వదలడంలేదు, అలాంటప్పుడు వీటినిఎట్లా పెంచుతారో నాకు అర్థంకాదు పెంచండి నాకేమి అభ్యంత రములేదు కాని ప్రతివిషయంలో గూడా ప్రధానంగా బీదప్రజానీకానికే ఉపయోగ పడేటట్లు చూడండి ఉన్నవారికే పెట్టేటట్లు చేయకండి పాలు సప్లయికోసం రెండు కోట్లు ఖర్చుపెడుతున్నారు కాని ఆపాలు ముందు బిడ్డలకు జబ్బుగాఉండి కొనలేనటు వంటివారికోసమై వినియోగించితే ఆ రెండుకోట్ల రూపాయలు సద్వినియోగం చేసినట్లు అవుతుంది అదికాకుండా ఉన్నవాళ్లకే ఇస్తేమాత్రం, అది దుర్వినియోగమవుతుందని చెప్పక తప్పదు

తరువాత వీటన్నిటికి డబ్బు ఎక్కడనుంచివస్తుందని మంత్రిగారు అడగవచ్చును ఈ విషయంగురించి సంగ్రహమైన ప్రణాళికలో 7 వ పేజీలో చెప్పిఉన్నారు Central

Government వారు వాళ్ళ ఆదాయంలో ప్రతిసంవత్సరం ఇంత ఖచ్చితంగా ఇస్తామని చెప్పారు కనుక వారు మ భాగము కేటాయించకపోయినట్లయితే planning అనే దాంట్లో అర్థంలేదు నిజంగా ఇచ్చుకోగలిగినటువంటి ధనవంతులమీద వేసేటటువంటి Income tax Corporation tax Excise tax, Customs duties అన్నీ వాళ్లు తీసుకొని మీరు పన్నులువేయండి అంటే ఏటిపైన పన్నులువేయగలము? ఇక్కడ ఉండేదంతా భూమిపన్ను, sales tax ఈ sales tax లో అనేకభాగాలు వాళ్ళే తీసుకొన్నారు పన్నులు భరించగలవారిమీద వేసే పన్నులన్నీ వారిచేతుల్లోనే పెట్టుకొన్నప్పుడు వాళ్ళనే వేయమనండి అదనంగా పన్నులువేస్తే మాకేమి అభ్యంతరంలేదు ఇంకా రేపటినుంచి ఏదో hotels మీద పన్నులు వేయబోతున్నారట తరువాత రైల్వేప్రయాణం చేస్తే Terminal tax అనేది పెడుతున్నారని తెలుస్తున్నది ఇటువంటి పన్నులువేసి ప్రజలను అనవసరంగా వ్యతిరేకము చేసుకోవడంతప్ప మరేమిలేదు ఈ భూములమీదపన్ను వేసేవిషయంలో ఎకరానికి ఇంత లోను అంటే ఒప్పుకోము కావలసి వస్తే ground tax తీసుకొంటే మరేమి అభ్యంతరంలేదు ఎక్కువ ఆదాయముగల వారిపైన, ఎక్కువభూమి ఉన్నవారిపైన వేస్తే దానిని మేము బలపరుస్తాము తక్కువఆదాయం వచ్చేవారిపైనవేస్తే మాత్రం మేముపూర్తిగా వ్యతిరేకిస్తాము అదేవిధంగా sales tax విషయంలో కూడాను Luxry goods మీద పెంచండి పెద్దపెద్ద వ్యాపారాలుచేసి లాభాలుతీసుకొనేవాళ్ళమీద పడేటట్లు sales tax ను సవరించండి ముఖ్యముగా విదేశకంపెనీలు మనదేశమునుంచి ఏమైన కొని తీసుకొనిపోతామంటే వాళ్ళమీద పన్నులు వేసేదానికిలేదు ! ఈ sales tax అలాంటి వాళ్ళమీద పడేటట్లు చూడండి Purchasing tax క్రిందనే పన్ను ఇంకొరకంగా మార్చండి వాళ్ళు ఖచ్చితంగా రైతులవద్ద కొనేటట్లు చూడండి అదికాకుండా, వారిమీద పన్ను వేస్తాము, తలమీదవేస్తాము, తోకమీదవేస్తామంటే ప్రయోజనంలేదు

ఆఖరుకు నేను చెప్పేది యేమిటంటే, మనకు యీ plans అన్నీకూడా సక్రమంగా జరగాలంటే ప్రభుత్వానికి ప్రజలయొక్క సహకారము కావలసివుంటుంది ఈరోజున ప్రభుత్వయంత్రాంగము సరీగా నడవాలంటే, యిప్పుడువున్న విధానము మార్చుకపోతే, ప్రజల సహకారము పొందడము అసంభవము ప్రజలకోసం పనిచేస్తున్నామనే దృష్టికాకుండా, ప్రజలమీద పెత్తనంచేసే దృష్టి పెట్టుకోకూడదు అందుచేత ప్రజాప్రతినిధులు అనే స్థాయిలో ప్రజాప్రతినిధులతోపాటు వారియొక్క సలహాలు తీసుకుంటూ యీ ప్రభుత్వకార్యక్రమాలు కొనసాగించాలి ఒకవేళ ప్రభుత్వమువారు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలతో ఏకీభవించకపోతే, పైవారికి తెలియజేయండి అటు తరువాత పైవారు చెప్పినప్రకారము చేయండి ఆతీతిగా జరగకుండాపోతే, యీ ప్రభుత్వముయొక్క కార్యక్రమము సరియైనదారిలో నడిపించడానికి సాధ్యముకాదు అందుచేత యీ సిద్ధాంతాలనుబట్టి, నిజంగా ప్రజలను ప్రోత్సహించాలంటే వారికి భూమియివ్వండి వారియొక్క ఆదాయము ప్రతిసంవత్సరమూకూడా పెరిగేటట్లుగా చేయండి వారికి కావలసిన విద్య, వైద్యసౌకర్యాలు అన్నీ యివ్వండి ప్రభుత్వోద్యోగస్థుల జీతాలక్రిందగాని, వారియొక్క పిల్లలకు చదువుచెప్పించటానికిగాని, యింకా 25 కోట్ల రూపాయలు అదనంగా చేర్చి, యిదివరకు యిచ్చిన ప్రణాళికలో కొంత ఖర్చు తగ్గించుకుంటే, యింకను కేంద్రప్రభుత్వమునుంచి యింకా కొంతసొమ్ము సాధించగలిగినట్లయితే, యీ సొమ్ము అంతాకూడా ప్రజలకుగాను ఖర్చుచేసినట్లయితే ప్రజల

యొక్క సహకారము, ఉత్సాహము పొందటానికి వీలుంటుంది ఇప్పుడు యీ ప్రభుత్వము 500 కోట్లు అడిగారు దానికి యింకొక 50 కోట్లు ఉద్యోగస్థులకోసం, ఉపాధ్యాయులకోసం ఖర్చుచేయటానికి కోరడము అది యేమాత్రము ఎక్కువ యేమీ కాదు నిజంగా ప్రభుత్వముయొక్క ఆశయాలు సాధించడానికిని ఆలోచించినట్లయితే మరొక యాభైకోట్లు ఎక్కువ యేమీకాదు కాబట్టి ఆరీతిగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను

ఈవిధంగా ప్రభుత్వము చేస్తున్నప్పుడు ఈ ప్రణాళికను ముందుకుతీసుకొని పోవటానికి అన్నిపార్టీలవారికి వీలువుంటుంది అందుచేత భేదాభిప్రాయాలు లేకుండా పెరిగిన ఆదాయము ముందు ఎవరికిచెందాలి? ఎవరిమీద పన్నులువేసి దీన్ని సాధించాల్సి వుంటుంది? భాగ్యవంతులమాట అటువుంచి, ముందు పేదవాళ్లయొక్క ఆదాయము పెంచాలని అంటున్నాను భాగ్యవంతులమాట ఆతరువాతచూద్దాం, అనేటటువంటి సిద్ధాంతము ప్రభుత్వము అంగీకరించినట్లయితే అప్పుడు అన్నిపార్టీలవారు యీజాతీయాభివృద్ధికోసము తయారుచేసిన ప్రణాళికను ముందుకుతీసుకొనిపోవటానికి వీలుగా వారియొక్క ఉత్సాహమును, అంగీకారమును యిచ్చి సహాయపడతారని చెబుతున్నాను మంత్రిగారు దీన్ని గమనించవలసిందిగా కోరుతూ ముగిస్తున్నాను

The Hon Sri K VENKATA RAO — అధ్యక్షా, Opposition Party లీడరుగారు నాకు కొంతఎరువుగ్గించారు కాని నేను యీ ప్రణాళిక విషయమై ఎక్కువసేపు మాట్లాడటానికి అవసరములేకుండా, నాకు యిప్పుడు యిచ్చిన అవకాశము 45 నిముషాలే కాబట్టి, నేను యీచిన్న అవకాశములోనే, నేను చెప్పదలచిన విషయాలను అన్నీ చెప్పి ముగించటానికి ప్రయత్నముచేస్తాను వీలుగాఉంటే, యింకను అంతకుముందుగానే పూర్తిచేసి కొంత విరామము వుండేటట్లు చూస్తాను—

నిన్న యీ రోజుకూడా చాలామంది సభ్యులు యీ Plan ను గురించి వారి వారి అభిప్రాయాలను వెల్లడించడము అయింది ఈ చర్చలు చాలా తీవ్రమైన విమర్శలు వస్తాయేమో ని, యిప్పటికి నాలుగు వరుసరోజులు, యీ Plan కు సంబంధించిన పుస్తకాలు అన్నీ తిరగవేస్తూ, కాలముగడిపాను కొన్ని పుస్తకాలు మన స్నేహితులు కొంతమందికి, వారియొక్క అభిప్రాయాలుకూడ చెప్పటానికి వాటిని అందచేశాను కాని, మొత్తముమీదచూస్తే, విమర్శలు మాత్రము ఎక్కువగా రాలేదు అందుకు సభ్యులకు నాయొక్క కృతజ్ఞత వెల్లడించుకోవాల్సివుంది మన ప్రభుత్వము ఏ ఆశయాలతో యీ Plan ను అములుపెట్టదలచిందో అవిఅన్నీ గూడా మరల పునరుద్ఘాటనచేయవలసిన అవసరము లేదని నేను మీకు తెలియచేస్తున్నాను అందువల్ల యీ రోజున వచ్చిన విమర్శలలో subjectwari గా తీసుకొని చెప్పటానికి బదులు, మొట్టమొదట యీ విమర్శల general lay out ను గురించి చెప్పదలచాను అంటే Planning కు మొత్తము 244 కోట్లు వుండాలా! లేక అంతకంటె ఎక్కువగా వుండాలా! అనే విషయాన్ని గురించి చాలామంది సభ్యులు కొన్ని విషయాలలో వారికి తగిన సూచనలు యిచ్చారు తక్కిన విషయాలను గురించి, యిందులో కొద్దిమంది సభ్యులు మాత్రమే సూచనలు చేశారు Items ఎక్కువచేస్తే బాగుంటుందని కొంతమంది అన్నారు చివరకు సుందరయ్యగారు సరాసరి యాభైకోట్లు అయినా దానికి చేర్చితే బాగావుంటుందని సూచించారు ఈ 250 కోట్లేకాదు యింకా 500 కోట్లవరకు పెంచినాకూడా నాకేమి

ఆభ్యంతరములేదు కాని ఎన్నికోట్లు అయినప్పటికినీ, దానికి అవకాశము, సావకాశము వున్నదా, లేదా అనేది మనము చూచుకోవాలి అంతేకాని ఊరకనే దీన్ని పెంచు కుంటూ పోవాలనే ఉద్దేశ్యముతో నేను ఢిల్లీకి వెళ్ళి ప్రయత్నిస్తే, చివరకు నేను disappointment తో తిరిగి రావటానికి నాకు యిష్టములేదు ఆ విధంగా నేను తిరిగి రాదలచుకో లేదు కొంతమంది సభ్యులు చెప్పింది యేమిటంటే, యితరరాష్ట్రాలలో వారు 600 కోట్లు 700 కోట్లు వేశారు కాబట్టి మనరాష్ట్రములో అనవసరముగా 500 కోట్లయినా వేయ కూడదా అని అన్నారు

Sri N VENKAYYA — Point of order, Sir రాష్ట్రములోని విస్తీర్ణాన్ని, జనాభాను అనుసరించే, మాకు 350 కోట్లు అనేది అధికముకాదని మనవి చేస్తున్నాను—

The Hon Sri K VENKATA RAO — వెంకయ్యగారి లెక్కలకు నేను చాలాసంతోషించాను అందుకు నేను కృతజ్ఞుడను ఈ లెక్కల ప్రకారముగా ఇండియాదేశము అంతటకూడా పెట్టేసమయములో, మనకు ఒక్కరికి 350 కోట్లు యిచ్చివేస్తే 700 కోట్లుకాదుకదా, 15 వేల కోట్లు పెట్టుబడికూడా సరిపోదనే సంగతి వారుగుర్తించుకుంటే చాలు మనజనాభాను బట్టి, 350 కోట్లు వస్తుంది అందుకు మన అవసరాన్ని బట్టి అయినా మనము వెళ్ళాలిగాని, లేకపోతే మన శక్తిని బట్టిఅయినా మనము వెళ్ళాలి మన అవసరాన్నిబట్టిఅయితే, 350 కోట్లుకాదు, 700 కోట్లకు కూడ లిస్టు నావద్ద వున్నది అదికాదు మనశక్తినిబట్టి అన్నారా అంటే, యీ 250 కోట్లకే మన పనులు చాలాకష్టముమీద జరుగుతాయి ఈ సమయములో నాకు ఒక చిన్నకథ జ్ఞాపకము వస్తున్నది ఒక కుర్రవాడిని, నీవుచూచిన చేపపొడుగు ఎంతఅని, వాడి మేష్టరు ప్రశ్నించితే, "నాకు తెలియదండి, మాసాయన భోజనము చేసేటప్పుడు ఆయన ఎప్పుడో పట్టుకున్న చేప పట్టుకున్న రోజుదగ్గరనుంచి దినమునకు ఒక అడుగు పెరుగుగూ వుంటుందని చెప్పేవాడని", జవాబుచెప్పాడు అంతేయీ రోజున పట్టుకున్న చేప మూడు అడుగులు పొడుగువుంటే, రేపు తను పట్టుకున్న చేప దినమునకు నాలుగు అడుగులు వుంటుందని చెప్పుతూ వెళ్ళేరీతిగా ఆ సామెతున్నది అదేమాదిరిగా యీ plan ను గురించి మనము discuss చేసినప్పుడల్లా, దీన్ని మనము కొంచెము కుదిమట్టసరిగా అందుబాటులోకి తీసుకొనివచ్చే మార్గాన్ని వదిలిపెట్టిన తరువాత దాన్ని పెంచుకునేమార్గం పట్టుకుంటే తరువాత దీన్ని సాధించే శక్తి రాష్ట్రములో యీ రోజునలేదు అని చెప్ప డానికి నేను విచారిస్తున్నాను నాకు అక్కరలేదనికాదు మనకు అవసరము లేదనికాదు నా వాదన కాని మనయొక్క శక్తి సామర్థ్యాలు కొంచెము కుదిమట్టముగా వున్నవని నాకు విచారముగా వున్నది మనము భారతదేశములో పుట్టినాము కొద్దిపాటి కుదిమట్టమైన బీద దేశములో పుట్టాము అటువంటి ఆంధ్ర దేశములో పుట్టినం దున ఆ కుదిమట్టమునకు యింక కొంచెము కుదిమట్టము చేర్చుకోవలసిన పరిస్థితిలో వున్నాము భారతీయుడు గానూ, ఆంధ్రుడు గానూ కూడా మనకువున్న స్వల్పమైన resources ను గురించి నేను చాలా విచారిస్తున్నాను కాని మనకు యింకొక మార్గములేదు తరువాత రాబోయే generation మన capacity ని బట్టి మనము చేసిన కృషివల్ల ముందుకు వెళ్ళవారైన ఆవున్న రీతిగా ఆనందదాయ కముగా వుండే పరిస్థితిలో వారు ఉండేటట్లు చేయడానికి మనము చేసేయున్నము మీద

ఆధారపడి వుంటుందని మనమందరము గుర్తించుకోవాలి సరే నేను చెప్పవలసిన విషయములో సుందరయ్యగారు నాకన్న ముందుగానే చెప్పారు నిజంగా 200 కోట్ల రూపాయలేకాదు అధవా పదియు నూరు కోట్లో, రెండువందలకోట్లో లెక్కలలో చూపించవలసి వున్నది అంటే కేంద్ర ప్రభుత్వము రాష్ట్రములలో ఖర్చు పెట్టబోయే సొమ్ము యిప్పుడు తన చేతులలో పెట్టిన Plan లో లేదు వారు ఆ వివరాలు అన్నీ కూడా చెప్పారు సరల నేను వాటిని గురించి చెప్పనవసరములేదు వాటి అన్నిటికోసం మా ఆంధ్ర దేశములో ఎంత ఖర్చు అవుతుందనే విషయము చూస్తే యీ రెండువందల నలభై నాలుగు కోట్లేకాదు దీనికి తోడుగా యింకొక నూరు కోట్లో, రెండు వందల కోట్లో యింకా అంతకంటే ఎక్కువగానే private sector లోను Caltex, Hindustan Shipyard వగైరాలలో Government of India వారు ఖర్చు పెట్ట దలచుకున్నటువంటి వీలాంటి Central Industries లో నైనా గాని, మనం యిప్పుడు పెట్టుబడి పెట్టేదాన్ని గాని, ప్రజలవద్ద నుంచి వచ్చే సహాకారాన్ని గాని private sector లో యితర industrialists పెట్టుకునే పెట్టుబడివల్ల గాని, మనము వారు ప్రజలు కలసి పెట్టే industries వల్లగాని యీ యొక్క మొత్తము యింకా ఎక్కువ అవుతుందనే విషయము మాత్రము నిజము ఇప్పుడు మరొక విషయం చూడాలి పైన చెప్పిన 4,300 కోట్ల రూపాయలు public sector లో ఖర్చు కాబోతున్నదని ప్రతి రోజూ కూడా మనము పేపర్లలో చూస్తున్నాము ఈ 4,300 కోట్ల రూపాయలలో ఆంధ్రరాష్ట్రము యొక్క వాటా ఎంత? అది జనాభా మీదనా, లేక రాష్ట్రముయొక్క విస్తీర్ణము మీదనా, దేనినిబట్టి చూచుకోవాలి? జనాభాను బట్టి చూస్తే 5 9% వస్తుంది వైశాల్యమును బట్టి చూస్తే 1/18% వస్తుంది ఈ రకంగా యివ్వాళ మన రాష్ట్రముయొక్క పరిస్థితి విషయములో నేను సుందరయ్యగారితో ఏకీభవిస్తున్నాను ఈ విధంగా చూస్తే మనము ముందుకు వెళ్ళడం అనేది చాలా కష్టతరము అయిపోతుంది అందుచేత యీ రోజున మనకువున్న backwardness ని పరిస్థితిని కొంతవరకు మనము చేతులో కలిగిన దానికంటె ఎక్కువగా కేంద్రమునుంచి సహాయము కోరవలసిన న్యాయము వున్నది ధర్మమువుంది అందువల్ల మనము ఆ ప్రయత్నము తప్పకుండా చేస్తాము అని మనవి చేస్తున్నాను

Sri P SUNDARAYYA — ప్రభుత్వము 4,800 కోట్లు ప్రయివేటు సెక్టారునుంచి 3,400 కోట్లు తరువాత 2,200, మొత్తము 5,600 కోట్లు administration కోసం యీ అయిదుసంవత్సరాలకు మొత్తముమీద కేంద్రప్రభుత్వమునుంచి రాష్ట్రప్రభుత్వంనుంచి అంతాకూడా కలిపి యింకొక అయిదువేలు, పదివేలు అంటే మొత్తముమీద 10,600 కోట్లు ఖర్చు లెక్కలోకి తీసుకుంటే, దానిలో మన జనాభా లెక్కలప్రకారము 550 కోట్లరూపాయలు ఖర్చు కేటాయించటానికి మనకు హక్కు వుంటుంది అందుచేత మనము కేంద్రమును ఎక్కువగా ఏమీ కోరడంలేదు మనము వెనుకబడినదానివల్ల మనకు అదనంగా కేంద్రప్రభుత్వము యివ్వవలసివుంటుంది

The Hon Sri K VENKATA RAO — నేను యిప్పుడు మాట్లాడేది public sector ను గురించి 4800 కోట్లరూపాయలలో, రెల్వేసుక్రింద వారు పెట్టబోయే Heavy Industries Department క్రింద 2,000 కోట్లు వారు కేటాయించుకున్నారు ఇంక మిగిలింది 2,500 కోట్లరూపాయలు ఇది 26 రాష్ట్రాలలో మా

4th August 1955] (Sri K Venkata Rao)

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో public sector లో ఖర్చుచేయవలసిన అవసరం కనబడుతున్నది ఇప్పుడు నేను మీకు యిచ్చిన పుస్తకము యీ sector కు సంబంధించి ది కాబట్టి పైచెప్పిన అంకెలనుగురించి నేను తీసుకోవడములేదు తాను ఖర్చుపెట్ట దలచుకున్న 2300 కోట్లరూపాయలలో మనకు సహజముగా రావలసిన వాటా ఎంత, మనము కేంద్రమునుంచి కోరవలసింది యేమిటి, తెచ్చుకోవలసినది యేమిటి అనే విషయాలన్నీ నేను మీకు మనవిచేస్తున్నాను అందుచేత మన యొక్క అవసరాలనుబట్టి మనము యీ ప్రణాళికను తయారుచేసుకున్నాము ఇదే ప్రణాళిక మనజిల్లాలో వున్నది ఇది చాలా flexible plan అని పండిట్ నెహ్రూగారుకూడ అన్నారు ఈరోజున మనము యీప్రకారము లెక్కలు వేసుకున్నప్పటికినీ రాబోవు ఒక సంవత్సరములోనో, రెండు సంవత్సరాలలోనో మనదేశమును యేరకంగా మనము మార్పుచేసుకునే అవకాశము వుంటుందో మనకు తెలియదు కాబట్టి దాన్ని మార్పుచేసుకునే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకునే వేసుకోమని అన్నారు అటువంటి సావకాశమును మన చేతులలో పెట్టుకునే మన వ్యవహారమును మనము నడిపించుకుంటున్నాము

ఇక రెండవవిషయము యేమిటంటే, నిరుద్యోగ సమస్యనుగురించి కొంత విమర్శ జరిగింది ఈ plan యొక్క ప్రధానోద్దేశము నిరుద్యోగసమస్య తీర్చటానికే ఇప్పుడు సుందరయ్యగారు తీవ్రంగా కృషిచేసి, విపులంగా కొన్ని అంకెలు మనకు చెప్పారు వారు చెప్పినది యేమిటంటే యిప్పుడు మనరాష్ట్రములో నిరుద్యోగులుగా ఎంతమంది వున్నారు ఎంతమందికి మనము ఉద్యోగాలు యివ్వగలుగుతాము, ఎంతమందికి యివ్వవలసివుంటుంది, అనేటటువంటి వివరాలు అన్నీ చెప్పారు సుందరయ్యగారుయిచ్చిన అంకెలు అన్నీ సరియైనవేనని మనము అంగీకరించినప్పటికినీ, యీరోజున నిరుద్యోగులుగా వున్నవారందరికీ యివ్వగలిగిన సామర్థ్యమువుంటే, నాకేమీఅభ్యంతరములేదు ఈరోజున ఒకమనిషికి కడుపునిండా అన్నములేకుండా, కట్టడానికి శరీరమునిండా బట్టలేకుండా, నివసించటానికి సరియైన యిల్లులేకుండా ఉండడము చాలా గర్హనీయమైన విషయము అయితే దీనికి వారే జవాబుకూడా చెప్పారు మనది ఎన్నోసంవత్సరాలుగా విదేశీయుల చేతులలో పరిపాలనలోవున్న దేశము అటువంటిది ఒకేరోజున Alladin the Wonder ful lamp మాదిరిగా చేయాలని మనము చూస్తున్నాము లేకపోతే ప్రతిమనిషికి కావలసిన కనీసపుఅవసరాలు అంటే విద్య, వైద్య వగైరా సౌకర్యాలు అన్నీ కూడా కనుక్కునేట్టి, యిదేనా ప్రభుత్వము కలిగించవలసిన ధర్మము? ఇందుకేనా ప్రజలు ప్రభుత్వముమీద ఆధారపడి యున్నది? కాబట్టి అటువంటి ఉద్దేశ్యముతోనే, అటువంటి భావములోనే ప్రభుత్వము సాధించే కార్యక్రమములోనే, ప్రభుత్వము యీ ప్రణాళికను తయారుచేసింది కాని ఒక్క విషయము గోమాత్రము క్షమాపణ చెప్పవలసి యున్నది అది యేమిటంటే Alladin the Wonderful Lamp మాదిరిగా ఎల్లుండిపొద్దునకే, పెళ్లికాబోయే పెళ్ళికూతురుకు యిల్లుకట్టించి యిచ్చే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి దేశానికి లేదని చెప్పవలసివచ్చినందులకు నేను విచారించుచున్నాను

దీనికి సంబంధించిన విషయాలు ఇంకా చాలా వున్నాయి అవి యేమిటంటే small scale industries యిందులో employment విషయమున్నది ఇది వారు అంగీకరించారు మనము అంగీకరించాము Big scale industries పెట్టడము వల్ల mployment అట్టే అధికముకాదు కాని Big scale industries లేకపోతే

అసలు దేశముయొక్క ఆర్థికపరిస్థితి ముందుకు వెళ్ళడానికి వీలయ్యేటువంటి స్థితి ఏర్పడుతుంది కనుక అభివృద్ధిలో తప్పకుండా వీటికి తగినటువంటి పరిస్థితులు కల్పించాలి కాని అంకమాత్రముచేత చూస్తుంటే, ఈ 1980 81 లో ఏమి అవుతుందో! ఎవరికీ తెలియదు. అప్పటికి శ్రీ వెంకటరావు వుండడు, సుందరయ్య వుండడు ఎవరూ ఉండేటటువంటి గ్యారంటీలు కావు అప్పుడు ఎవరు బాగుపడుతారో ఆ విషయము మనము చూచుకోవలసిన ధర్మముకూడా వున్నది కనుక ఈనాడు ఇక్కడ బ్రతికివున్న వాళ్ళకు చాలామందికి ఏదో ఒకవిధమైన ఉద్యోగము కల్పించాలి ఈ సందర్భంలో నేను వారి విమర్శనకు చెప్పగలిగిన సమాధానము ఏమిటంటే employment ఎంతమందికి వస్తున్నదా అనే విషయానికి ప్రాధాన్యత ఇవ్వవలసిన పరిస్థితి లో ఉన్నాము, కాని, employment ఇచ్చేటువంటి వాళ్ళయొక్క living wage గాని minimum wage గాని fair wage గాని సిద్ధాంత రీత్యా దేనిని కూడా సాధించగలిగినటువంటి పరిస్థితుల్లో లేము ఇవాళ 10 అణాలలో ఎలా భోజనము చేస్తారని అడిగితే భోజనము చేయటంలేదా ? దీనికి ఆర్గ్యుమెంటు ఏమిటి ? 10 అణాలుగూడా లేనివారు ఎంతోమంది వున్నారు అదే విధము అని వారే అంకెలు చెప్పారు ఇప్పుడు మనయొక్క ధర్మము ఏమిటంటే మన రేషనింగు, control principle ఏమిటో ఆదేదృష్టితోటి వెళ్ళవలసిన పరిస్థితిలో వున్నాము. ఇవ్వాళ 100 కుంచాలు ధాన్యం పండాయి 100 కుంచాలు ధాన్యం అంటే ఒక్కొక్కరికి 15, 10, 5 కుంచాలు అధికంగా పండినవారు ఉన్నారు బొత్తిగా లేకుండా వున్నవారు కూడా వున్నారు అందువల్ల ఆఖరుకు కొంతమందికి అసలు ఏమీలేదు 50 కుంచాలు పండినవాళ్ళను వారిరీత్యా వారిని వదలిపెట్టక అందరికీ తలొక 2 సేర్ల ధాన్యము అయినా వచ్చేటట్లు పెట్టడమే రేషనింగు అంటారు ప్రొడక్షను తక్కువ ఉండి తినేవాళ్ళు ఎక్కువ ఉన్నప్పుడు అందరికి అందుబాటులోకి తీసుకొని వచ్చేటట్లు ఎలా చేశామో, ఆ రకంగానే ఇప్పుడు వున్నటువంటి ఉత్పత్తి తక్కువవుండి, మనకు employable capacity, employing capacity కూడా తక్కువవున్న పరిస్థితుల్లో మనయొక్క outturn పరిమితంగా వున్నటువంటి పరిస్థితులలో ideal conditions లో దేశానికి fair wage, minimum wage వగైరాలు Insurance, employment Insurance, Health Insurance ఇవన్నీ చేయలేము Social, Services ఈ స్థితిలోనికి తేవలసినటువంటి పరిస్థితులలో మనములేము కనుక ఇవ్వాళ ప్రధానమైన ఆశయము ఏమీలేకుండా వారికి సున్నలోనుంచి ఒకటిని కలిపించాలని కోరిక రెండును రెండుపెట్టిగుణిస్తే నాలుగవుతుంది నాలుగును, నాలుగుపెట్టి గుణిస్తే ఎనిమిది అవుతుంది అదిఅంతా అభిలషణీయమైనటువంటి విషయము కాని అసలు సున్నలో ఉన్నవాడికి సున్నకంటే ఒకటి ఎన్ని రెట్లుగొప్ప? రెండుకంటే రెండు రెట్లుగొప్ప 4 కంటే 8 రెండు రెట్లుగొప్ప కాని సున్నకంటే ఒకటి ఎన్ని రెట్లుగొప్పో ఇంతవరకు Mathematics solve చేయలేదు అందువల్ల ఇవ్వాళ కొంచముగానైనా తక్కువగా ఆ సున్న పరిస్థితులలోవుండి ఏవిధమైనటువంటి complement లేక తినటానికిలేక, beggarగా వుండి నికృష్టమైనటువంటి పరిస్థితుల్లో వున్నవాడికి ఈరోజు అణా, బేడా, పావలా చేతికి అందించడమువల్లనే దేశము ముందుకు వెళ్ళుతుందనే భావము కాని, వారికి అనువైన, సౌఖ్యకరమైనటువంటి పరిస్థితులు కలుగజేయక పోవడము అనే ఉద్దేశ్యములేదు అదిసాధ్యము అయితే ఇంకా ఎండి నడిపించడమువల్లనే పల్లము వచ్చినప్పుడు రథము గబగబా పరుగెడుతుంది మెరక వచ్చి

నప్పుడు అంత తొందరగా పోలేదు సెన్సస్‌గా ఎక్కువతుంది మొదట ఎక్కువ తరువాత తప్పకుండా సల్లమువస్తుంది ఈపైన రథము గంగలో పరిశ్రమలు వుంటా యనే నేను అనుకొంటున్నాను ఇంకను ఉద్యోగాలు కల్పించే విషయంలో అనేకచర్యలు suggest చేశారు రామాచారిగారు పైనుంచి క్రిందకు కట్టుకువస్తున్నారని నన్ను అన్నారు కాని వారు లెక్కపెట్టడంలో క్రిందనుంచి పైకి స్థాయాన్ని కట్టేశారు ఏవో కొన్ని లెక్కలు చెప్పారు 2,61,100 కోట్ల గంటలు పనిచేసే స్తోమతుంటుందని అన్నారు నిజమే ఈ రెండుకోట్లమంది పనిచేస్తేమాకు అభ్యంతరం యేమివున్నది? కాని పనికల్పించే స్థితిలో మనము లోటు చేస్తున్నాము వారు పనిచేయడంలో లోపము చేస్తున్నారు వారికి ఉన్నటువంటి బుద్ధి కౌశలతను మనము పూర్తిగా వినియోగించుకునే పరిస్థితిలోకి రాలేదు వారు చెప్పిన లెక్కలను 2,61,100 గంటలని కొంచెము తగ్గించి చెప్పారు పూర్తిగా అన్ని రోజులు, అన్ని గంటలు employable period అంతాకూడా పని చేస్తే అంతకంటే తక్కువే అవుతుంది ఆ పరిస్థితిగా రామాచారిగారు దీపస్సుచేశారు మేముకూడా చేస్తున్నాము ఆ పరిస్థితులు ఏర్పడాలని అందరియొక్క కోరిక కూడాను ఈ సందర్భంలో చిన్న పరిశ్రమల కోసం లైసెన్సు బిల్లులు తీసివేయమని, జిన్నింగు మిల్లు తీసివేయమని ఇంకా ఇతర విషయాలు కూడా కొంతమంది సజెస్టు చేశారు లైసెన్సు బిల్లుకు సంబంధించినంత వరకు నేను ఒక విషయము మనవిచేస్తాను ఇప్పటికి గవర్నమెంటు పాలసీ క్రొత్త లైసెన్సులు యివ్వకుండా వుండాలనేటటువంటి నిర్ణయము జరిగింది జిన్నింగు మిల్లుల గురించి వారు తెలియరు దీనిని గురించి మా ప్రభుత్వం విచారణచేస్తుంది తరువాత insufficient allocation ను గురించి అంటే ఇచ్చి నటువంటి సొమ్ము చాలదు అన్న విషయములో 3, 4 విషయాలు చెప్పారు (1) హరి జనాభ్యుదయానికి నాలుగు కోట్ల రూపాయిలు చాలదని కొంతమంది విమర్శించారు వారికి నామనవి యేమిటంటే ఈ 4 కోట్లే కాక ఇతర items లో కూడా ఈ హరిజ నాభ్యుదయానికి, వెనుకబడిన జాతుల అభ్యుదయానికి ఇంకా కొన్ని మొత్తాలు కలిపివున్నా యని మనవిచేస్తున్నాను ఉదాహరణ చెప్పాలంటే విద్యలో కలిపివుంది, పబ్లిక్ వర్క్సులో కలిపి ఉన్నది village works లో కలిపివున్నది ఇవన్నీ కూడుకుంటే 4 కోట్లు కాదు ఇంకా చాలా పెద్దమొత్తమే వారియొక్క అభ్యుదయానికి ఏర్పాటయిందని మనవిచేస్తు న్నాము. ఎవరో ఒకలక్షఇండ్లు కట్టించమన్నారు కొంతమంది మరొక్కఇండ్లుకట్టుకొనేందుకు ఉచితంగా స్థలము ఇవ్వమన్నారు కొంతమంది, ఇండ్లుకూడా కట్టించి ఇవ్వమన్నారు కొంతమంది ఇండ్లు కట్టడానికి సగముగ్రాంటు, సగము 'లోను' ఇవ్వమన్నారు గవర్నమెంటు వారుకూడా ఈ housing విషయములో వెళ్ళ గలిగినంతవరకు వెళ్ళారు ఇంకా మన calculation ఎక్కువ అయితే ఇంకో అడుగు ముందుకు వేయ డానికి ఏవిధమైన అభ్యంతరములేదు ఈ విధంగానే Medical గురించి Public Health గురించి కూడా విమర్శలు వచ్చాయి దానిని గురించి ఇంకొక నిముషము అయిన తరువాత చెబుతాను వెంకటేశ్వర్లుగారు ఆంధ్ర రాష్ట్రములోని mineral wealth ను గురించి ఏమీ చెప్పలేదన్నారు దానిలో provisions వున్నాయి Mineral wealth ఆంధ్రదేశములో వున్నదన్న సంగతి తెలుసుగాని ఇంతవరకు మన దురదృష్టమువల్ల ఏ particular mineral ఎక్కడ concentrate అవుతుంది అని గాని వివిధప్రదేశాల్లో ఎంత amount వున్నది అనే estimate గాని యింతవరకు తేలలేదు దీనికి మన రాష్ట్రములో 20 వేల చ॥ మైళ్ళు Geological Survey

(Sri K Venkata Rao) [4th August 1955

వాళ్ళు map వేయడము 40 వేల చదరపుమైళ్ళు ఇంకా map వేయకుండా వుండడమే ప్రధానమైన కారణము దానికిగను ప్రతిరోజూ కోరుతున్నాము Item వారీగా కోరుతున్నాము ప్రదేశాలగురించి కోరుతున్నాము వారు కొంత కృషి చేస్తున్నారు ఇది సర్వేగనుక అంగుళం, అంగుళంగా కొలుచుకు వెళ్ళవలసివున్నది గనుక కొంచెము ఆలస్యము అవుతున్నది ఈవిధంగా ఆలస్యం జరిగితే మనకు నష్టము అనే సంగతి ప్రభుత్వము గుర్తించి మనకు ఇప్పుడు deficit budget వున్నప్పటికీ కూడా కొన్ని వేల రూపాయలు మనము allocate చేద్దాము ఇప్పుడు ఆంధ్రదేశములో Industries కావాలని అడుగుతున్నాము ముందర కావలసినది coal సింగరేణి కొలరీ ఖర్చు అయిపోయింది కొత్తగూడెం వెళ్ళింది Next stage ఏమిటి? ఎక్కడనుంచి తెచ్చుకుంటాము? దక్షిణ హిందూస్థానములో ఎక్కడా కూడా coal లేదు రాష్ట్రముకాక నీలాంధ్రలో కాకుండా అసలు coal కు వ్యాపారనే వస్తూంటుంది అసలు పైకి వచ్చి మళ్ళీక్రిందకు వెళ్ళుతుంది ఇప్పుడు సింగరేణినుంచి ఎయలుదేరి కొత్తగూడెం వెళ్ళుతుంది అప్పుడు మళ్ళీ గోదావరిఇవతలకు వస్తుంది అది ఎక్కడ వున్నదో locate చేయడము కోసం మనమే 90 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఈ గవర్నమెంటు account లో Geological Survey వారిని తొందరగా చేయుటకు యత్నం చేస్తున్నాం యూనివర్సిటీ వారి సలహా పుచ్చుకొంటున్నాము Natural gas కోసం ప్రయత్నిస్తున్నాము దానికి ఏవిధమైన లోపము చేయుడములేదు ఇంకా మనకు mines కొన్ని minerals కొత్త కొత్తవి locate అయినకొద్దీ వాటిని వినియోగించు కోవడములో ఏవిధమైనటువంటి అభ్యంతరము వుండదని నేను మనవిచేస్తున్నాను

Sri M NAGI REDDI — Point of order మొన్న కేంద్ర ప్రభుత్వం Geological Department వారిని East and West Godavaryలలో coal deposits చూడమనిఅంటే, దానికి సామాను ఖారవేయడానికే ఆంధ్రప్రభుత్వం యిప్పుడు వీలుకాదుఅన్నారట యేమిటి?

Mr SPEAKER — It is no point of order The Hon Members should not ask for information on a point of order

The Hon Sri K VENKATA RAO — వారు నన్నుమ్మలను ఒకసారి schedule అడిగారు అయితే అది నాదగ్గర లేకపోయింది మిగిలింది అంతా నేను దగ్గర ఉండికూడా కొంతవరకు మోయించాను అందుచేత వారికి వచ్చిన సమాచారము correct అయిందికాదు

తరువాత Industries దగ్గరకు వస్తాను Industries ను గురించి అనేకమైన సలహాలు యిచ్చారు భారీపరిశ్రమలనుగురించి చిన్న పరిశ్రమలనుగురించి చెప్పారు, ఈ సందర్భములో మొట్టమొదటవిషయము Industries కావాలన్నారు గనుక దానికి తగిన సిబ్బందిని personnel ను తయారుచేసుకుంటున్నారా అనేప్రశ్న వచ్చింది దీని విషయము నేను ఇదివరకే మనవిచేశాను దీన్ని ఎక్కువచేసేవిషయము ఈ ప్రభుత్వ కార్యక్రమములో ఉన్నది ఇదివరకు ఉన్న Polytechnics కాకుండా ద్వితీయ పంచవర్షప్రణాళికలో ఇప్పుడు యింకా 2 Polytechnics, యింకా ఎక్కువగా Industrial Schools, Training Centres ఎక్కువగా పెట్టుతున్నాము ముఖ్య

ముగా కుటీరపరిశ్రమలవిషయములో ఒక్కొక్కరు ఒక్కొక్క సలహాచెప్పారు ఈ కుటీరపరిశ్రమలకు సంబంధించిన Training ఇవ్వడానికి గాను beeds పున్నవని మొన్న చెప్పాను పాపానాయుడు పేటలో ప్రపంచమంతటిలోను అతి సుందరమైన గాజు beeds తయారు అవుచున్నవి అది చాలా ఆశ్చర్యకరమైనవిషయము వాటికి కొంచెము మెరుగు పెట్టగలిగితే, electricity వల్లి కొంచెము time ఇస్తే ఇటలీ ఫ్రాన్సులనుంచి import చేసుకునేవాటికంటె ఎక్కువగా మేలిరకంగా ఉంటవి వీటికి మన మార్కెటు రేటు 1-8-0 అయితే విదేశము నుంచి తెప్పించుకుంటే అవి 6—8—0 చొప్పున ఖరీదు గిట్టుచున్నవి ఇంకా protection కావాలని అంటే Governmet of India వారికి యీ beeds ను గురించి protection యిచ్చే విషయములో వారికి నిన్ననే ఉత్తరం వ్రాశాను ఇప్పుడే beeds training కాళహస్తి, రేణిగుంట విశాఖపట్టణములలో పెట్టాము గాజులకొట్టూరులో కూడా training ఇస్తున్నాము ఈ cottage industries లో leather, blacksmithy, carpentry విషయములో కూడా training centres పెట్టి వాళ్ళకు నేర్పడమే కాకుండా వ్యక్తిగతముగా పనిచేసుకుంటాము అని ఎవరైనా చెప్పితే 250/- నుంచి 500/- వరకు ఏవిధమైన security లేకుండా మాట నమ్మిక మీద వారికి అప్పుయివ్వడానికి ఏర్పాటుచేసుకొని, State aid to industries క్రింద ఎక్కువగా డబ్బుయివ్వదలచుకున్నాము ఇంకా పెద్దపరిశ్రమ పెట్టుకుంటామంటే ఎక్కువ మొత్తములు అయిదులక్షల రూపాయలదాకా అప్పు Investment Corporation ద్వారా యివ్వడానికి సిద్ధముగా యున్నాము

Investment Corporation ననుసరించి చెబుతున్నాను Investment Corporation సహాయము చేయాలని మన ప్రణాళికలో ఉన్నది అందుచేత ఏవిధమైన ఇబ్బంది ఈ 5 సంవత్సరాలలో ఉండదని అనుకుంటున్నాను Engineering ను గురించి ఎవరుచెప్పారు వారు చెప్పిందిఏమిటంటే ఒక్క కాలేజీపెట్టారు ఇంకా ఎక్కువ పెట్టాలని అన్నారు మాకు వచ్చిన లెక్కలప్రకారము ఈ మూడుకాలేజీలలో 1958 59 సంవత్సరమునకు అనగా నందికొండ పని ఉచ్ఛదశలో ఉన్నప్పుడు మనకు కావలసినంతమంది Engineers తయారవుతారు అనిఉంది ఇంకా అవసరముయితే ఇంతమూరము వెళ్ళినవారము ఇంకొక Engineering College పెట్టడానికి అభ్యంతరములేదు వెంకటేశ్వర్లు లాంటి వారు కొంచెము ప్రజాసానుభూతికల్గింది అనే చెప్పేవారు ఉంటే అట్లాగే చెపుతాను Mysore Srinivasa Medical College ప్రతి మనిషిదగ్గర రెండు, మూడు వేలు donation పుచ్చుకొని కట్టారు దానికి కట్నాల College అని పేరు అలాగే ఇక్కడకూడా వెంకటేశ్వర్లు లాంటివారు వసూలుచేసిపెట్టవచ్చు అట్లాంటివారు కాలేజీలు పెట్టినట్లయిన గవర్నమెంటు ఇచ్చే సహాయము ఇస్తుంది అవిధముగా చేస్తే ఆంధ్రరాష్ట్రంలోని డబ్బు ఇంకొకరాష్ట్రములోనికి పోదు

The Hon Sri B GOPALA REDDI — కట్నాల కాలేజీనా ?

The Hon Sri K. VENKATA RAO — కట్నాల కాలేజీ అనే దానికి పేరు ఒక్క కృష్ణా జిల్లాకంటే 1 లక్ష 28 వేల రూపాయల డబ్బు పైనూరు కాలేజీకి వెళ్ళినదని వాదుక

ఇంకా fisheries ను గురించి చెప్పారు నేను దానిని గురించి గట్టిగా చెప్పడానికి నాకు అనుభవములేక బాధపడుచున్నాను సుబ్బారాయుడుగారు పెద్ద చేపలను గురించి చిన్న చేపలను గురించి చెప్పారు మిగిలిన వాళ్ళు పెద్ద చేపలను చిన్న చేపలను తొందరగా తినివేయుచున్నారని చెప్పారు అందుచేత దానికి తగిన ఏర్పాటు కొంచెము ఇప్పుడే జరిగింది ఇంకా ఏర్పాటు తొందరలోనే చేస్తామని మనవిచేయుచున్నాను

తరువాత Industrial Corporation ను గురించి కొంతమంది చెప్పారు దానికికూడా provision ఉన్నది ఒకరు ఇద్దరు కాకుండా నలుగురు, అయిదుగురు గాని ఎందరైనా కలసి ఏ production element అయినా తీసుకువస్తే దానికికూడా ప్రభుత్వం సహాయము చేయుటకు సిద్ధముగా నున్నది నిన్ననే జపాను నుంచి వచ్చిన స్నేహితులు చెప్పారు కనుక కొత్త system లో unit ను ఒక చోట తయారుచేయకుండా ఆ unit కు కావలసిన basic material ఈ training centres లో తయారుచేసి ఎక్కడనుండి దానిని utilise చేసుకొని fabricate చేసే సౌకర్యము కల్పించే విధానము కూడా చూస్తున్నదని మనవిచేసున్నాను

తరువాత textile గురించి వుప్పల సత్యనారాయణగారు చాలా వివరములు చెప్పారు వారికి నేను చెప్పేది యేమిటంటే ఆంధ్రదేశములో ఇంతవరకు 1 లక్ష 80 వేలు spindles allocation జరిగింది ఆయితే వారు 8 లక్షలుంటే చాలునని అన్నారు కాని ఇప్పటికి 2 లక్షల 30 వేల spindles ను గవర్నమెంటు allocation చేసినది మిగిలిన 10 వేలుకూడా సిద్ధముగా నున్నవి వచ్చే 2, 3 నెలలలో ఆ allocation ను సాధిస్తాము అని నేను అనుకొనుచున్నాను తాడిపత్రిలో సుబ్బారాయుడుగారు కృషి చేసి ఒక Textile factory స్థాపించారు నంద్యాల గురించి ఒక కొత్త application వస్తుందని నిన్ననే మాకు వార్త వచ్చింది ఇంకా ఎక్కడైనా ఇష్టము వున్నవారు ఉన్నచో ఇంకా 2,3 factories పెట్టితే ఇంకా 70 వేల spindles కు పెంచడానికి వీలుందని మనవి చేస్తున్నాను తరువాత ఇంకొక స్కీమును గురించికూడా చెప్పారు 1000 spindles ఒకచోటపెట్టి common grow room and sliver room పెట్టి గ్రామములకు ఈ నూలు కట్టుకట్టి సప్లై చేసే దానికంటే ఒక పెద్ద చక్రములో తాళ్ళు పడుగులు తయారు చేయాలనే స్కీము ఉన్నది అవిశంగా కొంతమంది సలహాలుచెప్పారు అది పూర్తి అయితే యీవ్యవహారము యింకా సానుకూలము అవుతుందని నేను మనవిచేస్తున్నాను

తరువాత Cement in public sector కావాలని చాలామంది చెల్లడించారు. ఈ విషయమై కృషి చేశాము ఇంకా కృషి చేయడానికి ఏమి అభ్యంతరము లేదు Government of India వారు మనలకు లైసెన్సు యిచ్చి పెట్టుకోనిచ్చినట్లయిన ఇంకా ఖనిజములకు demand ఉన్నట్లయితే ఈ ఖనిజములకు సంబంధించిన factory లను పెట్టడానికి అభ్యంతరము లేదు మనకు ఖనిజములు చాలాఉన్నవి వీటిలో ఎక్కువగా దొరికే clay cements stone ఇంకా వంద factory లకు 3 వేల సంవత్సరములకు సరిపోయేటంత ఉన్నది మన ఒక్క నాగిరెడ్డిగారే అయిదు మిల్లులకు సప్లై చేయగలరు ఈ విషయమును గురించి తరువాత cottage industries గురించి ఇప్పుడే మనవిచేశాను ఈ cottage industries లో blacksmithy కు training ఉంటుందా అని రామకృష్ణరాజుగారుఅడిగారు అటువంటిది ఉన్నదని నేను

చెప్పారు ఇన్ని items కు కూడా Training లో production centres క్రింద ఏర్పరచటానికి మేము ప్రయత్నిస్తున్నాము

ఇంక Agrarian Reforms ను గురించి మగ్గురు, నలుగురు mention చేశారు ఈ విషయాన్ని గురించి ఇంతవరకు నా మిత్రులు ఈ సభలో కొన్ని విషయాలు చెప్పారు దానిమీద కొంతవరకు వారికి యీ గవర్నమెంటు తీసుకొని వస్తుందో రాదో అని నమ్మకము కలిగించడమే నావిధి మేము సంకల్పించిన పరిస్థితిలో ఈ విషయములో మేమి ఏవిధముగానైననూ యితర రాష్ట్రములకు గాని, Planning Commission యిచ్చిన సిఫార్సులకు గాని వ్యతిరేకముగా చేయదలంచుకోలేదు అయితే వాటిని సాధించుటకు నాలుగు రోజులు పట్టవచ్చు కాని ఈ cottage industries ను వెనుకకు తోసివేసే విధానములేదు ఈ reform ముందర పెట్టి తరువాత plan పెట్టాలని ఇద్దరు ముగ్గురు చెప్పారు కాని ఈనాడు main line మీద నడిస్తే బాగుంటుందని నేను అనుకున్నాను

(1) "Five Year Plan provides that the existing tenant should be confirmed in the enjoyment of occupancy rights subject to the land lord's limited area for personal cultivation"

గారు అడిగినది కూడా అదే తరువాత

(2) "Only those who cultivate the land themselves should be allowed to preserve land and within a period of five years

(3) "The tenants of non resnmable areas should have the right of purchase, the price being a multiple of the rental value payable in instalments Infuture tenancy should be eight to 10 years and should be renewable' Rents should ordinarily not exceed 1/4 to 1/5 of the gross produce" అని ఉన్నది

ఇవన్నీ Planning Commission వారు చెప్పారు ఈ విషయములో మన సంఘము విచారిస్తున్నది ఇవన్నీ విచారించి వాటికి అనుగుణముగా యీ దేశముయొక్క పురోభివృద్ధికి రైతులు సహాయముచేసే విధమున జరుగుతుంది రైతులకు న్యాయముగా సహాయము చేసినది కాంగ్రెసు ప్రభుత్వమే మిగిలినవారు ఇంకా chance రాలేదని అంటారు గాని chance వచ్చినా ఇంతకంటే విపులముగా వారు చేసేది ఏమీలేదు (Interruption) జమీందారులకు భూములు ఎన్ని ఉన్నవో వెంకట్రావుగారికి తెలియదు ఆయనకు ఒక్కడికే కలలోనికి వస్తున్నాడు నాకు తెలును ఆయన అందరితో బాటు తప్పవసే పరిస్థితులు వస్తాయని నేను మనవిచేస్తున్నాను (Interruption పేరు చెప్పండి) నేను ఎవ్వరి పేరు చెప్పదలచలేదు విజయనగరం మహారాజా వంటివాడికి 200 ఎకరాలు కన్న ఎక్కువ భూమిలేదు ఆయన ఈ సభలో సభ్యులు ఆయనకు ఎంత వున్నదన్నీ వారిని అడిగితే చెబుతారు

"The Commission recommended the composition of a ceiling on the amount on land that the individual may have held, ఇవన్నీ Planning సిఫార్సులలో ఉన్నవి Land ను socialise చేయాలని కూర్మయ్యగారు చెప్పారు కాని ఆయన సంకల్పం పెట్టిన ప్రణాళికలో land socialisation ను గురించి లేదు అందుచేత Nationalisation మేము సంకల్పించడములేదు మేము చెప్పిన పద్ధతిలో ముందుకు వెళ్ళడానికి వీలుంటుంది గాని, వేరే మార్గములేదు అని మనవిచేస్తున్నాను.

తరువాత Marketing Societies agricultural level of prices వ్యవహారాలను గురించి చర్చజరిగింది ధరల stability కొరకు ప్రభుత్వము పూనుకొంటున్నది ఇంకా దానిని గురించి విపులమైన కృషి చేస్తామని మనవిచేస్తున్నాను

ఈ సందర్భంలో animal husbandry గురించి చాలమంది మాట్లాడారు దీంట్లో మేము పెట్టగలిగినంతలో పూర్తిగా పెట్టాం అనే నా నమ్మకం దానిలో ఆవులను, గేదెలను, మేకలను, కోడిపెట్టలను వీటిని లెక్కవేస్తే కాదు దానిలో total provision animal husbandry కి ఎంతవున్నది, ఏరకంగా వ్యవహారం జరుగుతున్నదని చూచుకుంటే మన present plan కు adequate గా వున్నదని అనుకుంటున్నాను కొంతమంది పశుసంపదను అందమయినవాటిని అభివృద్ధి చేయాలని చెప్పారు అందువల్లనే artificial insemination centres కూడా పెడుతున్నారు ఒకరు Family Planning క్రింద కూడా చెప్పారు ఈ artificial insemination centres ఈ కర్నూలుజిల్లాలో అప్పుడే start చేశారుకూడా మహానంది వెళ్ళే వాళ్ళు త్రోవలో చూడవచ్చు, దానిలో మన్నది దానిని చూచినతరువాత మిగిలిన ప్రదేశాలలో ఎక్కడయినా వీలయినచోట పెట్టడానికి అభ్యంతరంలేదు

Sri PRAGADA KOTAIAH — వీటిని తగ్గించే ప్రయత్నం వున్నదా ?

The Hon Sri K VENKATA RAO — మనుష్యుల్ని తగ్గించాలంటే వింటున్నారా ? పశువులు వింటాయా ? వాటిత్రోవను అవి వెళుతూనేవుంటాయి ఇదియింకా మంచిరకంగా తయారుచేయడానికి వాటిని అరికట్టేశక్తి మనుష్యుల చేతులలోనే లేనపుడు జంతువుల చేతిలో అసలే వుండదని నేను అనుకుంటున్నాను నా విషయంలో నిజమై వుండవచ్చు మీ అందరివిషయంలో నిజంకాదు తరువాత Commercial Trade Corporation ఒకటి పెట్టవలసినదని ఒకరు suggestion యిచ్చారు Commercial Trade Corporation లో వున్న బాధ ఎక్కడున్నది అంటే variable prices వున్నపుడు మనకు హిందూదేశంలోపండే పంటలు హిందూదేశంలోనే అమ్మకవిధానం ఏర్పాటు చేసినట్లయితే యిది successful గా operate అవుతుంది కాని మనకు world market తో సంబంధంవుంది America market లో wheat రూపాయకి 5 శేర్లంటే India లో 8 శేర్లు maintain చేయడం కష్టం 6 శేర్లలో maintain చేయడంకూడా కష్టం అందువల్ల యిప్పుడు wheat అంతా radio వ్యాపారాలతోనిండి అక్కడ price కాస్త fall అయినప్పటికీ 5 నిముషాలలో తెలుసున్నది ఇప్పుడు radio ల ఖర్చంతా వర్తకులదే వారు రేడియో దగ్గరపెట్టకుని సాయంత్రం 6కి గంటలకు వ్యవహారం వింటూవుంటారు అందువల్ల Government hand పెట్ట

కోవడంవల్ల యీ fluctuating prices లో చాలా difficulty వున్నది మనకు వీల యినంత stabilize చేయటానికి యత్నం చేసుకోవాలి గాని యిప్పటి పరిస్థితులలో మనము trade లో పెట్టడం కష్టమవుతుందని అనుకుంటున్నాను తరువాత కొంత మంది Co operative credit గురించి మాట్లాడారు సుందరయ్యగారు కూడా మాట్లాడా అన్నారు దానిలో బీదవాళ్ళు వగైరాలు లేరని ఇది భాగ్యవంతులకే restrict చేయలేదు పేదవారికీ యిచ్చారు ఆ డబ్బు దస్తావేజు యిచ్చారు వాళ్ల దగ్గర యేమున్నది ? ఆ కష్టపెట్టేటటువంటి దారం- ఆ చేతులు ఉన్నాయి అవి తప్ప అతని దగ్గర tools గాని costly instruments గాని లేవు అని నమ్మకం మాకు ఎక్కువ ఎందుచేత అంటే, ఇప్పటికి 25 సంవత్సరాలనుంచి మొన్నటిదాకా ఒక Bank కు Secretary గానో President గానో వున్నాను నా అనుభవం యేమిటంటే చిన్న loans పుచ్చుకున్నవారు వాయిదా ప్రకారం తీర్చినట్టు యీ పెద్ద loans తీసుకున్న వారు తీర్చరు అందువల్ల Co operative Credit వాళ్ళకు అందించడమే వుద్దేశం అసలు మనమార్గమే సహకారమార్గం, ఇకపైన అదేమార్గం, అదే శరణ్యం ఆ దేశవృద్ధిలో కోళ్ళేటప్పుడు తప్పకుండా బీదవాళ్ళను వెలుపల పెట్టేటటువంటి సహకార సిద్ధాంతాన్ని దేశంలో ప్రవేశపెట్టే ప్రయత్నం చేయము అని నేను మనవి చేస్తున్నాను తరువాత వారియొక్క ఉపన్యాసంలో Field Labour Co operative Societies ను యింకా ఎక్కువ చేయవలసినదని కొంతమంది చెప్పారు Field Labour Co operative Societies కావలసినన్ని వున్నాయి కాని నా కోర్కె ఏమిటంటే యీ Field Labour Co operative వారు ఉత్సాహపరచవలసినటువంటివారు వాళ్ళకు ఉత్తేజం కలుగ చేయవలసినదని కోరుచున్నాను చాల dormant societies వున్నాయి అవి వందలాదిగా వున్నాయి వీటికి మనం లంక యిస్తాం ఇవ్వడానికి అభ్యంతరం లేదు నేను సగర్వంగా చెప్పుకుంటున్నాను నేను Minister గా వుండి 8,100 ఎకరాల లంక ఒక తూర్పుగోదావరిజిల్లాలో lease క్రింద యిచ్చాను కాని ఏమిజరిగింది ? చాలా కేసులలో అవిపట్టుకెళ్ళి ఊర్లో నో రవరికున్నదో వాళ్ళకు ఏ వెంకట్రావుగారికో ఏ గోపాలరెడ్డిగారికో మళ్ళీ ఒక 400 రూపాయల తేడాలో యిచ్చేస్తున్నారు అదీ difficulty అందువల్ల దానిని అరికట్టేమార్గాలుండి సమిష్టివ్యవసాయం చేసుకోడం లేదు అందరివుద్దేశ్యంలాగ 50 ఎకరాలిస్తే 250 మందికి 50 సెంట్లు పంచు కుంటున్నా ఒక చెలకలో 2 అడుగు ఎదుగుతుంది ఒక చెలకలో ½ అడుగు కూడా ఎదగకుండా వుంది అందుచేత ఏదోఒక system క్రింద ఇదే దాని బీదవాళ్ళకు మిగిలిన వాళ్ళకో పెళ్ళక ఉపయోగంలోకి తీసుకువచ్చే పద్ధతిమీద చేయడానికి ఏ విధమైన అభ్యంతరం వుంటుంది అనుకోను తరువాత Social services గురించి చాలామంది చెప్పారు Education, Doctor for every village, Medical college, ఆయుర్వేదం, National sports and games గురించి మిత్రు లందరూ చెప్పారు సుందరయ్యగారు లెక్కలువేసి చెప్పారు ఇంతమంది నర్సులుండాలి, యింతమంది midwifes ఉండాలి, యింతమంది వుంటేనే అందరికీ సౌకర్యముగా వుంటుంది, ఇంతమంది వుంటేనే మంచిది అని వారు నిరూపణచేశారు కాని నేను మనవి చేసే విషయం యేమిటంటే ఇది నిజంగా అభిలషించేవిషయాలు మేముచేయగలిగిందంతా

చేసే ప్రదేశంలో వున్నాం కాని యీ social services విద్య, వైద్య సంస్థలు స్థాపించడములో వున్న difficulty ఎక్కడుందంటే వీటికి recurring expenditure heavy గా ఉంటుంది 50 కోట్ల రూపాయలు పెడితేచాలని వారుఅన్నారు సంతోషమే కాని మేము వేసుకొన్న plan ప్రకారమే 1961 నాటికి యివాళ వున్నటువంటి deficit కొన్ని కోట్ల రూపాయలకు recurring expenditure ఏర్పడుతుంది Capital investment తో బాటు recurring expenditure calculate చేసుకోకుండా అడుగు పెట్టగానే ఎల్లుండి ప్రొద్దున్న సగం దూరం వెళ్ళి యీ పని మానేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది ఇప్పుడున్న deficit makeup చేసుకోడానికి ఏ పద్ధతి కానివ్వండి వారు Taxation క్రింద చెప్పారు, పేదవాళ్ల మీద ఎంతవరకు వేస్తారని progressive taxation వేయరాదా అని నిజమే ఒప్పుకుంటాను మా fundamental principle progressive taxation ఒక విప్లవాత్మకమంటే మనం, మీరూ ఒకటే కర్ర ఎత్తేటప్పుడే లేడా వస్తుంది ఇందాకా నేను మనవి చేసినట్లు Incometax progressive tax కాదా ? ఇంక progressive land tax introduce చేయమంటారు Land tax regressive tax, దానిని పూర్తిగా తీరదు Land మీద surcharge చేయడానికి అందరూ ఏమియివడుగలరే ! Regressive tax మీద progressive ఏమిటి ? మొత్తం అంతా progress కావాలి అది నాయొక్క అభిప్రాయము కూడా అందుచేత మనం readjust చేసి యివాళ ఆదాయం నిలబెట్టుకొనేందుకు వీలయితే చూడాలి గోపాలరెడ్డిగారు చెప్పినట్లు కొన్ని బాధలు లేకపోలేదు Highest on those who bear it అన్న మాట చెబుతున్నాం కాని those that can bear it ఎంతమంది వున్నారు ? ఈరాష్ట్రదేశంలో ఎంతమంది incometax assessee లున్నారు ? వారు యిచ్చే incometax ఎంత ? ఇందులో 100 వేల పైనుంచి (who can bear the burden) ఎంతమంది వున్నారు వాళ్ళను చూచికొని readjustment of taxes ఏ standard కు వెళ్ళాలి? మిత్రుడు గోపాలరెడ్డిగారు మొన్న కూడా చెప్పారు Standardization అని మీరన్నటిని progressive level మీద తీసుకు రావడానికి ఏ విధమైన అభ్యంతరం ప్రభుత్వానికి వుండదని నేను మనవి చేస్తున్నాను తరువాత డిబేట్లో ఒకాయన, కూర్మయ్యగారు, నేను శాసనసభ్యుడుగా హరిజన నాయకుడుగా చెబుతున్నాను అన్నారు ఏమిటి చెప్పేది? Inter caste marriage కావాలని, బ్రాహ్మణులు, హరిజనులు పెండ్లి చేసుకోవాలని నేను అప్పుడే వారికి మనవిచేశాను అప్పుడే వారు దగ్గరవుండే ఒక హరిజనుడికి ఒక బ్రాహ్మణ యువతినిచ్చి పెళ్ళి చేయించారు వారు అనుకున్నదంతా స్వహస్తాలతోటే చేశారు గనుక కోరవలసిన అవశ్యకత ఏర్పడదని నేను కూర్మయ్యగారికి మనవి చేస్తున్నాను వారికి నేను specific గా మనవి చేస్తున్నాను నా plan లో లేదు ఈ పని తరువాత ఆయుర్వేదము గురించి మనవి చేశారు ఇదివరకు నాకున్న వ్యక్తిగత అభిప్రాయమే కాకుండా state కూడా కొంత steps తీసుకోబోతున్నది ఆలోపతికే వైద్యం ప్రతిగ్రామానికి తీసుకువెళ్ళే capacity India కి 100 సంవత్సరాలకు కూడా రాదని నా నమ్మకం అందువల్ల మామూలు జబ్బులకు వైద్యం సంకల్పించే విషయంలో ప్రభుత్వవిధానం ఆలోచిస్తున్నదని మనవిచేస్తున్నాను ఈమధ్య తాడిపత్రివెళితే "గ్రామనివళి" అని ఒక క్రొత్త పేరు ఒకటి

4th August 1955] (Sri K Venkata Rao)

తీసుకువచ్చారు ఇవన్నీ కలిసిందేదో నాగ్గర రెండు మంది లున్నాయి వాటిని వాడితే వున్న పరిస్థితి పాడయిపోతుందేమో నన్న భయంచేత వాటిని అట్టేపెట్టి యింకా ఆలో చిస్తున్నాను తరువాత మన sports and games గురించి చాలా stress తో చెప్పారు వారు చెప్పిన విషయాలు—వస్త్రాదులను గ్రామాలలో తయారుచేయాలని—మన Chief Minister గారితో మనవిచేస్తున్నాను తరువాత Medical College గురించి చెప్పారు ప్రణాళికలో రెండు Medical College లున్నవి సాధనునిర్దిష్టిగానికి వాళ్ళవూరికి అది వస్తుందో లేదో అని నిద్రపట్టడంలేదు నేను వారికి మనవిచేసేదేమిటంటే '0 లక్షల రూపాయలు అక్కడపెట్టి హాస్పిటలు కట్టిస్తే అన్ని సౌకర్యాలు కలుగజేస్తే అక్కడకు తీసుకువెళ్ళవలసిన అవసరం ఏర్పడుతుంది బండిని ముందకట్టి గుర్రాన్ని వెనక్కి తోలమంటేమాత్రం నడవదు ముందర వాడిగుర్రం వుంటే మాబండి దానికి కట్టడానికి అభ్యంతరం వుండదు తరువాత National Extension Services scheme, community projects ఒకదానిక్రింద ఆలోచించుకోవచ్చు Village programme క్రింద నిన్న మనవిచేశాను ఢిల్లీలో నేను నిన్ననే explain చేసి చెప్పాను మా ప్లానకు పునాది ఏమిటంటే 11 కోట్ల రూపాయలు పలానాపనిఅని లేదు Block grant జిల్లాకు ఒకకోటి original గా పెట్టాము 16 కోట్లు N E S schemes క్రింద వున్నాయి ప్రజల contribution తో కలిపి మొత్తం 86 కోట్ల యినా జిల్లాకు 3 కోట్ల రూపాయిలు వచ్చే 5 సంవత్సరాలలోనూ ఖర్చుచేసేయగ్నం వున్నది రంగాగారు చాలా stress చేశారు Village community drinking water supply, దానికి solution యిదే మార్గం అందువల్ల యీ కార్యక్రమం పూర్తిగా బలపరిపించుకునే యత్నం చేస్తాం అని మనవిచేస్తున్నాను

ఒకరెవరో వేలు Blocks కావాలన్నారు వేయి Blocks అసంభవము ఉద్యోగుల జీతాలు వగైరాలు ఎక్కువైపోతాయి 270 Blocks రాష్ట్రం మొత్తముమీద పెట్టేటటువంటి యత్నము నడుస్తుంది village works కు national extension schemes కు కొంచెము తేడావున్నది దానిని గుర్తించినటు కన్పించదు Village works అనేవి N E S లేనిచోట పెట్టబడినవి N E S లో వారికిచ్చిన allocation పెట్టుకుంటారు N E S లేనిచోట ఇది ఎక్కువగా ఉపయోగించేటటువంటి విషయము ఒక్కొక్కసారి 10 వేల రూపాయలు ఒక్కొక్క గ్రామానికి యిచ్చేటట్లుకూడా దీనిలో వున్నది దీనియొక్క లాభము చాలామంది తీసుకుంటున్నారు యీ మధ్యన 3-4 నెలలమంచి, యీ ప్రభుత్వము వచ్చిన తరువాత, కొంత ప్రోత్సాహము యిచ్చాము ప్రతి జిల్లాలో పాతబాకీ ఒకటూడా ఖర్చుపెట్టుకొనే పరిస్థితి జరుగుతుంది మొన్న ఆ మధ్యన అనంతపురము వెళ్ళితే 60 వేలే ఖర్చుపెట్టమన్నారు ఇప్పటి కప్పుడేవెళ్ళి రెండు నెలలైంది ఇప్పటి కప్పుడే వారు 2 లక్షల రూపాయలదాకా వారు ఖర్చుపెట్టారు అలాగే ప్రతి జిల్లాలోను వ్యవహారము జరుగుతుంది ప్రోత్సహించి ప్రజలచే శ్రమదానము కానివ్వండి సంపత్తి దానముకాని ఏదికాని ఎంత యివ్వదలచుకున్నారో అంతవరకూ యిచ్చేటట్లు తమరు అందరూ తోడ్పడండి ప్రజలు తోడ్పడకపోతే దీని వ్యవహారమేమి ముందుకు జరగదు అందువల్ల అంత ప్రత్యేకత వున్నదానిని గురించి ఆలోచిస్తాము కాని దానిని గురించి ఒక rule క్రింద alter చేయాలంటే వ్యవహారము జరుగదు గనుక progress లో తగ్గిపోతుంది మీరుగనుక $\frac{1}{3}$, $\frac{1}{4}$ అనిచెప్పి propaganda లోకి వెళ్ళితే అందరూ $\frac{1}{3}$, $\frac{1}{4}$ అంటారు వ్యవహారము నడవదు Total outlay తగ్గిపోతుంది కనుక

ఇతర్ని దృష్టిలో పెట్టుకొని పూర్ణమైన సహాయము చేయించేటందుకు సభ్యులు తోడ్పడు తారని నేను కోరుతున్నాను తర్వాత irrigation ను గురించి కొంతమంది మాట్లాడారు మేము తీసుకున్న scheme integrated scheme గోదావరి, కృష్ణా అక్కడేమో మహేంద్ర తనయ నుంచి మొదలుపెట్టి పెన్న వెళ్ళేదాకా వున్న నదులను సాధించాలనే యత్నము ఒకదాని కొకటి ఉపకరించే టటువంటి యత్నము చేసేటటువంటి Plan చిట్ట చివర దు ముందుకు తీసుకె వెళ్ళడానికి వీలుంటుంది ధాన్యము ఎక్కువ పండించితే ధరలు పడిపోతాయి అంటూ సుందరయ్యగారు సూచించినట్లు తినగల్గినటువంటి వారికి ఇంకా ఖాళీవుంది పొట్టలో దానిని మనము పూర్తిచేయాలి ఎక్కువ పండించిన పంటవల్ల అందువల్ల నష్ట ఖర్చుకాదు అనే భయము లేదు అందులో stabilisation of agricultural prices మనము చేయాలి అయితే మ వాండ్లు ధరవరలు పడిపోతూ వున్నాయని ఉపన్యాసాలు చెప్పవద్దని నా కోర్కె ఇంకా పడుతాయి పులి పులి అని చెప్పకండి ఎవరికిని నిజంగా అంతపడిపోలేదు రు 18 12-0 రేటు గవర్నమెంటుయిచ్చింది ఇప్పుడు 1 రూపాయ హెచ్చిలుకువుంది Fall అయినమాట నిజమే కాని precipitous fall కాదు ఏతే లెక్క దేనిమీద వేస్తారు మొన్న ఎవరో చెప్పారు 85 రూపాయలకు అమ్ముకున్నారట దీనిలో రు 17 లు సగమే Black Market నులegalise చేసి country యొక్క progress ను దానిమీద base చేస్తామంటే దానికి నేను ఏమి సమాధానము చెప్పాలో నాకే తెలియదు

Sri L LAKSHMANA DAS — ధాన్యపు ధరలు పంటకాలములో 12 రూపాయలు మొదలు 14, 14 రూపాయల వరకూ చాలావరకు అమ్మడమైంది అందు చేత గవర్నమెంటు రేటు రు 17 లు మన గవర్నమెంటు తరపున కాని ఇంకొక విధంగా కాని కొనే పద్ధతి లేనికారణముచేత 12 రూపాయలు, 13 రూపాయలు యివ్వడమువల్ల చాలవరకు పడిపోయింది జరిగిన యదార్థమిది

The Hon Sri K VENKATA RAO — నాకూ సంకటి తెలుసు నాకు కొంత ధాన్యము పండుతుంది నేను అమ్ముకుంటూ వుంటాను అందులో మా యింటిలో జనము తక్కువ నాయొక్క అవసరము మేమిటన్నట్లయితే యీధర ఎప్పుడు కూడా జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో పడిపోక తీరదు ఇప్పుడు 85 రూపాయ లుంటే అప్పుడు 25 రూపాయలుంటుంది 18 రూపాయలుంటే 15 రూపాయలుంటుంది ఆ మూడు మాసములు Harvest కాగానే prices తగ్గక తప్పదు కాని ఆ పరిస్థితులలో కూడా యీ ఏడు బాగా పడిపోయినట్లయితే ఏమి చేశారు Distress pockets కు Government కొంటామని చెప్పారు తర్వాత ఇంకొక విషయము కూడా ఆలోచించుకోండి ఇప్పుడు ధర ఎందుకు పెరిగింది ఎవరికైనా తెలుసా ? Simple గారడి గవర్నమెంటేమిటో deficit finance inject చేస్తున్నారు రేపు మార్చిలోపల 300 కోట్ల రూపాయలు చేర్చాలి ఎక్కడా production లో పనిలేకుండా deficit finance అంటే అది వచ్చే పంచవర్ష ప్రణాళికలో వేయి కోట్ల రూపాయలేమో Inject చేయబోతున్నారు Inflationary tendency తగ్గి పోవాలంటే ధరవరలు తప్పకుండా raise ఔతుంది There is no other go అందు చేత ప్రస్తుతమే బెదరకండి నేనిపుడు చెప్పేది ధరలు తగ్గించవద్దని ధరలు stabilise

4th August 1955] (Sri K Venkata Rao)

చేయమని నేనే చెప్పుచున్నాను ధరలు పడిపోయాయి పడిపోయాయంటే 1935 లెక్కలలో పోల్చుకొంటె పడిపోయినాయి black market rate కు మిగిలింది precipitous fall కాదు మన Co operative market Co operative credit ను గురించి ఇప్పుడే చెప్పివేస్తాను Credit ను గురించి తీసుకొచ్చాను ఇప్పుడు కొత్తగా rural credit surveyer యొక్క report గనుక చూచినట్లయితే దానిలో ఏముందన్నట్లయితే ware houses కేమా Reserve Bank of India undertake చేసింది Co operative capital 50% Reserve Bank యిస్తానని చెప్పుతుంది ఈ రెండు గనుక వచ్చినట్లయితే యీ ధరవరల స్థిరీకరణకు ధరల యొక్క తోడ్పాటుకు ఎక్కువగా వస్తుందని కూడా నేను మనవిచేస్తున్నాను Railways ను గురించి కొంతమంది చెప్పారు ఈ Discussion అంతా ఇలాగే Government of India కు వెళ్ళిపోతుంది నాకింకా 5 నిమిషాలకాలమున్నది మిగిలిన విషయాలు మనవిచేస్తున్నాను The plan is only extension of departmental activities అని కూర్మయ్యగారు చెప్పారు చాల అన్యాయము కూర్మయ్యగారికి అప్పుడప్పుడు ఇక్కడ నిద్రలోనుంచి మెలకువ వస్తే అలాగే కనబడుతూ వుంటుంది కాని దేశములో జరిగేటటువంటి వ్యవహారము గనుక వారు సరిగా చూచినట్లయితే ఈ Plan లో వున్న పేజీలన్నీ చదివినట్లయితే వచ్చే 2 వ భాగాన్ని కూడా వారు పరిశీలించినట్లయితే Extension scheme కాదని ఇది పునాది సిద్ధాంతాలతో వేయబడిన మార్గమని దానికి ఆయనకూడా పార్టీ మెంబరుగా గర్వపడడానికి బదులు ఈరకముగా విమర్శించడము మంచిది కాదని నేను మనవిచేస్తున్నాను తర్వాత ఎలమంచారెడ్డిగారు ఇవంతా మీకు lack of self confidence వల్ల ఇవన్నీ మొదలుపెట్టారన్నారు కాని మాకు lack of self confidence ఏమిలేదు. మా నెహ్రూగారికి dynamic energy వుంది ఆయనమీద మనకు confidence ఎన్నాళ్ళుంటుందో అంతకాలం యీ దేశము dynamic గా పనిచేస్తుంది కాని ఇంకొకటి పనిచేయదు నెహ్రూగారు సరియైన మార్గాన్ని అవలంభించారో లేక పోనీ యితరదేశాలు నెహ్రూమార్గాన్ని అనుసరించడానికి యత్నాలు జరుగుతున్నాయో కాని నెహ్రూ వెళ్ళి ఇతరదేశాలను ఆశ్రయించి నూతనమార్గాలను ఇతరదేశములనుంచి తెచ్చుకోవలసిన పరిస్థితి భారతదేశములో లేదని చెప్పి నేను మనవిచేస్తున్నాను తర్వాత taxation ను గురించి ఒకటి రెండు విషయాలు చెప్పారు కాలవ్యవధి లేదు ఇంకొక సందర్భములో ఎప్పుడైనా మనవిచేస్తాను Soviet system of taxation ఎలా వుందో ఆ విషయాన్నికూడా మనము రెండు parallel lines లో చూచినట్లయితే మనము అక్కడ అంత విచారపడవలసిన అవసరముండదు తర్వాత వారియొక్క గట్టినమ్మకమన ఏమిటంటే ప్రజల సహకారాన్ని కాంగ్రెసుగవర్నమెంటు తెచ్చుకోలేదని యీ వేళ ఆయన అనుకొ చెప్పడము చాలా హాస్యాస్పదముగా వుంది ఇంకా 4 నెలలు కాలేదు అందుచేత దానినిగురించి అంత mild గా constructive గా విమర్శచేసినారు కనుక ఒక్కసలహా చెప్పారనే విషయాన్ని నేను తీసికొని తీవ్రమైన విమర్శలోనికి వెళ్ళదలచు నాకుకూడా భావ్యము గ వుండదు చరిత్ర ఎరిగినవారందరికి వారంతటవారికే తోస్తుంది తర్వాత రత్నసభాపతిగారొక్కరు election మాట ఎత్తారు యింకమంది discuss చేస్తే నేను మరచిపోయాను ఇంకా నాలుగేండ్లు వుంటే మాకేంమరయ్యా అబాధ అని నేనంటే కాదు 1957 లో Parliament elections వస్తున్నాయి. అందుకోసము చేస్తున్నారన్నారు యీ భయము వారికుండాలిగాని మాకేమిలేదు ఆంధ్రదేశంలో

మొన్న General elections లో నెగ్గడమేకాకుండా యీనాటి Election పెట్టితే ఇద్దరు కాంగ్రెస్ candidates un opposed బూరుగుపూడిలో ఎలక్షన్ పెట్టితే యీ నెల్లూరులో పోటీచేస్తే అందరూ కలిస్తే మాకేమాట success ఎవరు బెదరవలసింది P S P యే ఆలోచించుకోవలసియున్నది Election కు బెదిరేస్థితి కాంగ్రెస్‌కు ఇప్పుడుకాదు కదా కొన్ని సంవత్సరాల వరకుకూడా లేదని నేను వారికి మనవిచేస్తున్నాను అందుకోసము తయారుచేయలేదు యీ Plan కాని మమ్ములను ప్రజలు పంపించారు గనుక వాండ్ల పొట్టలు నింపడానికి వాండ్లకు గుడ్డలు యివ్వడానికి వాండ్లకు సౌకర్యము కలుగజేసే ఉద్దేశముతోటే మేము యీ Plan వేశాముకాని వాండ్లయొక్క ఓట్లు సంపాదన దృష్టిలో పెట్టుకొని చేసినపనికాదని నేను వారికి సవినయముగా మనవి చేస్తున్నాను తర్వాత తెలుగు కాపీలు యివ్వలేదని సుబ్బారావుగారు suggest చేశారు తక్షణమే యీ Plan కొంచెము finalise అవగానే తప్పకుండా తెలుగు కాపీలు వేశానికి, వారికియిస్తాము Publicity propaganda కు కూడా provision పెట్టాము ఇంకొకదానిని ఒకరూపములో తీసుకువెళ్ళాలి First publicity కి వచ్చి చూడాలని మిమ్ములను కోరాను Secretariat కు వెళ్ళి ఆ plan అంతా చూడవలసిందని కోరుతున్నాను స్త్రీలపైన అభిమానము తక్కువని అమ్మన్నరాజాగారన్నారు ఎక్కువని సుబ్బారావుగారు చెప్పారు సుబ్బారావుగారు ఎంత శ్రద్ధతీసుకొన్నారో నాకు తెలియదు కాని మా Plan మాత్రము కావలసినంత శ్రద్ధ స్త్రీలపైన తీసుకుంటుంది మొట్టమొదట ఒకటి రెండు provisions ఎందుచేత చేర్చలేదంటే Social Welfare Board వారి report రాలేదు వారు తర్వాత పంపించారు 75 లక్షలు మేము యిస్తాము, 25 లక్షలు మీరు పెట్టుకోమంటే last minute లో cabinet లో దానిని add చేశాము దానినిబట్టి స్త్రీలమీదవున్నటువంటి అభిమానమెంతో మీరు తెలుసుకోవచ్చునని నేను మనవిచేస్తున్నాను అంటే వారి అభ్యుదయము కొరకు అని అంటున్నాను తర్వాత మిగిలి విషయాలు administiative set up వాటన్నిటినిగురించి మాట్లాడారు

Sri S BRAHMAYYA — ఒక్క విషయముంది ఆర్థికంగా వెనుకబడిన జాతులకు ఉచిత విద్యావసతులు కలుగజేయమని చాలమంది మాట్లాడారు వానినిగురించి ఏమైనా చెప్పతారా?

The Hon Sri K VENKATA RAO అధ్యక్షా బ్రహ్మయ్యగారైనా దానిని గురించి మాట్లాడారు ఐతే వున్న బాధ ఏమిటంటే యీ దియొక్క పర్యవసానము క్రింద ఎక్కువ లాభము వచ్చింది బ్రహ్మం గారికి మాకున్నా మాకు ఆశయ పాత్ర చేతిలోవుంది ఆయనకు ఇంకా టీక వాండ్లెవరైన వున్నారో నాకు తెలియదు ఏదైన స్వతంత్ర దేశములో విద్యావ్యాప్తి కావలసియున్నది బాగా వెనుకబడినవారికి ముందర స్థానమిస్తున్నాము తర్వాత మిగిలిన వారికేమో వస్తుంది అందరికి కూడా చదువు చెప్పించాలి compulsory గా చెప్పించాలనే ఉద్దేశము వుంది కాని ఇటువంటి లోపాలకు కాలవ్యవధి తప్ప ఇంకొకటి వుండదని చెప్పి నేను మనవి చేస్తున్నాను ఆఖరు విషయము మళ్ళీ చెప్పుతున్నాను యీ సేవ మనమందరమూ కలసి ప్రజల దగ్గరకు వెళ్ళి ప్రజలు savings నిలువ పెట్టుకొని ఆ వచ్చిన రూపాయలో పేద వచ్చినా వందలో 10 వచ్చినా వేయిలో వందవచ్చినా లక్షలో 75 వేలు వచ్చినా

4th August 1956] (Sri K Venkata Rao)

దేశానికి investment కోసము అనేకరకాలుగా యిస్తే కాని యీ పని కొనసాగదు. అందువల్ల రేపు House adjourn ఔతుంది గనుక మళ్ళీ సమావేశమయ్యే లోపల దేశముముందు పెట్టినటువంటి 2½ కోట్ల రూపాయలు శ్రమలేకుండా ప్రభుత్వ ఒత్తిడి లేకుండా మన యొక్క సహాయముచేత గనుక పనులు చేయ గలిగిన పరిస్థితిని కల్పించ డానికి తోడ్పడ వలసిందని కోరుతున్నాను అది యీ plan విజయానికి తోడ్పడు తుందని నేనుమళ్ళీ తిరిగి మీ అందరికీ మనవిచేస్తూ ఇప్పుడు 6 గంటలయింది గనుక ఈ motion కు యిన్నాళ్ళనుండీ వచ్చిన విమర్శనకు నాకృతజ్ఞత చెప్పుతూ మీ రిచ్చిన సలహాలను పాటించి చేస్తామని యిందుకు అందరియొక్క దేశము యొక్క అదృష్టాన్నిబట్టి మనకు వచ్చేటటువంటి మొత్తము ఎంతో ఢిల్లీలో నిర్ణయమైన తరువాత తిరిగి తమతో సంభాషించే అవకాశము నాకు కలుగుతుందని అనుకున్నాను ఈవేళ యిచ్చినటువంటి సలహాలకు సహకారానికి చాలమంది సభ్యులు యిచ్చినటువంటి ప్రశంసకు కృతజ్ఞత తెలుపుకొంటూ నేను విరమిస్తున్నాను

Mr SPEAKER —Discussion on the Second Five Year Plan is closed We now proceed to the next item in the agenda

III Half - hour Debate Re
DISTRIBUTION OF BANJAR LANDS

Sri P SUNDARAYYA — అధ్యక్షా! ఈ బంజరు భూములను గురించి అరగంట చర్చను కోరడంలో ప్రభుత్వముయొక్క నిర్ణయాలు కొన్ని ఒక దానికొకటి సందర్భశుద్ధిగా లేకుండా ఉండడం అనేకవేలమంది బీద ప్రజా నీకానికి చాలా నష్టం కలుగుతున్నది కాబట్టి ఈ సెల రోజులలో మంత్రి వర్గానికి తెలియజేస్తూ వచ్చినప్పటికీ కూడా - ఆఖరు రోజున ప్రార్థన, విజ్ఞప్తి ఏమైనా చేసినా కొత్తయినా మనస్సు మార్చుకొని తిరిగి ,తమ పద్ధతిని పునరాలోచిస్తారేమోనని ఆశతోనే దీనికి అరగంట debate ను కోరాను ఇదివరకే ఆక్రమణలోయున్న భూములను ఇక ముందు రాజకీయ బాధితులకు ఇవ్వకూడదని మేము నిర్ణయించుకున్నామని చెప్పి మంత్రి వర్గం చెప్పారు, అంటే ఇదివరకే సాగు చేసుకుంటూయున్న శివాయి జమాదార్లనుగాని, బంజరుదార్లను గాని తొలగించి రాజకీయబాధితులకు ఆ భూములు ఇవ్వడం అనే పద్ధతి సరికాదు ఇక ముందు అట్లా చెయ్యం అని చెప్పారు దానికి మేము సంతోషించాం

ఇదివరకు సాగుచేసుకొంటున్న వాళ్ళను తొలగించకుండా ఉంటే సంతోషమే కాని ఇదివరలో ప్రశ్నోత్తరాల సందర్భములో ఇకముందు ఇవ్వబోయే రాజకీయ బాధితులకు మాత్రం ఇది వర్తిస్తుంది గాని, మేము అధికారానికి రాకముందు ఉన్న ప్రభుత్వము రాజకీయ బాధితులకు ఇదివరకే సాగుచేసుకొంటున్న బంజరుదార్ల భూము

లను గనుక ఇచ్చి ఉండినట్లయితే వాటిని అమలు జరుపుతాము, బంజరుదార్లను తొలగించి ఆ భూములను రాజకీయ బాధితులకు ఇస్తామని సెలవిచ్చారు దాని అర్థం ఏమిటి ఎ ట్లు అయితే మీరు రాజకీయబాధితులకు ఇచ్చేదానికొరకు ఇదివరకే సాగుచేసుకొంటున్న వాళ్ళను భూమినుంచి తొలగించడం న్యాయంకాదు అనే నిర్ణయం తీసుకొన్నారో, ఇంతకుముందు ఉన్న ప్రభుత్వము చేసినటువంటి పద్ధతి న్యాయము కాదు అని మీరు అనుకొన్నప్పుడు, దాన్ని మీరు పునరాలోచించి, సాగుచేసుకొంటున్న వాళ్ళను తొలగించకుండా ఉంటే దానికోసం మీ అర్డరు వెనకకు కూడ వర్తింపచేయడం న్యాయమని భావిస్తున్నాను కొంపేరులో 690 మంది రాజకీయ బాధితుల కొరకు ఇప్పటికే 1500 మందిని తొలగించావని, ఇక 2700 మందిని తొలగించబోతామని చెప్పడం ఏరీతిగా న్యాయమో మరొక పర్యాయం ఆలోచించమని కోరుతున్నాను అక్కడ ఉన్నటువంటి భూమి అంతా, 6 వేలు చిల్లర ఎకరాలు దాంట్లో 5 వేలు, 6 వేలు ఎకరాలు సాగుచేస్తూ ఉండవచ్చును కనుక ఈ అయిదువందల మందికి కావాలన్నట్లయితే, వారు సాగుచేయనటువంటి రెండు వేల ఎకరాలలో ఇవ్వండి లేదా ఆంధ్రదేశములో ఇంకా చాలాస్థలాలున్నాయి అక్కడ వారికిఇవ్వండి కొంపేరు భూమి ప్రాంతములవాళ్ళు కాబట్టి అక్కడవారికి ఇవ్వడం పైవారికి కష్టమనుకుంటే అదేమీ కాదు ఇంకా అనేకచోట్లనుంచివచ్చిన వాళ్ళకేకాకుండా అందులో భూమివున్న వాళ్ళకుకూడ ఇస్తామని అంటున్నారు ఇది ఏవిధంగా న్యాయమో మరొకమాటు ఆలోచించమని కోరుచున్నాను అంతేకాదు మీరు ఎట్లాగో భూసంస్కరణలను తీసుకురాబోతున్నామని అంటున్నారు కనుక భూము లున్న రాజకీయబాధితులను కొంచెము ఆగండి అని చెప్పి భూసంస్కరణలు తెచ్చినతరువాత ఇంకొకచోట వారికి ఇవ్వవచ్చును భూములు వున్నవారికికూడ ఇంత తొందరఎందుకు అంటాము ఈ రోజు భూమి లేనటువంటి బంజరుదార్లు బాధపడుతుంటే వారికిలేకుండా భూమివున్న రాజకీయబాధితులకు ఇవ్వవలసిన అవసరమేమిటి ? పోనీ వారికి ఇవ్వాలని అనుకొంటే ఇంకొకచోట వారికి భూమి చూపించండి లేకపోతే ఇంకొకసంవత్సరం ఆగమనిచెప్పండి

అదేవిధంగా చెరువు లోతట్టులలో సాగుచేసుకొంటున్న భూములగురించి అనేక petitions వస్తున్నాయి ముఖ్యంగా కోవూరు, నెల్లూరు తాలూకాలలో full tank level గా ఉన్నటువంటి భాగాలు వున్నాయి చెడిపోయి నటువంటి చెరువులు కొన్ని ఉన్నాయి వీటిని సాగుకు ఉపయోగించుకొన్నప్పటికీ కూడాను full tank level గా ఉన్న ప్రాంతాలున్నాయి. ఈరకంగా 10, 15 సంవత్సరాలుగా సాగు చేస్తున్నటువంటి భూముల నుంచి ఈ సంవత్సరమే తొలగించవలసిన అవసరమేమిటో నాకు అర్థం కావటంలేదు ఇంతకాలం 15 ఏళ్ళు వ్యవసాయానికి ఎవ్వరు అడ్డము రాకుండా ఉంటున్నప్పుడు ఇప్పుడే యేమి అవసరము వచ్చింది ? కనుక భూమి లేనటువంటివాళ్ళకు వెంటనే భూమిని చూపించవలసిందని మా ఉద్దేశము ఇప్పుడు భూసంస్కరణలు మార్చి నెలలో తెస్తున్నాము అంటున్నారు కాబట్టి భూమిలేనటువంటివాళ్ళకు సదుపాయాలుకల్పించడమే మాయొక్క ఆశయముఅంటున్నారు కాబట్టి మీరు భూసంస్కరణలు చేసేంతవరకు వాళ్ళను ఆగండని చెప్పవచ్చు తరువాత వాళ్ళకు ఇంకెక్కడో చూపించవచ్చు ఒక నెల్లూరు, కావలి తాలూకాలలోనే దాదాపు 15 వేల కుటుంబాలను ఆకస్మికంగా పంటసమయం వచ్చేటప్పటికి మీరు

4th August 1955] (Sri P Sundarayya)

చెరువులలోకి వెళ్ళకూడదని చెప్పి వాళ్ళను అక్కడ చేరనీయకుండా లేరు ఇకముందు వారిని చెరువులలోకి చేరనీయదలచుకొంటె వచ్చేసంవత్సరంనుంచి ఆవిధంగా చేసి ఈ లోపల వాళ్ళకు భూమిసదుపాయాలు చూపించండి అంతేకాని 15 సంవత్సరములనుంచి చేసుకొంటున్న వాళ్ళను ఈరోజు అకస్మాత్తుగా తొలగించడం న్యాయంకాదు అది ధర్మంకాదు అందుచేత ఈ విషయాన్ని తిరిగి ఆలోచించవలసిందని కోరుతున్నాను మేము ఈ రోజు కోరేది వారికి శాశ్వతంగా పట్టాలు ఇస్తారా లేదా అని కాదు, కాని రోజూ సాగుచేస్తున్నటువంటివాళ్ళను మీరు తొలగించవద్దుఅని, నిజంగా రాజకీయబాధితులకు ఇవ్వవలసిందని అనుకుంటే, మీరు భూసంస్కరణలు చేసేంతవరకు ఒక సంవత్సరం ఆగండని చెప్పండి లేకపోతే ఇంకోచోట ఇవ్వండి అంతేకాని వాళ్ళకుసురు వీళ్ళకు తగలనివ్వకండి ఈ కారణంగా రాజకీయబాధితులకు వీళ్ళకు దెబ్బలాట పెట్టవలసినంలేదు భూములు ఉన్నవాళ్ళకు ఇంకొకసారి వాయిదావేయండి ఈమాత్రం ఆలోచించడానికోసం మరల దీనిని పునరాలోచించుడని మంత్రివర్గాన్ని, ముఖ్యంగా శాసనసభ్యులను కోరుతున్నాను ఎందుకనగా, ఏది ఏమైనాసరే దీనిని అమలుజరుపుతాము అని వారు అనేకసార్లు చెప్పారు ఇది ప్రతిష్టకు సంబంధించిన సమస్యకాదు అని చప్పాచున్నాను ఎన్నికలలో ఎక్కువవుతుంది మీలో మీ ప్రతిష్టను ఇదివరకే రుజువుచేసుకున్నారు మీయొక్క ప్రతిష్ట, మీయొక్క అధికారము ఈవిధంగా వాళ్ళను తొలగించడంలో లేదు కాని భూములు లేనివాళ్ళకు ఇంకొక సదుపాయము చూపమని అంతవరకు వాళ్ళను అదే విధంగా ఉంచి రాజకీయబాధితులను ఇంకొక 6 నెలలో ఒక సంవత్సరమో ఆగండి అనిచెప్పి అవిధంగా చేయడంలోనే మీయొక్క ప్రతిష్ట రుజువుఅవుతుంది ఆవిధంగా చేసినప్పుడే మీయొక్క అధికారాన్ని సద్వినియోగం చేసినవారు కాగలరు కాబట్టి మరొకపర్యాయము ఇది ప్రతిష్టకు సంబంధించిన సమస్యగా తీసుకోకుండా సాగుచేసుకొన్నటువంటి పేదలను, ఆ భూములనుండి కమ్యూనిటీ భూములు గానివ్వండి, చెరువులు కానివ్వండి, లంకభూములు కానివ్వండి వాటినుంచి తొలగించకుండా చేయవలెనని మంత్రివర్గాన్ని కోరుతున్నాను

Mr SPEAKER — I would like to suggest that other hon Members who want to participate in this debate, may quote some points for answer by the Minister instead of making a speech, because many hon Members want to participate The time at our disposal is only ten minutes for all the members to participate Therefore please post some points, so that the Minister may answer

Sri VAVILALA GOPALAKRISHNAYYA — అధ్యక్షా! ఈ బంజర్ల సమస్య తేలేలోపుగా, జమాబంది కూడా కాబోతున్నది కాబట్టి, యింత వరకు రైతులమీద చాలామట్టుకు penalties వేశారు వాటి విషయములో అన్నీ ఒకే block rate పద్ధతిలో అంటే సాధారణంగా వసూలుచేసే పద్ధతిమీద ప్రభుత్వము వసూలుచేస్తే, రైతులకు అన్యాయం జరుగుతుంది ప్రభుత్వము తరువాత details లోకి వెళ్ళి, ఏవిధంగానైనా విచారించి dispose of చేయవచ్చునుగాని, అంతవరకూ రైతులు occupation లోనే ఉంచేటట్లు, ఆ బంజర్లు మాత్రము చేర్చటానికి వీలు

వుండేటట్లు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ప్రభుత్వము ఆవిధంగా అవకాశము కల్పించమని కోరుతున్నాను

Sri K. PUNNAYYA — అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో వున్న బంజర్ల విషయం చెబుతున్నాను ఆ జిల్లాలో యిదివరకు estates abolition పూర్వము నుండి కూడా కొన్ని వేల యకరాలు బంజర్లుగా వుంటున్నవి అలాంటి బంజర్లు హరిజనులకు కనీసము 1% కూడా లభించక పోవడము చాలా శోచనీయముగా వున్నది దీనికి కారణము యేమిటంటే landless poor కు బంజరు భూములు ఇవ్వమని మొన్నటి జి ఓ లో వున్నది ఆ జి ఓ ను ఆధారము చేసుకొని landless poor అనే సాకుతో జిల్లాలో వున్న అన్ని వర్గాలవారు కూడా landless poor అని పరిగణించ బడుతున్నారు అట్టి సందర్భములో హరిజనులు దరఖాస్తు పెట్టుకున్నప్పటికిని సవర్ణ హిందువులు landless అనే సాకుతో బలవంతముగా హరిజనులను బంజర్లలోకి రానివ్వకము లేదు అందువల్ల సవర్ణ హిందువులే ఆక్రమించు కొనివున్నారు దీనికి తోడుగా రెవిన్యూ అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టరు, డిప్యూటీ తహశీల్దారు గ్రామమునసబు, వగైరా వారందరునూ సవర్ణ హిందువులకే సహాయము చేస్తూ పక్షము యిస్తున్నారు దీనివల్ల హరిజనులకు బంజర్లు దక్కకుండా అన్యాయము జరుగు చున్నది ఈ సుద్దతులలో యెస్టేటు మేనేజర్లు, విజయనగరం యెస్టేటు మేనేజరుతో సహా పక్షము యిస్తున్నారు కాబట్టి ఈ అధికార్లందరు ఒకరితో నొకరు లాలూచీ అయి హరిజనులకు బొత్తిగా బంజర్లు లేకుండా చేస్తున్నారు ప్రభుత్వము యీ విషయము గమనించి land assignment విషయములో హరిజనులకే preference యిచ్చే టట్లు ఏర్పాటు చేయాలి వారిపైన వేసిన penalties కూడా రద్దు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను

Sri PRAGADA KOTAIAH — అధ్యక్షా, ఈ బంజర్లను పంపకము చేయడములో కొంత కాలయాపన జరిగినందువల్ల చాలా విషమఫలితాలకు దారి తీస్తున్నది ప్రధానంగా లంచగొండితనము విపరీతముగా పెరిగిపోయింది మామూలు రివిన్యూ డిపార్టుమెంటు ద్వారానే ఈ పంపకము పూర్తి చేయాలంటే బహుశ ఈ పంపకము యింకను 25 సంవత్సరాలకైనను పరిష్కారము కాకపోవచ్చు అందువల్ల ఈ బంజర్ల పంపిణీ విషయములో ప్రతి జిల్లాలోనూ ప్రత్యేకంగా ఒక డిప్యూటీ కలెక్టరును అవసరమైన సిబ్బందిని వేసి ఈ సమస్యను పరిష్కారము చేయడం అత్యవసరమని చెబుతున్నారు ప్రభుత్వము ఈ విషయములో కొంత శ్రద్ధవహించి ఈ సమస్యను త్వరలో పరిష్కరించటానికి పూనుకోవాలని నా అభ్యర్థన

ఇక రెండవది యేమిటంటే రాజకీయ బాధితులకు భూములు కేటాయించడమనేది ఖాయము చేయాలి అనే ఆలోచన మాత్రమే కాకుండా, రాజకీయబాధితులకు provisional గా assignment చేసే నాటికే ఆ భూములపై అప్పటినుంచి యిప్పటి వరకూ సాగుచేసు కుంటూ స్వాధీనములో వుంచుకున్న వారిని బయటకు నెట్టే విధానాన్ని అవలంబించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అలాంటి విధానాన్ని ఈ రోజున రొంపేరు భూముల పంపకములో అవలంబించక పోవడమువల్ల దాదాపు ప్రభుత్వము యిచ్చిన లెక్కల ప్రకారము అయినా కూడా 2,734 మంది బైటకు నెట్టివేయ బడు తున్నారు, ఈ భూములన్నీ కలసి సుమారు 10 మైళ్ళ విస్తీర్ణము వున్నది దీని వల్ల

గిర్నడే దుష్ఫలితాలను ప్రభుత్వము గమనించాలి అందువల్ల ఈ విషయాలు ప్రభుత్వము పునఃపరిశీలన చేయటానికి ఆలస్యము అవుతుంటే ప్రభుత్వము యిచ్చిన ఆర్డరకు stay యిచ్చి అక్కడఅనవసరమైన ఆందోళనకు తావులేకుండా చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

Sri A C SUBBA REDDI — అధ్యక్షా! సుందరయ్యగారు నెల్లూరు, కోవ్వూరు తాలూకాలలో చెలువులవిషయము చెప్పారు దానినిగురించి నాకు తెలిసినంతవరకు వారు చెప్పింది తప్పు, అబద్ధము అని నేను చెప్పుచున్నాను నేను రాజకీయ బాధితులకు భూమి పంచే కమిటీలో ఒక మెంబరుగా వున్నాను అప్పుడు గవర్నమెంటు ఆర్డర్సుకూడా ఆ పిటీషను పెట్టుకునేప్పటికి ఎవరుఅయినా ఆక్యుపై చేసివుంటే అభూములు రాజకీయబాధితులకు ఇవ్వకూడదు అని ఆర్డర్సుకూడా వున్నాయి అందువల్ల పిటీషను పెట్టుకోడానికి పూర్వము ఎవరుఅయినా ఆక్యుపై చేసుకొని వుంటే ఆ భూములు రాజకీయబాధితులకు యివ్వలేదు ఇచ్చినారనిచెప్పి నెల్లూరు యం యల్ ఏ లు ఎవరు అయినా చెబుతారా అని అడుగుతున్నాను సుందరయ్యగారు ఇటీవల నెల్లూరులోలేరు కాబట్టి బహుశ కోవ్వూరుతాలూకాలో కొడవలూరు సమాచారము వారికి ఎవరుఅయినా చెప్పివుండవచ్చును కొడవలూరు తాలూకాలో ఈ రాజకీయబాధితులు అర్జీలు పెట్టుకునేప్పటికి 70 ఎకరాలు-కట్టుకు హరిజనులు కల్టివేటు చేస్తున్నారు దానిని గవర్నమెంటుకువ్రాసి ఆ చెలువును కాంటూరుబండింగు చేయించి తరువాత రాజకీయబాధితులకు ఇవ్వాలని మేము అంతా అర్జీలు పెట్టించి గవర్నమెంటునుండి ఉత్తర్వుతెప్పించుకొనే లోపల బహుశ యించుమించు ఒక మూడవతిక భాగము ఆక్యుపై చేశారు గవర్నమెంటు ఉత్తర్వు తీసుకొని దిగుదామని కాంగ్రెసువారు ఉన్నారు గవర్నమెంటు ఉత్తర్వు తీసుకుంటే కాంగ్రెసువాళ్లకు వస్తాయేమోనని కమ్యూనిస్టులు ముందర మీరుపోయి దున్నుకోండరా అని బీదలను లేవగొట్టినారు మేము ఇచ్చినట్లు లెఖ్ఖఅవుతుంది అని బహుశ కమ్యూనిష్టుసోదరులు వారిని పంపినారు

Sri B SANKARAIAH — పాయింట్ ఆఫ్ ఆర్డరు సుందరయ్యగారు నెల్లూరు, కోవ్వూరు తాలూకాలలో అక్కడ రాజకీయ బాధితులకు సంబంధించిన భూములుగురించి చెప్పారు అందువల్ల వారు చెప్పనటువంటిది చెబుతున్నారు

Mr SPEAKER —తరువాత మీరు చెప్పవచ్చును

Sri A C SUBBA REDDI — నెల్లూరుజిల్లాలో రాజకీయబాధితులకు పిటీషనులు పెట్టకొనకపూర్వము ఎవరుఅయినా పేదప్రజానీకము ఆక్యుపైచేసుకొన్న ల్యాండు తీసుకొన్నారని ఎవరుఅయినాగాని నాకు చెబితే అది నిజము అనిచెప్పి నమ్మగలను అటువంటిది ఎక్కడకూడా, నెల్లూరు జిల్లాలోకూడా చేసివుండరని అనుకుంటున్నాను

Sri N C SESHADRI — రాయదుర్గము తాలూకాలో ఇదివరకు లాండు అక్విజిషను స్టాఫ్ వున్నది లాండు లెస్ పూరుకు, ల్యాండులు డిస్ట్రిబ్యూటు చేస్తున్నారు అయితే యీ సంవత్సరము మార్చినెలలో ఆ స్టాఫ్ ను డిస్పాండు చేసినారు ఎందుకు చేసినారు అని అడిగితే ఇది ప్రాజెక్టు affected area అన్నారు అయితే రాయదుర్గమ

తాలూకాలో 100 గ్రామాలలో 21 గ్రామాలుమాత్రమే ప్రాజెక్టు ఎఫెక్టెడ్ గ్రామాలు మిగతా 79 గ్రామాలు ప్రాజెక్టు ఎఫెక్టెడ్ గ్రామాలుకాదు కాబట్టి ప్రాజెక్టు ఎఫెక్టెడ్ గ్రామాలలోమాత్రము లాండు ఎసైన్‌మెంటు జరుగదా ?

Sri C SUBBARAYUDU — ఈ ప్రాజెక్టు ఎఫెక్టెడ్ ఏరియా అనేదానికి నిర్వచనము అర్థముకాకుండా చాలామంది ఉన్నారు ఇది ఇన్‌వెస్టిగేషను అయినటువంటి స్కీములకు లేక ఆ ప్రాజెక్టుక్రింద వచ్చేటటువంటి భూములకు అంతటికి అన్వయిస్తుందా లేకపోతే ఎగ్జిక్యూషను శాంక్షను అయి టువంటివారికి అన్వయిస్తుందా లేకపోతే ఫలాని పీరియడునుంచి ఫలానపీరియడు లోపుగా ఇన్‌వెస్టిగేషను గాకుండానే స్కోప్ ఆఫ్ ది ప్రాజెక్టుక్రింద వచ్చినట్లుగా జమకడతారా అనే విషయంలో చాలా సందేహాలు కలుగుతున్నవి

సుందరయ్యగారు యఫ్ టి లెవెల్‌లో కొన్ని ప్రదేశాలలో వుండేటటువంటి వారి భూములు అన్నీకూడా ఇవ్వవచ్చునన్నారు అది మహాప్రమాదముగా వుంటుంది ఎందుకంటే ఏచెఱువుఅయినాగాని దాని జీవితము 100, 200 యేండ్లగాని ఇన్ని సంవత్సరములు అని వుంటుంది తరువాత క్రొత్త యఫ్ యల్ పీ రైటుచేయవలసిన అవసరము అనేది వుంటుంది ఆయకట్టుకూడా పెద్ద దిబ్బలగులుతుంది.

రాజకీయబాధితులకు ఇచ్చిన భూములు మూడుసంవత్సరముల లోపుగా దానిని సాగుచేసుకోకపోయినట్లయితే వాటిని తిరిగి ప్రభుత్వము తీసుకోవడము అవసరము అటువంటి భూములు చాలా ఉన్నట్లున్నాయి దానినిగురించి పూర్తిగా ఇన్‌ఫర్‌మేషను గవర్న‌మెంటు తెప్పించుకోవాలి

Sri M NAGI REDDI — అధ్యక్షా ! రెవిన్యూ మంత్రిగారు ఇక్కడ చెప్పే సందర్భములో గాని డిబేట్‌లో గాని ఈ రొంపేరు భూముల విషయములో రెండు రకాలుగా చెప్పడము జరిగింది మొట్టమొదట రాజకీయ బాధితులకు assign చేయక ముందు ఎవరి భుక్తంలోనైనా యీ భూములు ఉన్నట్లుగా B forms కాని ఆక్రమణలు గాని ఉన్నట్లయితే వాటి జోలికి మేము పోము అని చెప్పారు కాని మొన్న సుందరయ్యగారు తిరిచి లేచి అడిగిన సందర్భములో మేము రాకముందు గత ప్రభుత్వము కనుక assign చేయకముందు ఒకవేళ వాళ్ళక్రింద B forms అంటూ ఆక్రమణలు ఉన్నప్పటికిన్నీ అది గత ప్రభుత్వము కనుక రాజకీయ బాధితులకు యివ్వడం జరిగినట్లయితే వాటిజోలికి మాత్రము మేముపోము, మా హయాములో assign చేయకముందు ఏమైనా భూములు ఆక్రమణలు ఉన్నట్లయిన వాటిజోలికి పోము అన్నారు ఇది చాలా అన్యాయమైన విషయమని మనవిచేస్తున్నాను గత ప్రభుత్వము చేసిన అనేక orders కాదని ఇప్పుడు క్రొత్త orders వస్తున్నాయి రాజకీయ బాధితులకు భూములు పంచడం అన్నది టిసి వేళారు అయినప్పటికి ఎవరి ఆధీనములో ఉన్నప్పటికి గత ప్రభుత్వము చేసిన వాటిని పరిశీలించి అవి వాళ్ళకు యివ్వాలి ఇక రాజకీయబాధితుల విషయములో కూడా ఒక విషయం పాటించాలని కోరుతున్నాను సాధారణముగా $2\frac{1}{2}$ ఎకరములు మాగాణి గాని, 5 ఎకరములు మెట్టగాని ఉన్నవాళ్ళకు భూమిని పంపిణీ చేసేటప్పుడు అలా ఉంచాలని మీరు అంటున్నారు కనుక రాజకీయ బాధితుల విషయములో కూడా

ఆవిధముగా పాటించాలి తరువాత ప్రాజెక్టు క్రింద భూముల సందర్భములో 30, 40 సం॥లు నుంచి సాగుచేస్తున్న భూములు అనేకము ఉన్నవి పట్టాలు యివ్వాలని చేయాలని ఆర్డరులలో కలెక్టరు R D O, Tahsildar లు వ్రాస్తున్నప్పటికీ గ్రామ ఉద్యోగస్తులు ఇబ్బందుల వల్ల పట్టాలు యివ్వకుండా ఉన్నవి కూడా ఉన్నవి కాబట్టి కనీసము ఏడెనిమిది 2, 3 సం॥ల నుంచి లేక ఎప్పుడో ఆక్రమించిన వాటిని పట్టా భూములుగా చేయాలని మనవిచేయుచున్నాను అదే విధముగా చెఱువుల భూముల విషయములో కూడా చాలా వాటిలో నీళ్ళు ఉండవు వాటిని సాగుచేస్తున్నారు చెఱువులని లెక్కలలో ఉంటుంది చెరువు బాగుచేయండి నీళ్ళు ఉండేటట్లు చేసినచో మీరు అట్లాగే వదలిపెట్టేరు అంతేకాని ఆట్లా బాగుచేసి (చెరువులను) సంతకాలము ప్రభుత్వము తీసుకోనంతకాలము వాటిని వారు సాగుచేసుకోడానికి ఎలాంటి ఆక్షేపణ లేకండా ఉండవలసినదని మనవిచేస్తూ యీ 4 points మంత్రిగారు దృష్టిలో పెట్టుకో వలసినదిగా కోరుచున్నాను

Sri E AYYAPU REDDI — నందికొట్కూరుతాలూకా రాగులు చెరవు క్రింద బంజరుభూములు పంచిపెట్టారు కాని ధరనిర్ణయము ఎకరము రు 1200/ చొ॥ నిర్ణయించి 20 వంతులప్రకారము వసూలుచేసేపద్ధతిని ఈ సంవత్సరమే మొదటిసారిగా నిర్ణయముచేశారు యితరప్రాంతాలలోఉన్న భూములధర 1200/-లేదు ఎకరము 4,00/ 500/ కంటె ఎక్కువ చేయదు అంతేకాకుండా భూములు తీసుకొన్నవారు ఈ సంవత్సరమే సాగుకు అప్పులు తీసుకొని బాధపడుతున్నారు కనక వంతులు చెల్లించడానికి ఇంకా 4 సం॥లు గాని 11 సం॥లు గాని వ్యవధి యివ్వవలసినదిగా మంత్రిగారిని కోరు చున్నాను అదేవిధముగా యితరచెరువులక్రింద ఉన్నటువంటి భూములుకూడా పంపకము చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను

Sri B SANKARAIAH — అధ్యక్షా! ఇప్పుడు కొత్త point ఈ చెరవుల విషయములో సుబ్బారాయుడుగారు చెప్పారు ముఖ్యముగా డెల్టాలో నదీజలములను ఉన్న చెరువులు వర్షము మీద ఆధారపడిన చెరువులు ఉన్నవి ఇప్పుడు క్రిష్ణాగోదావరి డెల్టా లలో ఇటువంటి చెరువులు చాలవరకు బీదలకు ఇచ్చారు ఆవిధముగా కొవ్వూరు నెల్లూరు తాలూకాలలో డెల్టాక్రిందవున్న భూములు 10 వేలకు యివ్వమని సుందరయ్యగారు చెప్పారు అనేక గ్రామములలో చెరువులు లేకుండా కాలువలద్వారా సాగుఅవుతూ ఉన్నవి ఈ చెఱువులలో నీరు 15 రోజులు ఉండవు అటువంటి సమయ ములో ఈ చెఱువులు కొన్ని ఎత్తివేయాలని కొంతమంది engineers సూచిస్తూ వచ్చారు అటువంటి ప్రాంతములను ఏకగ్రీవంగా కూలీలకు సాగుచేసుకోమన్నారు కాని మొన్న elections లో ఏదైనా తగాదాలు వచ్చినప్పుడు కొంతమంది petitions పెట్టుచున్నారు అటువంటిది చూడకుండా ఒక సంవత్సరము ఈ చెఱువు సాగుచేసు కొనండి అని మరుసటి సంవత్సరం వరల మళ్ళీ చేయండిఅంటే వారు చాలా ఇబ్బంది పడుచున్నారు కనుక సాగుచేసుకొంటున్న వారిని తొలగించకుండా ఉండాలని నేను ప్రభుత్వమును కోరుచున్నాను

Sri N VENKAIAH — డెల్టా గ్రామాలలో కూడా మురుగునీరు యితర నీరు యెక్కువగా వున్నప్పుడు చెఱువులో నిలువచేసుకుని అధికంగా సాగు చేయడానికి

అవకాశం వుంటుంది అలాంటప్పుడు చెఱువులు పట్టా యివ్వడం మంచిదికాదు అనుమతి లేకుండా దురాక్రమణ చేసిన పరిస్థితులున్నాయి అలాంటి దురాక్రమణ దారులను తొలగించడం అవసరం ఎంతో కాలంనుంచి సాగుకు అనుమతితో 1912 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న వారికి తప్పం సరిగా యివ్వాలి జమీందారీ area లో ప్రభుత్వ విధానం ఏదో స్పష్టంగ చెప్పవలసినదిగా కోరుతున్నాను

Mr SPEAKER —Let all the difficulties mentioned in the form of questions be explained now so that the Minister may answer them

Sri V KURMAYYA — అధ్యక్షా, irrigation tanks మినహాయించి non irrgation tanks, abandoned tank లలో నున్నటువంటి భూములు యివ్వాలని నా కోరిక

The Hon Sri K CHANDRAMOULI — అధ్యక్ష మహాశయా! ప్రప్రథమంలో గౌరవనీయ సభ్యులకు ఒక విషయం మనవిచేస్తున్నాను భూములపంపిణీ విషయములో రాజకీయబాధితులకు కొనియ్యండి యితరుల కొరకు కానీండి ప్రతిష్ట కొరకు ఆధికారము వున్నది అనే దురుద్దేశంతో ప్రభుత్వం చేస్తున్నది అనే అభిప్రాయం కలిగి వుండడం చాల అన్యాయం అని మనవి చేస్తున్నాను ఆ ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదని నేను యిదివరకు ఒక పర్యాయం మనవిచేశాను ఇది ప్రతిష్టకోసం కాదు ఉన్న వ్యవహారాన్ని బట్టి పరిస్థితులనుబట్టి యిదివరకు వస్తున్నటువంటి వ్యవహారాలనుబట్టి మనం ఎట్లా చేస్తేబాగుంటుంది అనేటటువంటి విధానాన్ని బట్టి యిప్పుడు ఈ భూముల పంపకం కూడా జరుగుతుంది ఇంకో విషయంకూడా జరుగవలసియున్నది చెఱువులు, డొంకలు, కుంటలు వీటిని గురించి కొత్తగా ఈ ప్రభుత్వం తెచ్చింది, యిదివరకు లేనేలేదు అని అనుకోడం చాలా పొరపాటు గ్రామ సమిష్టి కళ్యాణంకొరకు వుంటూవుండి వచ్చిన కొన్ని చోట్ల, సుందరయ్యగారు చెప్పినట్టు దౌర్జన్యంగానే కొన్ని చోట్ల పెత్తనం ఆక్రమణ ఆదీ చేస్తే అవన్నీ ఆవిధంగానే వుండాలి, గ్రామ చెఱువులు ఉండకూడదు, డొంకలు వుండకూడదు అనేటటువంటి policy యీ ప్రభుత్వానిదికాదు అది న్యాయమైన policy కాదు ఒక వ్యక్తికొరకు యిద్దరు వ్యక్తులకొరకు గ్రామాన్నంతా నాశనం చేయడం మంచిదికాదు అని మనవిచేస్తున్నాను ముఖ్యంగా యిప్పుడు political sufferers క్రింద ఒక మాట మనవి చేస్తాను ఈ political sufferers భూముల విషయంలో యిదివరకు చాలసార్లు చెప్పాను ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు దేశంకొరకు త్యాగంచేసి ఆ రోజులలో Civil Disobedience Movement లో పాల్గొన్నటువంటి వారందరూ కూడా విద్య కోల్పోయి లేకపోతే ఆర్థికంగా నష్టపడి కుటుంబపోషణకు చాలా చిక్కులు పడుతున్నటువంటి పరిస్థితులలో general దృష్టితో ఆనాడు భూమి యిస్తాంఅని ఒక నిర్ణయం జరిగింది దానికి దురదృష్టవశాత్తు అనేకకారణాలవల్ల, కొంతమంది వ్యక్తుల obstruction వల్ల ప్రభుత్వ policy కొంతవరకు మారడంవల్ల కానీండి, ఏ కారణాలవల్లనైనా కానీండి, కొన్ని చిక్కులువచ్చి ఆపోహలకు కారణంఅవడానికి ఏర్పాటుజరిగింది అంతేగాని రాజకీయ బాధితులకు పట్టా

పెట్టాలనే వుద్దేశంకాదు ఈ సమస్యను సాధ్యమైనంతత్వరలో పరిష్కరించినట్లయితే యితర పేదవాళ్ళను భూమి పంచిపెట్టడానికి ఆటంకము తొలగుతుంది అనే వుద్దేశ్యంతోనూ పరిష్కారం చేద్దామనే వుద్దేశ్యముతోనూ ప్రభుత్వమున్నది అందువల్ల నేను మనవిచేసేది యేమిటంటే యిది కేవలం ఎవరో పేదవాళ్లకు భూములు లేకుండా చేయాలని పేదవాళ్లకు భూములు యివ్వకుండా వుందామని గాని లేక సుందరయ్యగారు చెప్పినట్లు 50 ఏండ్లనుంచి సాగుచేస్తుంటే అది గ్రామసముదాయానికి అడ్డంగా లేకపోయినట్లయితే వారిది లేనిది యింకొకరికియిద్దామని కాదు అది గ్రామ సమిష్టిలాభానికి ఎవరైనా చేస్తుంటే ఆ సమస్యను ఉదారంగా చూడండి తరువాత రెండోపేరు భూముల విషయం చెప్పి నా ఉపన్యాసం ముగిస్తాను రెండోపేరుభూముల విషయంలో ముఖ్యంగా project affected lands వున్నాయి ఏవి project affected lands అంటే దానికి కొన్ని నిర్వచనాలు చేసేవున్నాయి ఆ areaలు అన్నీకూడా ఫలానా అని నిర్ణయించుకొని మిగతావి యివ్వడం జరుగుతున్నది దీంట్లోకూడా రాజకీయబాధితులకు ప్రత్యేకమయినటు వంటి సౌకర్యం ఎక్కడా ఏమీ చూపించడంలేదు ఇతరులకు ఏ terms అన్వ యిస్తున్నవో అవే రాజకీయబాధితులకుకూడా అన్వయిస్తున్నాయి వారికి కొంత చౌకగా భూములుయివ్వడం యిటువంటిదేమీ లేదు పోతే ముఖ్యంగా ఒక ప్రధానమైనటు వంటిది లేవదీశారు ఇదివరకు assign చేసినటువంటి భూములు అంతా శివాయి జమీదార్లు అంటే వాళ్ళను వెళ్ళగొట్టి assign చేశారు కాబట్టి, ఇప్పుడు వాళ్ళందరినీ వెళ్ళగొట్టడం అంటే దీనికి ఒక హద్దుగాని, అంతంగాని వుండదు ఇవాళరోజున ఒక ప్రశ్న వేస్తున్నాను ఒకసారి assign చేసినతరువాత ఎందుకువచ్చి ఆక్రమణచేశారు ? ఆ ఆక్రమణదారులను వెళ్లగొడతారా, వెళ్లగొట్టేటట్టు చేయగలరా అని అడుగుతున్నాను

An hon Member — ఉద్రేకపడకండి

The Hon Sri K CHANDRAMOULI — నేను ఉద్రేకపడటంలేదు రెచ్చగొట్టడం మనకు చేతనయిందిగాని వారిని యివాళ మీరుఎవరూకూడా వెళ్లగొట్టలేరు

Sri PILLALAMARRI VENKATESWARLU — మీరు ఎవరికో assign చేశారు కాని ఇతరులు సాగుచేసుకున్నప్పటికీ ప్రభుత్వం assign చేసినప్పటికిని వాండ్లు సాగులోంచి పోలేదు ఈనాడు కూడా possession వాండ్ల క్రిందనే వుంది అలాంటి వాండ్ల విషయమేమి ?

The Hon Sri K CHANDRAMOULI — సాగులోనుంచి పోయిన వాండ్లను కూడా తీసుకొచ్చి పెట్టారు వాండ్లవన్నీ మీరు తేల్చగలరా అంటాను మీరు అవన్నీ తీసివేయగలరా ? కాబట్టి నేను మనవిచేసేది ఏమిటంటే ఈసమస్య ఏదో ఒక విధంగా పరిష్కారమయ్యేటట్లు చూడవలసియున్నది, ఎక్కడో ఒక hard case వుంటే దానివల్ల ఇదిగో ఇటువంటి బాధ జరుగుతుంది ఇన్ని ఏండ్లుగ ఇవన్నీ వున్నాయి అనేది ఏమైనవుంటే నేను ఆలోచిస్తానని కూడా ఇదివరలో ఈ House లో రెండు మూడు సారులు కూడ మనవిచేశాను అందువల్ల మరొకసారి మనవిచేసేదేమిటంటే, ప్రతి దఫా రాజకీయబాధితులకు ఏదో కట్టి పెడుతున్నారని ఇదంతా ఏదో పార్టీ దృష్టితో చేస్తున్నారని ఏ కొద్దిమందికో కట్టబెట్ట చూస్తున్నారని, బీదవాండ్ల పేరు

ప్రతి దఫా చెప్పుతూ రాజకీయబాధితులను అడ్డముపెట్టవద్దు రాజకీయబాధితులు వాళ్ళంతట వాళ్ళు కోరినటువంటి భూములుకాదు ఇదివరకే ఒక policy అమలు జరుగుతున్నది వారంతా కూడా దేశభక్తితో దేశముకొరకు సేవచేశారు కాబట్టి విధానాన్ని continue చేస్తున్నారు కాబట్టి ప్రతిదఫా పేదవాండ్లకు భూములు పంచిపెట్టే విషయములో రాజకీయబాధితుల పేరుతేవద్దని నేను మనవిచేస్తున్నాను అందువలన ఏదైన వ్యక్తిగతమైనటువంటి కష్టాలుంటే చెరువుల విషయములోగాని ఇంకా యితరవిషయాలలోగాని అక్రమవిషయములోగాని కష్టాలుంటే తప్పకుండా విచారించుతాను అసలు అక్రమం అనేది చాల తప్పని నేను మొదటినుంచి చెప్పుతున్నాను అక్రమణ లేకుంటే సక్రమమైనటువంటి విధానములో వాండ్లకు భూములు యిస్తామనికూడా నేనుచెప్పుచున్నాను అటువంటివిషయములున్నప్పుడు గౌరవనీయసభ్యులుకూడా అవన్నీ విశాలదృష్టితో కొంచెము ఉదారమైనదృష్టితో ఆలోచించవలసిందనికోరుతున్నాను ప్రభుత్వము పేదవారికి సహాయముచేయాలనే దృష్టితో నేవున్నది కాంగ్రెస్ సంస్థ ఎప్పుడుకూడా బీదలకు సహాయము చేయాలనే దృష్టితో నే వున్నది కాబట్టి ఆదృష్టితో మనమందరము కలసి పనిచేయడానికి ఎక్కడైనా ఒకకష్టముంటే దానిని తొలగించడానికి పరస్పర సహకారముతో పనిచేస్తామని మనవిచేస్తున్నాను ఈ విషయములో మీరినాడు చర్చకువచ్చారు మరిఏమైన ఒకటి రెండు points చెప్పడానికి అవకాశము లేకపోతే ఇంకఏమైన వుంటే తప్పకుండా విశాలమైన దృష్టితో ఆలోచిస్తామని మరొకసారి సభ్యులకు ప్రభుత్వము తరఫున హామీయిస్తున్నాను ఈ విషయములో చర్చజరగడం చాలసంతోషకరమైన విషయము ప్రభుత్వముతరఫున యింతకన్నా నేను ఎక్కువ చెప్పదలచుకోలేదు

Mr SPEAKER — Discussion is now closed To morrow the House will meet at 11 a m and not at 10 a. m as stated in the agenda

The House then adjourned

APPENDIX I

[Vide answer to Question No 340 at page 130 Supra]

L A Q No 340, (705) PUT IN BY SRI P GOPALU REDDI, M L A

Answer to clause (b)

I GENERAL QUALIFICATIONS

No person shall be eligible for appointment to the service unless —

(i) he is a citizen of India,

(ii) his character and antecedents are such as to qualify him for such appointment, and

(iii) he is of sound health and active habits and free from any bodily defect or infirmity unfitting him for such appointment

II SPECIAL QUALIFICATIONS

Method of appointment (1)	*Qualifications* (2)
Direct recruitment	(1) Must not have completed 32 years of age, (2) Must be practising as an Advocate of the High Court, (3) Must have been actually practising in courts of civil or criminal jurisdiction in India for a period of not less than 3 years, and (4) Must have — (i) passed the third class Language Test (Viva voce Parts A B and D) in Telugu, or (ii) passed the B A degree examination with Telugu as an optional subject, or (iii) passed the Intermediate Examination including composition in Telugu,

Method of appointment (1)	*Qualifications* (2)
	Provided that this qualification shall not be necessary if the candidate is certified by a District Judge or the Registrar of the High Court that he can talk fluently in Telugu and can read and write in Telugu
Transfer	(1) Must not have completed 45 years of age (2) Must have passed the examination prescribed by the High Court for Advocates, Provided that persons who have passed the examination prescribed by the High Court at Madras for advocates and held before the 5th July 1954 shall be deemed to possess the qualification specified in this item and (3) Must have— (i) Passed the third class Language [viva voce Parts A, B and D] in Telugu, or (ii) Passed the B A degree examination with Telugu as an optional subject (iii) passed the Intermediate Examination including composition in Telugu Provided that this qualification shall not be necessary if the candidate is certified by a District Judge or the Registrar of the High Court that he can talk fluently in Telugu and can read and write in Telugu

X X X

for Deputy Secretary to Government

APPENDIX II

[*Vide*—Answer to Starred Question No 105 S No 346 at page 140 by

SRI S VEMAYYA, M L A]

The First Five Year Plan for Power Projects approved by the Planning Commission provides for lump sum amount for rural extension schemes While sanctioning these extension schemes, specific approval of the Planning Commission is not being obtained

In 1954-55 the Planning Commisson has approved, as an addition to the schemes in the First Five Year Plan eleven electricity schemes proposed by this Government for expansion of power facilities for increasing employment opportunities The particulars of these schemes are as follows —

Serial number (1)	Name of Scheme (2)	Estimated cost (3) RS (IN LAKHS)	Village served (4)
1	Additional diesel set for Visakhapatnam	4 055	
2	Tekkali diesel scheme	0 960	Tekkali
3	Sompet diesel scheme	2 700 rising to 3 581	Sompeta
4	Araku Valley diesel scheme	0 945 rising to 3 143	Araku Colony
5	Bhadrachalam diesel scheme	2 343 rising to 3 732	Bhadrachalam
6	Rentachintala diesel scheme	2 205 rising to 3 040	Rentachintala
7	Kadiri diesel scheme	5 808 rising to 12 507	Kadirl
8	Extension of supply to Biccavolu area	17 392	(1) Dwarapudi, (2) Anaparti, (3) Komaripalem (4) Pandalapaka, (5) Konkuduru (6) Vedurupaka (7) Gollalamamidada (8) Ulapalli, (9) Biccavolu, (10) Peda

Serial number (1)	Name of Scheme (2)	Estimate cost (3) RS (IN LAKHS)	Village served (4)
8	Extension of supply to Biccavolu area (Cont)		brahmadevam, (11) Medapadu, (12) Vetlapalem, (13) Balabhadrapuram, (14) Savaram, (15) Koppavaram, (16) Polamuru (17) Mahendravada (18) Rayavaram, (19) Arthamuru (20) Ramavaram, (21) Kuthukuluru, (22) Someswaram, (23) Pulugurta (24) Matsavaram and (25) Pedaparti
9	Extension of supply to Nandigama Jaggayyapeta area	27 775	(1) Gollapudi (2) Guntapalli (3) Kondapalli, (4) Nandigama, (5) Jaggayyapeta, (6) Kanchkacherla, (7) Chilakallu (8) Penaganchiprolu, (9) Jayantipuram, (10) Muktheswaram
10	Extension of supply to Tiruvur Vissannapeta firkas	28 370 rising to 43 620	[1] Akkapalem [2] Anjeyapuram, [3] Anumullaka, [4] Arlapadu, [5] Chennavaram, [6] Chinkomira [7] Pedakomira, [8] Ammireddipalem, [9] Chintatalanarva [10] Chintalapadu, [11] Chittela, [12] Bendirlapadu, [13] Erramadu, [14] Erakapadu, [15] Gamapalagudem(E) [16] Gampalagudem (W), [17] Gesvid, [18] Gollapadu [19] Kanumur, [20] Kakaile, [21] Kekilampadu, [22] Kommireddipalli, [23] Kathapalli, [24] Laxmipuram [25] Lingala [26] Meoluru, [27] Munkuntala, [28] Mustikunta, [29] Nadimi Tiruvur, [30] Pata Tiruvur, [31] Rajupeta, [32] Pengolanu [33] Peddavaram, [34] Polisettipalle [35] Kothuru, [36] Rajavaram [37] Ramanpalem, [38] Rolupadu, [39] Sobbala, [40] Tunikipadu, [41] Utukuru, [42] Vallampeta, [43] Vamakuntla [44] Rajugudem, [45] Vinagadapa, [46] Atlaparagada, [47] Kodur, [48] Kondur, [49]

Serial number (1)	*Name of Scheme* (2)	*Estimated cost* (3) RS (IN LAKHS)	*Village served* (4)
10	Extension of apply to Tiruvur Vissannapeta firkas *(cont)*		Kambhapadu [50] Merepilli and [51] Gunachintalapalli
11	Extension of supply to Pakala Damalcheruvu Vayalpad area	34 670 rising to 43 850	[1] Rompecherla [2] Chinnagotigallu, [3] Kalakeri [4]Pattegada [5] Koilakonda [6] Pileru [7] Gangaboyanapalli [8] Chintaparti [9] Chintalavaripalli [10] Vittalam [11] Vayalpad [12] Gundalapalli [13] Polakola, [14] Tallaguudalapalli, [15] Ayirala, [16] Damalcheruvu, [17] Mogarla [18] Vallevedu, [19] Kothapeta [20] Mangalampeta [21] Kalluru, [22] Pulicherla, [23] Sadum and [24] Chinnathippasamudram

Statement showing the number of Agricultural Farms in the State and the number of coolies maintained by each one—cont

Serial No	Name of Agricultural Research station.	Place	Number of coolies at each station — Permanent — Number employed — Skilled		Monthly wages — Skilled		Number of coolies at each station — Casual — Average number of coolies (Total) employed in the month — Males		
			Skilled	Unskilled	Skilled	Unskilled	Males	Females	Boys
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)
					RS A P	RS A P			
12	Rice Research station	Buchireddipalem		5		31 0 0 to 34 8 0	73	220	40
13	Panagal Demonstration Farm	Kalhasti		4		31 8 0	192	165	33
14	Zonal Nucleus Seed Farm	Vayalpad					47	260	30
15	Zonal Nucleus Seed Farm	Adoni					83	164	8
16	Agricultural Research Station	Nandyal		12		33 0 0	109	349	116
17	Mungari Cotton Improvement Scheme	Adoni					73	213	23
18	Regional Oil seeds Research Station	Anantapur	I	2	30 0 0	28 0 0	93	147	
19A	Fruit Research Station (general section)	Kodur	II	12	34 0 0	26 0 0	383	414	110
19B	New Root Stock trials	Kodur					384	182	128
20	Agricultural Demonstration *cum* Research Farm Yemmiganur	Yemmiganur				Newly sanctiond			
21	Demonstration *cum*-Exploratory Farm	Rampachodavarm				Newly sanctiond			
22	Model Orchard cum Nursery	Giddalore		3		28	187	7	

Note — No temporary coolies are maintained at the Agricultural Research Station on monthly wages basis and only casual labour is engaged as and when necessary on daily wages

APPENDIX IV

Vide answer to unstarred question No 30 (963) asked by Sri M Rajeswara Rao at the meeting of the Legislative Assembly held on 4th August 1955, page 166 supra]

STATEMENT

Name of the Taluk	Number of house sites provided for Harijans and other eligible communities in each of the taluks of Krishna district up to 31st March 1955	No of applications for assignment of house sites in each of the taluks of Krishna district pending with the Collector of Krishna on 31st March 1955
(1)	(2)	(3)
Bandar	470	3
Gudivada	1,663	24
Kaikalur	998	6
Divi	1,849	13
Vijayavada	846	17
Gannavaram	413	33
Nandigama	503	15
Tiruvur		7
Nuzvid		9
Total	6,751	127